29-05Pg1exHMNWJQE.qxd:29-05Pg1exHMNWJQE.qxd 01/01/01 10:27 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-5-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 117 పేజీలు: 12 వెల: 6.50

హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ మరో షాక్ 9లో

ప్రభుత్వ ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధం

# 'తెలుగుదేశం'లో కార్యకర్తలే సుప్రీం

- పురుషులతో సమానంగా మహిళలు ఎదగాలి..
- వచ్చేనెల తల్లికి వందనం మొదలు
- ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత మాదే
- మొత్తం తెలుగుజాతి ఆరాధించే ఏకైక నేత ఎన్టీఆర్
- రాజకీయాలలో కొత్త ఒరవడి సృష్టించిన నేత ఆయన
- రెండో రోజు మహానాడులో సిఎం చంద్రబాబు



బుధవారం ఎన్టీఆర్ జయంతి సందర్భంగా కడప మహానాడులో దివంగత నేత విగ్రహం వద్ద నివాళులర్పించిన సిఎం చంద్రబాబు, పార్టీ నేతలు

**కడప మే 28, ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలే సుప్రీమ్ అని, పార్టీకోసం వారి త్యాగాలు మరువలేనివని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. 43 సంవత్సరాలుగా పార్టీ జెండా రెపరెపలాడుతుందంటే అందుకు కారణం కార్యకర్తలేనని కొనియాడారు. వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు. రెండవ రోజు మహానాడులో భాగంగా చంద్రబాబు ప్రసంగిస్తూ కొంత మంది కోవర్టులుగా ఉంటే ఇష్టారీతిలో హత్యా రాజకీయాలు చేస్తున్నారని అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని చంద్రబాబు హెచ్చరించారు. వలస పక్షులు వస్తాయి పోతుంటాయని నిజమైన కార్యకర్తలు శాశ్వితంగా ఉంటారని అభిప్రాయపడ్డారు. మళ్లీ జన్మంటు ఉంటే తెలుగుజాతి కోసం ఈ గడ్డపైనే



తండ్రి చంద్రబాబుకు అభివాదం చేస్తున్న మంత్రి లోకేష్

పుడతానని పేర్కొన్నారు.

45 రోజుల్లో కోటికి పైగా సభ్యత్వం నమోదు చేసిన ఏకైక పార్టీ తమదేనన్నారు. పార్టీలో యువతకు పెద్దపీట వేస్తున్నామని గత ఎన్నికల్లో 60 మంది యువకులు మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారని వారిలో కొంత మంది మంత్రుల య్యారని తెలిపారు. ఆర్థికంగా రాజకీయంగా మహిళలు పురుషులకు సమానంగా ఎదగాలని సిఎం ఆకాక్షించారు. మాజీ మంత్రి వైఎస్ వివేకా నందరరెడ్డి హత్య కేసు విషయంలో మా లాంటి నాయకులనే మోసం చేసే ప్రయత్నం చేశారని గొడ్డలిపోటుతో చనిపోతే గుండెపోటుతో చనిపోయినట్లు ప్రచారం చేసి అందరి లాగా నన్ను నమ్మించాలని వైఎస్సార్సీ నేతలు ప్రయత్నించారని ఆరోపించారు. నేరస్తులు కనికట్టు మాయచేస్తారని కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అన్నదాతకు అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని అరకు కాఫీని ప్రపంచానికి పరిచయం చేసినట్లు వెల్లడించారు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టును, పోలవరం పూర్తి చేసి రాష్ట్రాన్ని సశ్యాశ్యామలం చేస్తామని పేర్కొన్నారు. నిత్యం నేతలు ప్రజల్లో ఉండి వారితో సత్సంబంధాలు కొనసాగించి ఎన్నికలు ఎప్పుడు వచ్చిన గెలిచే విధంగా ఉండాలని కార్యకర్తలకు దిశ నిర్ధేశం చేశారు. ప్రజా అభిప్రాయాలకు అనుగుణంగా పాలన అందిస్తున్నామని చెప్పారు.

ఎస్సీ వర్గీకరణ చేసిన ఘనత తమదేనని 1996లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని 2024లో పూర్తి చేసి వారి పట్ల మా నిజాయితిని నిరూపించుకున్నామన్నారు. గతంలో దళితులపై వివక్ష ఉండేదని జస్టిస్ కన్నయ్య కమిషన్ వేసి వివక్షతను రూపుమాపి వారికి న్యాయం చేశామని >>2

## టిడిపి జాతీయ అధ్యక్షుడిగా మళ్లీ చంద్రబాబు

**కడప మే 28, ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడిగా సిఎం చంద్రబాబు నాయుడు మరో సారి ఎన్నికయ్యారు. మహానాడు వేధికగా ఆయనను ఎన్నుకున్నట్లు టిడిపి నేతలు ప్రకటించారు. గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా చంద్రబాబు నాయుడు కొనసాగుతున్నారు. 1995లో మొదటి సారి ఆయన పార్టీ పగ్గాలు చేపట్టారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఆయనే అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవడం సాంప్రదాయంగా వస్తుంది. మరోసారి తనను జాతీయ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు పార్టీ నేతలందరికి చంద్రబాబు కృతజ్ఞతలు చెప్పారు.

## ఎన్టీఆర్ నుంచి ఎంతో ప్రేరణ పొందా..
-ప్రధాని మోడీ



**విజయవాడ, మే28, ప్రభాత వార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ప్రధాని మోడీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషించిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటున్నారని చెప్పారు. సమాజసేవ, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని కూటమి ప్రభుత్వం ఎన్టీఆర్ ఆశయాలను >>2

## వరి సహా 14 పంటలకు 'మద్దతు' పెంపు

రూ. 2.5 లక్షల కోట్లు కేటాయింపు

వడ్డీ రాయితీ పథకం కింద రూ. 15వేల కోట్లు

బద్వేలు-గోపవరం హైవే ఆధునీకరణ

కేంద్ర కేబినెట్ వివరాలు వెల్లడించిన మంత్రి అశ్వనీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, మే 28:** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌కుగాను కేంద్ర ప్రభుత్వం వరి పంటకు కనీస మద్దతుధరను మూడుశాతం పెంచింది. అంటే 69 రూపాయలు పెరిగి క్వింటాలుకు 2369 రూపాయలుగా ప్రకటించింది. అలాగే పప్పుదినుసులు, నూనెగింజలకు 9శాతం చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన జరిగిన కేబినెట్‌సమావేశం ఈమేరకు తమ నిర్ణయాలనుప్రకటించింది. నైరుతి రుతుపవనాలు సాధారణ గడువుకంటే ముందే ప్రనవేశించడంతో ఖరీఫ్ సీజన్ పనులు ప్రారంభం అవుతున్నందున ముందుగానే ప్రభుత్వం మద్దతుధరలను ప్రకటించింది. ఈసారి భారత సాలీనా ఆహారోత్పత్తులను 50శాతం పెంచాలని నిర్ణఇంచారు.

కేబినెట్ సమావేశం వివరాలను సమాచారశాఖ కేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ మాట్లాడుతూ రైతులు సంక్షేమం కోసం రెండు కీలకనిర్ణయాలు తీసుకున్నట్లుచెప్పారు. ఖరీఫ్ పంటలకుమద్దతుధరలతోపాటు వడ్డీరాయితీ పథకాన్నికూడా పొడిగించినట్లు చెప్పారు. గడచిన 10-11 ఏళ్లలో 14 ఖరీఫ్ పంటలకు మద్దతుధరలు గణనీయంగా పెంచామన్నారు. వ్యవసాయ వ్యయాలు, ధరల పరిశీలన కమిటీ (సిఎసిపి) సిపారసుల ప్రకారం మద్దతుధరలు పెంచుతున్నట్లు తెలిపారు. ఇతర తృణధాన్యాల్లో రాగి ధరలు రూ.596 పెరిగి క్వింటాలుకు రూ.4886లుగాను, జొన్నలు క్వింటాలుకు రూ.328 పెరిగి రూ.3699(హైబ్రిడ్) రకానికిపెంచారు. మల్దాని జొన్నల >>2

# ఎన్టీఆర్ చరిత్ర అజరామరం

అటు సినిమా, ఇటు సమాజ సేవలో బలమైన ముద్ర వేసిన నందమూరి

మహానాడు పదం వింటే గుర్తొచ్చేది తెలుగుదేశమే: డి. సిఎం పవన్



**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** దివంగత నేత ఎన్టీఆర్ చరిత్ర అజరామరం అని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసినవారు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని 'ఎక్స్' వేదికగా కొనియాడారు. మనసు,మాట,కర్మ,అనే మూడు అంశాలను సమన్వయంచేసుకొని పనిచేయడాన్ని ఎన్టీఆర్‌లో గమనించానన్నారు. అందుకే సినిమాల్లో వేషం వేసినా.. రాజకీయాల్లో ప్రజాసేవ చేసినా...ఆయన సత్ఫలితాలు సాధించారన్నారు.నటుడిగా, రాజకీయ నేతగా, పరిపాలనా దక్షునిగా చరిత్ర పుటలు నుంచి చెరిపివేయలేని చరిత ఎన్టీఆర్‌ది అని అన్నారు. మహామనిషి, కళా రుషి ఎన్టీఆర్ జయంతి సందర్భంగా పుష్పాంజలి అర్పిస్తున్నానని పవన్ కల్యాణ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నీరాజనం. ఎన్టీఆర్ తెలుగు సంస్కృతి, సినిమా, సమాజ సేవల్లో తనదైన ముద్రవేశారు. మాయా బజార్, మిస్సమ్మ వంటి అనేక చిత్రాలలో అజరామర నటనతో చిరస్థాయిగా నిలిచిపోయారు.

"సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు" అనే అక్షర సత్య ఆలోచన, రాజకీయాల పట్ల ఎన్టీఆర్ గారి దృక్కోణాన్ని తెలియచేస్తుంది. రెండు రూపాయలకు కిలో బియ్యం, మహిళలకు ఆస్తి హక్కులో వాటా, విద్యావకాశాల విస్తరణలో భాగంగా ఎంసెట్ ప్రవేశ పరీక్షను ప్రారంభించడం, ఈ రోజు మహానాడు జరిగే కడప ప్రాంతానికి నీళ్ల అందించే తెలుగుగంగ ప్రాజెక్ట్ వంటి అనేక చారిత్రక నిర్ణయాలతో ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. ఆయన స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్, బసవతారకం కాన్సర్ ఆసుపత్రి ప్రజా సేవలో ఆయన విజన్‌ను ఈ రోజుకీ కొనసాగిస్తోంది. ఈ జయంతి సందర్భంగా ఎన్టీఆర్ గారి ఆదర్శాలను స్మరించుకుంటూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని, సంస్కృతిని, సమైక్యతను కాపాడుకుంటూ, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలి అని ఆకాంక్షిస్తున్నాను.

**మహానాడు అన్న పదం విన్నా, చదివినా..**

మహానాడు అన్న పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది అని జనసేన అధినేత, ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహానాడు సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. కడపలో అంగరంగ వైభవంగా మహానాడు చారిత్రక రాజకీయ పండుగ ప్రారంభమైన శుభవేళ నా పక్షాన, జనసేన పక్షాన టిడిపి జాతీయ అధ్యక్షుడు, సిఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా సేవలు >>2



## పోలీసు కస్టడీలో నందిగం సురేష్

**విజయవాడ,మే 28,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేత, మాజీ ఎంపి నందిగం సురేష్‌ను మూడు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా జైలునుండి తుళ్ళూరు పోలీసస్టేషన్‌కు ఆయనను తరలించారు. మూడు రోజుల పాటు సురేష్‌ను తుళ్ళూరు పోలీసులు ప్రశ్నించనున్నారు. టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుకు సంబంధించిన కేసులో నిందితుడిగా ఉన్నమాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పోలీసులు బుధవారం కస్టడీలోకి తీసుకున్నారు. మంగళగిరి కోర్టు జారీ చేసిన ఆదేశాల ప్రకారం తుళ్లూరు పోలీసులు ఆయనను మూడు రోజుల పాటు తమ కస్టడీలో ఉంచుకుని విచారించనున్నారు.

గుంటూరు జిల్లా సబ్ జైలులో రిమాండులో ఉన్న నందిగం సురేష్‌ను విచారణ నిమిత్తం తుళ్లూరు పోలీసులు తమ అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను తుళ్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాబోయే మూడు రోజులపాటు లోతుగా ప్రశ్నించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేయనున్నారు. నందిగం సురేష్‌ను మే 18వ >>2



## వర్షపాతం ఎక్కువే

దేశవ్యాప్తంగా రుతుపవనాల ప్రభావం ముమ్మరం

పలు ప్రాంతాలకు భారీ వర్షసూచన

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఈ సారి దేశంలో పుష్కలంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణం విభాగం (ఐఎండి) అంచనా వేస్తోంది. జూన్ నెలలో సాధారణం కంటే ఎక్కువ వానలు కురిసి,గరిష్ట ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉందని వెల్లడించింది. దీర్ఘకాలిక సగటు (166.9 మి.మీ.,)తో పోలిస్తే 108% వర్షాలు కురుస్తాయని తెలిపింది. జూన్ నుండి సెప్టెంబరు మధ్య సగటు (87 మి.మీ) కంటే 106% వర్షపాతం నమోదవుతుందని పేర్కొంది.

మధ్యప్రదేశ్,చత్తీస్‌గడ్,మహారాష్ట్ర,ఒడిశా,చుట్టుపక్కల ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువగా వాయవ్య భారతదేశంలో సాధారణంగా, ఈశాన్య రాష్ట్రాల్లో తక్కువగా వర్షాలు పడతాయని తెలిపింది. మధ్య,దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో కూడ సాధారణ సగటుకు మించిన వానలు పడతాయని ఐఎండి డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. మరోవైపు పసిఫిక్ ప్రాంతంలో ఎల్‌నినో తటస్థంగా ఉంది. ఈ సారి రుతుపవనాలపై ఎల్‌నినో ప్రభావం చూపబోదని ఐఎండి >>2

## వచ్చే ఫిబ్రవరిలో ఫ్లీట్ రివ్యూ

వివిధ దేశాల నౌకాదళాలతో సంబంధాల మెరుగుకు చర్యలు

పర్యాటక పరంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

**విజయవాడ, మే28,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంలో వచ్చే ఏడాది ఫిబ్రవరి మూడవ వారంలో భారత నౌకాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ జరగనుంది.ఫ్లీట్ రివ్యూ అనేది వివిధ దేశాల నౌకాదళాలతో సంబంధాలను మెరుగు పర్చుకునేందుకు నిర్వహించే అంతర్జాతీయ సముద్ర వ్యాయామ ప్రక్రియగా పేర్కొన వచ్చును.ఈమేరకు బుధవారం విశాఖపట్నం తూర్పు నావికా దళం చీఫ్ ఆఫ్ స్టాఫ్ వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశమై త్వరలో జరిగే అంతర్జాతీ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్ నిర్వహణపై సమీక్షించారు. ఈసందర్భంగా సిఎస్ కె విజయానంద్ మాట్లాడుతూ త్వరలో జరిగే ఫ్లీట్ రివ్యూకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తరపున అవసరమైన సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందించి ఈవెంట్ విజయవంతం చేసేందుకు అన్నివిధాలా తోడ్పాటును అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ ఫ్లీట్ రివ్యూ నిర్వహణతో అంతర్జాతీయంగా భారత దేశానికే కాకుండా ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేకంగా విశాఖపట్నానికి మంచి గుర్తింపు వస్తుందని పేర్కొన్నారు.అదే విధంగా పర్యాటక పరంగా కూడా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వస్తుందన్నారు.

ఈఫ్లీట్ రివ్యూకు భారత రాష్ట్రపతి,ప్రధానమంత్రి సహా వివిధ దేశాల నావికాదళ అధికారులు,ఇతర ప్రముఖులు హాజరు కానున్నందున అందుకు అనుగుణంగా తగిన ఏర్పాట్లు చేయాల్సి ఉందని సిఎస్ చెప్పారు.ఫ్లీట్ రివ్యూ నేపధ్యంలో విశాఖపట్నం నగరాన్ని అన్ని విధాలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ముఖ్యంగా రహదారులను మెరుగు పర్చడం,సుందరీకరణ, విద్యుత్ దీపాలు ఏర్పాటు వంటి అంశాల్లో చర్యలు తీసుకోవాలని విశాఖ కలక్టర్, వియంఆర్డిఏ, విశాఖ పోర్టు ట్రస్ట్,నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా, తూర్పు నావికాదళం అధికారులకు సూచించారు. ప్రస్తుతం ప్రగతిలో ఉన్న వివిధ సివిల్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. సుందరీకరణ ఇతర మౌలిక సదుపాయాలు మెరుగు పర్చేందుకు ఆకాశమేహద్దుగా తగిన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు సిఎస్ విజయానంద్ సూచించారు.

ఈసమావేశంలో తూర్పు నావికాదళం వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా మాట్లాడుతూ వచ్చే ఫిబ్రవరి 14 నుండి 24 వరకూ విశాఖపట్నంలో భారత నావికాదళం ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఫ్లీట్ రివ్యూ మరియు మిలాన్ 2026 ఈవెంట్లు జరగనున్నాయని తెలిపారు.ఈఫ్లీట్ రివ్యూకు భారత రాష్ట్రపతి,ప్రధాన మంత్రి సహా ఇతర ప్రముఖులు హాజరు కానున్నారనిచెప్పారు. ఈఫ్లీట్‌రివ్యూకు 145 దేశాలనుఆహ్వానించామని ఆయాదేశాలకుచెందిన నావల్ >>2



## మహానాడు ఒక డ్రామా

హీరోయిజం అంటే కడప జిల్లాలో మహానాడు పెట్టడమా: మాజీ సిఎం జగన్

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మహానాడు కార్యక్రమం ఒక పెద్ద డ్రామా అని, ఆ కార్యక్రమంలో చంద్రబాబు ఫోజులిస్తూ బిల్డప్ ఇస్తున్నారని, ఈ ఏడాదిలో ఏం చేశామన్నది చెప్పలేకనే ఈ హంగామా చేస్తున్నారని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్సీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. కడపలో మహానాడు నిర్వహణ హీరోయిజమ్ కాదన్న ఆయన, జగన్‌ను తిట్టడం హీరోయిజం కాదని.. అసలు హీరోయిజం అంటే హామీలు అమలు చేయడమని వెల్లడించారు. కానీ ఇచ్చిన ఏ హామీని చంద్రబాబు నెరవేర్చలేదని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మున్సిపాలిటీ, అన్నమయ్య జిల్లా మదనపల్లె మున్సిపాలిటీ, కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు నగర పంచాయతీ, శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ మండలం వైఎస్సార్సీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశంలో గుర్తుచేశారు. సమావేశంలో ప్రజలకు మనం చేసినమంచి ఎక్కడకూ పోలేదు. చంద్రబాబు పాలనకు, మన పాలనకు తేడా స్పష్టంగా కనిపిస్తోందని జగన్ అన్నారు. రెండు ప్రభుత్వాల మధ్య తేడాను ఇప్పుడు ప్రజలు గమనిస్తున్నారు. ఇవాళ్టికీ గర్వంగా చెబుతున్నాను. వైయస్సార్‌సీపీకి చెందిన ఏ కార్యకర్త అయినా, ఏ నాయకుడు అయినా రాష్ట్రంలో ఏ ఇంటికి నా వెళ్లి గర్వంగా తలెత్తుకుని చిక్కటి చిరునవ్వుతో ఫలానా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాళ్లం అని చెప్పే ధైర్యం ఉంది,ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేశామని మహానాడు వేదిక నుంచి చెప్పే ధైర్యం మీకుందా?. అలాగే రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పని చేశామని టిడిపికి చెందిన ఏ కార్యకర్త అయినా ధైర్యంగా చెప్పుకోగలరా?. టిడిపి కార్యకర్తలు ఏ ఇంటికి వెళ్లినా ఆ ప్రతిఇంట్లో వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ఉన్నాయి. ప్రతి ఇంటికి వెళ్లి వీళ్లు చెప్పిన మాటలు ప్రజలకు ఇవాల్టికీ గుర్తు ఉన్నాయి. అందుకే వాళ్లు ఏ ఇంటికైనా వెళ్లి ఆశీర్వదించమని కోరితే.. ప్రతి ఇంటిలోనూ చిన్నపిల్లల నుంచి ప్రశ్నించడం మొదలవుతుంది. నా రూ.15 వేలు ఏమయ్యాయని అడుగుతారు. అదే ఇంట్లో నుంచి వాళ్ల అమ్మ, చిన్నమ్మ వచ్చి నాకు ఇస్తామన్న రూ.18 >>2



విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బుధవారం వాషింగ్టన్‌లో అమెరికా మంత్రి జాఫ్రీ కెస్లర్‌తో భేటీ అయిన దృశ్యం

# ఫ్లీట్ రివ్యూ

>>చీఫ్‌లు ఇతర ప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తిసహాయ సహకారాలు అందించాలని సిఎస్‌కు విజ్ఞప్తి చేశారు.
ఈసమావేశంలో రాష్ట్ర సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేశ్ కుమార్, ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కమోడోర్ అబి మాథ్యూ, ఎపి నావల్ ఆఫీసర్ ఇన్చార్జి కమోడోర్ రజనీష్ శర్మ, సివిల్ మిలటరీ లైజన్ అధికారి వైకె కృష్ణారావు పాల్గొన్నారు. అలాగే విశాఖపట్నం జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్, విఎంఆర్డిఏ, పోర్టు ట్రస్టు తదితర అధికారులు వర్చువల్ గా పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ లావాదేవీలపై సైబర్ నేరగాళ్ల నజర్

## ఏమాత్రం ఏమరపాటుగా వున్నా డబ్బులు హాంఫట్

### జాగ్రత్తలు పాటించాలంటున్న సైబర్ నిపుణులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలు ఇస్తూ అమాయ కులను టోకరా వేస్తున్న సైబర్ నేరగాళ్ల నేరాలు ఇటీవల పెరిగాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు ఎక్కువగా నిర్వహించే వ్యక్తులను సైబర్ నేరగాళ్లు టార్గెట్ చేసుకుని ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు సైబర్ క్రైం పోలీసుల పరిశీనలో తేలింది. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్ నిపుణులు కో రుతున్నారు.


సైబర్ నేరగాళ్ల దోపిడీలు కొత్త పంథాకు మారాయి. ఇప్పటి వరకు అనేకరకాలుగా అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్లు ఇప్పుడు ఆన్‌లైన్‌లో లావా దేవీలు సాగించే వారిని టార్గెట్ చేసుకోసాగారు. ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ వాడకం పెరిగిపోవడంతో 90 శాతం మంది నగదు లావాదేవీలకు బదులు ఆన్‌లైన్ చెల్లింపుల వైపు మళ్లడంతో సరిగ్గా ఇదే అదనుగా సైబర్ నేరగాళ్లు ఈ తరహా లావాదేవీలు సాగించే వారి వివరాలు తెలుసుకుని వారి సెల్‌ఫోన్లకు అనేక రకాలుగా మెసేజ్‌లు పంపుతున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సాప్‌ల కు వస్తున్న మెసేజ్‌లు ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగించే వారిని ఆకట్టుకుంటున్నాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగిస్తున్న మీరు మా కంపెనీ వస్తువులు తక్కువ ధరకు కొనండి, వీటిని మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్మించే పూచీ మాది అంటూ సైబర్ నేరగాళ్ల తరపున ప్రకటనలు వస్తున్నాయి. వీటిని ఎవరైనా నమ్మి క్లిక్ చేస్తే మొదట వెయ్యి రూపాయల వరకు వస్తువులకు ఆర్డర్ చేయమని సైబర్ నేరగాళ్లు అడుగుతారు. ఇందుకు అమాయకులు సరే అని వెయ్యి రూపాయలు పంపగా 1300 రూపాయల విలువ చేసే వస్తువులు ఇంటికి వస్తాయి. ఇలా రెండు మూ డు దఫాలు రెండేసి, మూడేసి వందల లాభాలు చూపుతారు. ఆ తరువాత లక్ష రూపాయల వస్తువులకు ఆర్డర్ చేయమంటారు. నేరగాళ్లు చెప్పినట్లు చేయగానే అవతలి వ్యక్తుల ఫోన్‌లు స్విచాఫ్ అవుతాయి. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా గడచిన కొన్ని నెలల కాలంలో వేల సంఖ్యలో జరిగినట్లు సైబర్ క్రైం పోర్ట ల్‌లో వున్న గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ వర కు వస్తే పది వరకు జరిగాయని తేలింది. ఈ తరహా మోసాలు పల్లెల నుంచి పట్టణాల వరకు అంత టా సాగుతుండడం గమనార్హం. ఆన్‌లైన్ లావాదేవీలతో పాటు లోన్ యాప్‌ల పేరిట కూడా సైబర్ నేరగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారు. రుణం కోసం లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే పలురకాల ఫీజుల పేరిట లక్ష రూపాయల వరకు వసూలు చేసి ఆ తరువాత సెల్ ఫోన్లు స్విచాఫ్ చేస్తున్నారు.

**సైబర్ నిపుణుల సూచనలు ఏమిటంటే...**

ఆన్‌లైన్‌లో వ్యాపారం పేరిట వచ్చే ప్రకటనలను ఎవరూ గుడ్డిగా నమ్మవద్దని సైబర్ నిపుణులు కోరుతున్నారు. ముఖ్యంగా ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలను అసలు నమ్మవద్దని వారు కోరుతున్నారు. సైబర్ నేరగాళ్లు ఓఎల్‌ఎక్స్, స్నాప్ డీల్ ద్వా రా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. తమకు తెలియని వైఫైల ద్వారా ఆన్‌లైన్‌లో ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదని వారు చెబుతున్నారు. వ్యక్తిగత రుణాలు, ఉద్యోగాలు కల్పిస్తామని వచ్చే ఫోన్లు, లింకులకు స్పందించ వద్దని వారు కోరుతున్నారు. డెబిట్ కార్డు, ఫోన్ హ్యాక్ అయిందనే అనుమానం వచ్చిన వెంటనే ఆన్‌లైన్ కొనుగోళ్లను ఆపివేయాలని వారంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా నగదు పంపడం లేదా తీసుకోవడం చేయవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో ఏమాత్రం అనుమానం వచ్చినా, ఎవరైనా మోసపోయినా వెంటనే టోల్ ఫ్రీ 1930 లేదా సమీప పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని నిపుణులు కోరుతున్నారు.

# భూమికి దూరమవుతున్న చంద్రుడు..

## భవిష్యత్తులో రోజుకు 25 గంటలు!



**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** భూమికి చంద్రుడు దూరంగా జరుగు తున్నాడని జర్మనీ, అమెరికా శాస్త్ర వేత్తల అధ్యయనంలో తేలింది. దీని కారణంగా భవిష్యత్తులో భూమిపై ఇప్పుడు న్నట్లుగా 24 గంటలు కాకుండా 25 గంటలు పెరిగే వీలుందని ఇరు దేశాల శాస్త్రవేత్తలు చెబు తున్నారు. భూమి తన చుట్టూ తాను తిరిగే వేగం క్రమంగా మందగిస్తోందని జర్మనీలోని మ్యూనిక్ టెక్నికల్ యూనివర్సిటీ, అమెరికాలోకి విస్కాన్సి న్ మాడిసన్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు తమ పరిశీలనలో వెల్లడించారు. భూమికి సహజ ఉపగ్రహమైన చంద్రుడు ప్రతీ సంవత్సరం సుమారు 3.8 సెంటీమీటర్ల చొప్పున భూమి నుంచి దూరంగా జరుగుతున్నాడని ఆ పరిశోధనలో వెల్లడయ్యింది. దీనివల్ల భూమి, చంద్రుడి మధ్య వున్న గురుత్వాకర్షణ బలాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. చంద్రుడి ప్రభావంతో సముద్రాల్లో ఏర్పడే ఆటుపోట్ల తీరుకూడా మారుతోందని, వీటికి వాతావరణ పరిస్థితులలు కూడా తోడై భూభ్రమణ వేగం తగ్గుతోందని శాస్త్రవేత్తలు విశ్లేషిస్తున్నారు. భూమిలో దాదాపు 20 అడుగుల లోతులో అమర్చిన ప్రత్యేకమైన రింగ్ లేజర్ టెక్నాలజి సహాయంతో ఈ సూక్ష్మమైన మార్పులను గుర్తించినట్లు వారు తెలిపారు. కాగా భూభ్రమణ వేగంలో మార్పులు రావడం, తద్వారా రోజులోని గంటల వనయవధి మారడం అనేది ఇదే మొదటిసారి కాదని శాస్త్రవేత్తలు గుర్తు చేస్తున్నారు. సుమారు 140 కోట్ల సంవ్సరాల క్రితం చంద్రుడు భూమికి చాలా దగ్గరగా ఉన్నపుడు, భూభ్రమణ వేగంగా జరిగి రోజుకు కేవలం 18 గంటలు మాత్రమే ఉండేవని వారు వివరిస్తున్నారు. కాలక్రమేణా చంద్రుడు దూరమవుతున్న కొద్దీ భూభ్రమణ వేగం తగ్గి రోజు నిడివి పెరుగుతూ వస్తోందని వారంటున్నారు.

**25 గంటల రోజు ఎప్పుడంటే...?**

రోజుకు ప్రస్తుతం 24 గంటలు వుండగా చంద్రుడు భూమికి దూరమవుతున్న వేళ ఇది 25 గంటలకు పెరగనుందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అయితే ఇది తక్షణమే సంభవించేది కాదని పరిశోధకులు అంటున్నారు. ఈ మార్పు రావడానికి సుమారు 20 కోట్ల సంవత్సరాలు పట్టవ చ్చని వారు చెబుతున్నారు. అప్పటికీ మానవ నాగరికత ఎలా వుంటుందనేది చెప్పలేమని, క్యాలెండర్లలో తేదీల లెక్కింపులు మొదలుకొని, గ్లోబల్ పొజిషనింగ్ సిస్టంలోని (జిపిఎస్) అటామిక్ క్లాక్ వరకు, విమానయాన సమయపాలన వంటి అనేక వ్యవస్థలలో కీలక సర్దుబాట్లు చేయాల్సి వుంటుందని శాస్త్రవేత్తలు అంటున్నారు.

# 14 పంటలకు 'మద్దతు' పెంపు

>> రకానికి రూ.3749లుగా నిర్ణయించారు. మొక్కజొన్న రూ.175 పెరిగి క్వింటాలుకు రూ.2400గా నిర్ణయించారు. అలాగే సజ్జలు కూడా రూ.150 పెరిగి 2775వరకూ చేరాయి. ఇక పప్పుదినుసుల పరంగా ధరలు 5.96శాతం పెరిగాయి. నూనెగింజలు 9శాతం పెరిగినట్లు కేంద్రమంత్రి వివరించారు. దేశీయంగానే ఉత్పత్తిని పెంచి దిగుమతులను తగ్గించే లక్ష్యంతోనే మద్దతుధరలతో రైతులను మరింత ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. ఇక వేరుశెనగ ధరలు రూ.480 పెంచి క్వింటాలుకు 726, సోయాబీన్‌ను రూ.436 పెంచి క్వింటాలుకు 5329గాను నిర్ణయించారు. అలాగే పొద్దుతిరుగుడు గింజలు రూ.441 పెంచి రూ.7721గా నిర్ణయించారు. ఇక నువ్వులు రూ.579 పెంచి క్వింటాలుకు 9846గాను ఇతర తృణధాన్యాలు రూ.820పెంచి క్వింటాలుకు 9537గాను నిర్ణయించినట్లుకేంద్ర మంత్రి అశ్వినివైష్ణవ్ తెలిపారు. ఇక వాణిజ్యపంటల పరంగా పత్తి కనీసమద్దతుధరను క్వింటాలుకు 589పెంచి రూ.7710గా నిర్ణయించారు. పొడవు గింజల పత్తి క్వింటాలుకు రూ.8110గానిర్ణయించారు. దేశవ్యాప్త సగటు ఉత్పత్తి వ్యయాన్ని పరిగణనలోనికి తీసుకుని 1.5 రెట్లు కనీస మద్దతుధరలను పెంచుతున్నట్లు చెప్పారు. మొక్కజొన్నలో 59శాతం, కందులులో 59శాతం, మినుములులో 53శాతం ఉత్పత్తి వ్యయాలున్నట్లు తేలింది. మిగిలినపంటలకు ఉత్పత్తివ్యయంకూడా 50శాతం పెరిగిందని తేల్చారు. రాగి, పత్తి, నువ్వులు పంటలకు కనీస మద్దతుధరల్లో గరిష్టంగా పెంచినట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే వడ్డీరాయితీకిందరూ.15,642 కోట్లు, కనీసమద్దతుధరలకు రూ.2.7 లక్షలకోట్లుకేటాయించినట్లు కేంద్ర మంత్రి వివరించారు. రూతులకు పెట్టుబడిపై 59శాతం మార్జిన్ ఉండేటట్లు నిర్ణయించామన్నారు. దేశంలో కిసాన్‌క్రెడిట్‌కార్డు దారులకు 2014లో రూ.4.24 లక్షకోట్లు ఇస్తే 2024 డిసెంబరునాటికి ఆ మొత్తం రూ.10.05 లక్షలకోట్లకు పెరిగిందన మంత్రి వివరించారు. సాలీనా వ్యవసాయ పరపతి రూ.7.3 లక్షలకోట్లనుంచి ప్రస్తుతం రూ.25.49 లక్షలకోట్లకుపెరిగిందని కేంద్ర మంత్రి తెలిపారు. ఇందుకోసం కిసాన్ రిన్ పోర్టల్‌ను కూడా ప్రారంభించినట్లు చెప్పారు. రైతులకు గ్రామీణ ప్రాంతాల్లో రుణరపతి చేరువచేయడం, రైతు రాబడులను రెట్టింపుచేసే లక్ష్యంతోనే వడ్డీరాయితీని అమలుచేస్తున్నట్లు చెప్పారు. అలాగే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో ప్రయాణ సౌకర్యాలుమరింత పెంచేందుకు రవాణా వ్యయం మరింత తగ్గించే లక్ష్యంతో రెండు ప్రాజెక్టులు ప్రారంభించింది. రత్లాం నగోడా మూడు, నాలుగో లైన్, వార్ధాబలార్షా నాలుగోలైన్ ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదంతెలిపింది. మొత్తం వ్యయం 3399 కోట్లుగాఉంటుంది. ఈప్రాజెక్టులు 2029-30 కల్లాపూర్తి అవుతాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలోని నాలుగు జిల్లాలమీదుగా ఈ ప్రాజెక్టువెళుతుంది. రైల్వేలు 176 కీలోమీటర్లమేర విస్తరిస్తోంది. 784 గ్రామాలకు కనెక్టివిటీపెరుగుతుంది. మొత్తం 19.74 లక్షల జనాభాకు రైల్వే మార్గం అందుబాటులోకి వస్తుంది. బొగ్గు, సిమెంట్, క్లింకర్, జిప్సం, ఫ్లైయాష్, కంటైనర్లు, వ్యవసాయ ఉత్పత్తులు, పెట్రోలియం ఉత్పత్తులు రవాణాకు మరింత సులభం అవుతుంది. సాలీనా 18.40 మిలియన్ టన్నులు రవాణాకు వీలవుతుంది. ఈప్రాజెక్టుల ద్వారా 74 లక్షలపనిదినాలు అందుబాటులోకి వస్తాయన్నారు. అదేవిధంగా ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ రూ.3653.10 కోట్ల వ్యయంతో 108.134 కిలోమీటర్ల నిడివిగల బద్వేల్ గోపవరం గ్రామాల మధ్య ఎన్‌హెచ్ హైవేనుఆధునీకరిస్తోంది. అలాగే గురువింద పూడివరకూ కూడా ఈహైవే విస్తరిస్తున్నారు. డిజైన్ బిల్డ్ ఫైనాన్స్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్‌కింద ఈ హైవే నిర్మాణం జరుగుతుంది. సన్నచిన్నకారు రైతులకు ఎంఐఎస్ఎస్ పథకం కింద మూడు లక్షలవరకూ కిసాన్‌క్రెడిట్‌కార్డులపై పొందగలుగుతారు. దీనిపై వడ్డీ ఏడుశాతం మాత్రమే ఉంటుంది. అందులోనూ 1.5 శాతం వడ్డీరాయితీ ఉంటుంది. అర్హతపొందిన బ్యాంకింగ్‌సంస్థలు ఈ రుణాలు కేటా యిస్తాయి. క్రమం తప్పకుండా చెల్లించే రైతులకు మరో మూడుశాతం సక్రమ చెల్లింపుల ప్రోత్సాహకం కింద పొందుతారని, దీనితో కెసిసి రుణాలకు వడ్డీ కేవలం నాలుగుశాతం మాత్రమే ఉంటుందని తెలిపారు. ఇక పశుసంవర్ధక శాఖ, మత్స్యశాఖల్లో రుణాలు తీసుకునేవారికి వడ్డీ ప్రయోజనాలు రూ.2 లక్షలవరకూ ఉంటాయి. మొత్తం 7.75 కోట్లకుపైగా కెసిసి ఖాతాలున్నాయి.

# నందిగం సురేష్

>> తేదీ సాయంత్రం తుళ్లూరు పోలీసులు అరెస్ట్ చేసి, మంగళగిరి కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం, న్యాయమూర్తి ఆయనకు జూన్ 2వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో పోలీసులు ఆయన్ను గుంటూరు సబ్ జైలుకు తరలించారు. ఇదిలా ఉండగా, గతంలో ఓ మహిళ హత్య కేసులో నందిగం సురేశ్ మూడు నెలల పాటు జైలు జీవితం గడిపారు. ఇటీవలే ఆయన ఆ కేసులో బెయిల్ పై బయటకు వచ్చారు. ఆ వచ్చిన వెంటనే టిడిపి కార్యకర్త ఇసుకపల్లి రాజుపై దాడి చేసిన కేసులో జైలు పాలయ్యారు.

# చరిత్ర అజరామరం

>> అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు శుభాభినందనలు. ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై చర్చించి తగినవిధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయం. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మన స్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని పవన్ కల్యాణ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# ప్రేరణ పొందా..

>> సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు. ఎన్టీఆర్ పేద ప్రజల పక్షాన నిలిచారన్నారు. ఆయన నటుడిగానే కాకుండా ఆపదలో అండగా ఆపద్బాంధవునిగా ప్రజలు గుర్తించి అధికారం అందించారన్నారు. ఒక ముఖ్యమంత్రి ఆయన సేవలు మరువలేమన్నారు.

# వర్షపాతం ఎక్కువే

>> తెలిపింది.

**బంగాళాఖాతంలో అల్పపీడనం..**

వాయవ్య బంగాళాఖాతంలో ఒడిశా తీరానికి సమీపంలో మంగళవారం అల్పపీడనం ఏర్పడింది. దానికనుగుణంగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. అల్పపీడనం పశ్చిమ బెంగాల్ వైపు కదులుతూ గురువారంలోగా తీవ్ర అల్పపీడనంగా బలపడుతుందనిఅంచనా. గురువారం నాటికి వాయుగుండంగా బలపడొచ్చని కొన్ని మోడళ్ళు సూచిస్తున్నాయి. దీని ప్రభావంతో బుధ, గురువారాల్లో రాష్ట్రం లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకు అవకాశముంటుందని ఐఎండి తెలిపింది. మంగళవారం ఉదయం నుండి రాత్రి 7 గంటల వరకు శ్రీకాకుళం జిల్లా రావివలసలో 80 మి.మీ., విజయనగరం జిల్లా రాజంలో 87.25 మి.మీ వర్షం కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా జూన్-సెప్టెంబరు మధ్య కాలంలో సాధారణం కంటే ఎక్కువ వర్షాలకు అవకాశముందని ఐఎండీ తెలిపింది. ఉమ్మడి అనంతపురం, చిత్తూరు, ప్రకాశం, గుంటూరు, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది.

## వారం - వర్జ్యం

తేదీ : 29-05-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
జ్యేష్ఠ మాసం, ఉత్తరాయణం,
గ్రీష్మ ఋతువు, శుక్ల పక్షం
తదియ రా. 11.23
ఆర్ద్ర రా. 10.43
వర్జ్యం ఉ.10.09-11.40
దు.ఉ.9.56-10.47, మ.3.08-4.00
[illegible] ఉ.5.20-6.00
రాహుకాలం - మ.1.30-3.00

## వారఫలం

మేషం : ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. విందు, వినోదాలలో చురుకుగా పాల్గొంటారు. [illegible]

వృషభం : కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

మిథునం: [illegible]

కర్కాటకం : కొత్త విషయాలు తెలుసుకుంటారు. దూర ప్రాంతాల నుండి శుభ వార్తలు అందుతాయి.

సింహం: కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి.

కన్య : కుటుంబ బాధ్యతలు పెరిగినా సమర్థవంతంగా నిర్వహిస్తారు. ఆరోగ్యం పట్ల మెలకువ అవసరం.

తుల : [illegible] కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

వృశ్చికం: [illegible]

ధనుస్సు: [illegible] నుండి శుభ వర్తమానాలు అందుకుంటారు.

మకరం: [illegible] ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది.

కుంభం: [illegible]

మీనం: ఉద్యోగాలలో స్థాన మార్పులు వుంటాయి. వృత్తి, వ్యాపారాలలో [illegible]



టిడిపి జాతీయ అధ్యక్షుడుగా ఎన్నికైన సిఎం చంద్రబాబుకు ధ్రువీకరణ పత్రం అంజేస్తున్న వర్ల రామయ్య

# కార్యకర్తలే సుప్రీం

>> చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు పెమ్మసాని చంద్ర శేఖర్, రామ్‌మోహన్ నాయుడు, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎం. శ్రీనివా సులు, మంత్రులు అనిత, రామ్‌ప్రసాదరెడ్డి, అచ్చం నాయుడు, బిసి జనార్ధన్‌రెడ్డి, సవితమ్మ, టిజి భరత్, నారాయణ, అనగాని సత్యప్రసాద్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, పలువురు నామినేటెడ్ చైర్మెన్‌లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు.

**తెలుగు జాతీ ఆరాధించే నాయకుడు ఎన్టీఆర్...**

తెలుగు జాతీ మొత్తం ఆరాధించే ఏకైక నాయ కుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఎన్టీఆర్ జయంతి అంటే తెలుగు జాతికి పండుగ లాంటి దని ఒకే వ్యక్తి అటు సిని, ఇటు రాజకీయ రంగాల్లో రాణించి చరిత్ర సృష్టించాడని కొనియాడారు. నీతి, నిజాయితి, పట్టుదలే ఆయుధాలుగా చేసుకొని తెలుగు సిని చరిత్రలో చెరగని ముద్ర వేసుకున్నారని సిఎం పునరుద్ఘాటించారు. ఎన్టీఆర్ అంటే పేద వాడికి బరోసా, రైతులకు నేస్తం అని అధికారం అంటే బాధ్యత, పదవి అంటే సేవా అని నిరూపించిన ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు. అంతే కాక సంక్షేమం అభివృద్ధి సుపరిపాలనతో కొత్త ఒరవడి సృష్టించాడని స్పష్టం చేశారు.

# చరిత్ర సృష్టించిన చిరస్మరణీయుడు ఎన్టీఆర్ : సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** యుగపురుషుడు, విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు వారి ఆరాధ్య దైవం, సంక్షేమానికి కొత్త బాట చూపిన సంఘ సంస్కర్త 'అన్న' నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు 'ఎక్స్' వేదికగా తెలిపారు. పేద ప్రజలకు కూడు, గూడు, దుస్తులు అనే మూడు అవసరాలను తీర్చడమే తన జీవితాశయంగా భావించిన ధీరోదాత్తుడు అని కొనియాడారు. 'సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో ప్రజాస్వామ్యానికి కొత్త అర్థం చెప్పిన దార్శనికుడు ఎన్టీఆర్, అన్నగా ఆడబిడ్డలకు ఆస్థి హక్కు ఇచ్చారు. మండల వ్యవస్థతో పాలనారంగాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లారు. పక్కా ఇళ్ల నిర్మాణంతో పేదలకు అండగా నిలిచారు. కిలో రెండు రూపాయలకే బియ్యాన్ని అందించి పేదల ఆకలి తీర్చారు. ఏది చేసినా ఆయన మనసులో ఉన్నది ఒక్కటే. నా తెలుగు జాతి సగౌరవంగా తలెత్తుకు నిలబడాలి అనే సంకల్పమే చరిత్రలో స్థానం సంపాదించుకోవడం కాదు. చరిత్రనే సృష్టించిన చిరస్మరణీయుడు అన్న ఎన్టీఆర్. ఈ నాటికీ తెలుగుదేశం ఉజ్వలంగా ప్రకాశిస్తోందంటే అది ఆయన ఆశీర్వాదబలమే. ఆ మహనీయుడి సంకల్పాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలూ కష్టపడుతూనే ఉన్నాం. సమ సమాజాన్ని సాధింప దిశగా సాగుతున్నాం. అనితరసాధ్యమైన ఎన్నో పనులు చేసిన అన్న నందమూరి తారకరామారావుకు మరోసారి ఘన నివాళి అర్పిస్తున్నాను అని తెలిపారు.

# సుప్రీంకోర్టును ఆశ్రయించిన మంచు విష్ణు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే28:** సినీ నటుడు మంచు విష్ణు తనపై 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో నమోదైన ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన కేసును రద్దు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై బుధవారం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు, ప్రతివాదులకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది. 2019 సాధారణ ఎన్నికల సందర్భంగా మంచు విష్ణు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనపై కేసు నమోదైంది. ఈ ఆరోపణల నుంచి తనను విముక్తుడిని చేయాలని అభ్యర్థిస్తూ మంచు విష్ణు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ బీవీ నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌పై ప్రాథమిక విచారణ జరిపింది. అనంతరం, ఈ కేసుకు సంబంధించి ప్రతివాదులుగా ఉన్నవారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసులో తదుపరి విచారణను జులై 15వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు సుప్రీంకోర్టు ధర్మాసనం ప్రకటించింది. ఆ రోజున జరిగే విచారణలో కేసు పూర్తి వివరాలు, సమర్పించిన ఆధారాలు, ప్రతివాదుల వాదనలను న్యాయస్థానం పరిశీలించే అవకాశం ఉంది. సుమారు ఐదేళ్ల క్రితం నాటి ఈ కేసు ఇప్పుడు సుప్రీంకోర్టు వరకు చేరడం సినీ, రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

# జైల్లో రాజ్ కెసిరెడ్డిని విచారించిన ఇడి అధికారులు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కెసిరెడ్డి వాంగ్మూలాన్ని ఇడి అధికారులు బుధవారం నమోదు చేశారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఇడి అధికారులు జైల్లో రాజ్ కెసిరెడ్డి నుంచి సమాచారం రాబట్టారు. మద్యం కేసులో నగదు అక్రమ రవాణాపై కెసిరెడ్డిని ప్రశ్నించారు. ఇద్దరు ఇడి అధికారులు ఏడు గంటల పాటు రాజ్ కెసిరెడ్డి ద్వారా మద్యం కుంభకోణం నగదు లావాదేవీలు సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇడి అధికారులు సుమారు 100 ప్రశ్నలను అడిగి స్టేట్‌మెంట్ రికార్డ్‌చేసినట్లు సమాచారం. మద్యం కుంభకోణంలో నెట్‌వర్క్ ద్వారా కమిషన్ రూపంలో వసూలు చేసిన నగదు ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు? ఏ రంగాల్లో ఎంతెంత ఇన్వెస్ట్ చేశారు? ఎన్ని బ్యాంక్ ఖాతాలను వినియోగించారు? ఏ విధంగా నగదును అక్రమ రవాణా చేశారు? మద్యం కుంభకోణంలో వచ్చిన నగదుతో ఎక్కడెక్కడ ఆస్తులు కొనుగోలు చేశారు? అంతిమ లబ్ధిదారునికి నగదును ఎలా చేరవేశారు? అనే విషయాలకు సంబంధించి ప్రశ్నలను సంధించి రాజ్ కెసిరెడ్డి నుంచి వాంగ్మూలం తీసుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే మద్యం స్కాంలో జరిగిన అక్రమ లావాదేవీలపై మనీ లాండరింగ్ యాక్ట్ ప్రకారం ఈడీ కేసు నమోదు చేసింది.

**పైలా దిలీప్ బెయిల్ పిటిషన్ కొట్టేసిన కోర్టు**

మద్యం కేసులో నిందితుడు పైలా దిలీప్ బెయిల్ పిటిషన్‌ను విజయవాడ ఎసిబి కోర్టు కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దిలీప్ మద్యం కేసులో ఏ30గాఉన్నారు. ఈ కేసులో అరెస్టయి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. ఈ కేసులో బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ఏసీబీ కోర్టులో దిలీప్ పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన కోర్టు ఆయన పిటిషన్ ను కొట్టేసింది. ఇక ఈ కేసులో 33వ నిందితుడిగా ఉన్న గోవిందప్ప బాలాజీకి ఇనుప మంచం, దిండు, పరుపు ఇచ్చేందుకు ఏసీబీ కోర్టు అనుమతించటంతో, ఈ రోజు జైల్లో వాటిని నిందితునికి అందించారు. తనకు ఇంటి నుంచి ఆహారం తెచ్చుకునేందుకు అనుమతినివ్వాలని కోరుతూ గోవిందప్ప బాలాజీ దాఖలు చేసిన పిటిషన్‌పైనేడు విజయవాడ ఏసీబీ కోర్టు విచారణ జరిపింది. తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

# మహానాడు ఒక డ్రామా

>> వేలు ఏమయ్యాని ప్రశ్నిస్తారు. అంతటితో ఆగకుండా ఆ తల్లుల అమ్మలు, అత్తగారు వచ్చి 50 ఏళ్లకు పెన్షన్ అన్నావ్. మా రూ.48 వేల సంగతేంటని నిలదీస్తారు. కండువా కప్పుకున్న ప్రతి రైతూ ఎన్నికలప్పుడు నీకు రూ.26 వేలు అన్నావు. వాటి సంగతేంటని అడుగుతాడు. అదే ఇంట్లో నుంచి ఉద్యోగం కోసం వేచి చూస్తున్న 20 ఏళ్ల యువకుడు నాకు ఇస్తానన్న రూ.36 వేలు పరిస్థితి ఏంటని నిలదీస్తాడు. మహానాడు కార్యక్రమం ఒక పెద్ద డ్రామా. ఆ కార్యక్రమంలో చంద్రబాబు ఫోజులు ఇస్తున్నాడు. హీరోయిజం అంటే కడప జిల్లాలో మహానాడు పెట్టడం కాదు. హీరోయిజం అంటే ఇచ్చిన హామీలను నెరవేర్చడం. అంతే తప్ప సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం హీరోయిజం ఎలా అవుతుంది? చంద్రబాబూ గుర్తు పెట్టుకో. మీ కార్యకర్తను ఇంటింటికీ తిప్పే సత్తాఉందా? అని ప్రశ్నిస్తున్నాను. మనం జూన్‌లో ప్రమాణ స్వీకారం చేస్తే.. కొద్ది నెలలకే మార్చికల్లా కోవిడ్‌ను చూశాం. రాష్ట్ర చరిత్రలో ఇలాంటి విపత్తును ఎప్పుడూ చూడలేదు. కోవిడ్ లాంటి మహమ్మారి వస్తే రాష్ట్రం ఎలా ఉంటుందన్నది ఎవరి ఊహకూ అందలేదు. రాష్ట్ర ఆదాయాలు తగ్గాయి. మరోవైపు అనుకోని ఖర్చులు పెరిగాయి. అన్ని రకాలుగా రాష్ట్రంలో ఇబ్బందికర పరిస్థితులున్నా, ఏ రోజూ ప్రభుత్వానికున్న ఇబ్బందులను సాకుగా చూపి ప్రజలకు చేయాల్సి న మేలు జరక్కుండా పక్కన పెట్టిన పరిస్థితి లేదు. ఎన్నికల వేళ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాం. మేనిఫెస్టోలో చెప్పినవాటిలో 99శాతం హామీలను అమలు చేసిన పాలన వైయస్సార్సీ హయాంలోనే జరిగిందన్నారు.

# చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం?

## డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



**- మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి**
**- బంధువే ఈ దారుణానికి పాల్పడటం సమాజానికి సిగ్గుచేటని ఆవేదన**

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ఆర్ కడప జిల్లా మైలవరం మండలం కంబాలదిన్నె గ్రామంలో నాలుగు రోజుల క్రితం జరిగిన మూడేళ్ల చిన్నారిపై అత్యాచారం, హత్య ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అభం శుభం తెలియని పసిమొగ్గపై బంధువుగా చెప్పబడుతున్న వ్యక్తే ఈ ఘాతుకానికి పాల్పడటం సభ్య సమాజం సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయమని ఆయన బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వార్త తన హృదయాన్ని తీవ్రంగా కలచివేసిందని, సమాజంగా మనం ఎక్కడ విఫలమవుతున్నామనే ప్రశ్న మన ముందు నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై అఘాయిత్యాలు ఇంకా ఎంతకాలం? యావత్ సమాజం తలదించుకునే ఆకృత్యానికి పాల్పడిన అటువంటి నరరూప మృగాళ్ళను కఠినంగా శిక్షించాలి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటన వివరాలను అధికారుల ద్వారా తెలుసుకున్నట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. "గతంలో కథువాలో ఆసిఫా అనే చిన్నారిపై జరిగిన దారుణమైన అఘాయిత్యం, హత్య ఘటన నన్ను తీవ్రంగా కలచివేసింది. అప్పుడు కూడా రోడ్డుపైకి వచ్చి పోరాటం చేశాను. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని బలంగా కోరుకున్నాను. అయినా మళ్లీ ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయంటే, నిందితుల్లో చట్టం నుంచి తప్పించుకోవచ్చనే ధీమా కారణం కావొచ్చు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ దారుణానికి పాల్పడిన కిరాతకుడిని పోలీసులు ఇప్పటికే అరెస్టు చేసి, పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారని పవన్ కల్యాణ్ వెల్లడించారు. నిందితుడికి అత్యంత కఠినంగా శిక్ష పడేలా చూడాలని, భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక చర్యలకు పాల్పడాలంటేనే భయం పుట్టేలా చర్యలు తీసుకోవాలని న్యాయశాఖ, పోలీస్ శాఖ ఉన్నతాధికారులను, డీజీపీని, హోంశాఖ మంత్రిని ఆయన కోరారు. చిన్నారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పవన్ కల్యాణ్, నిందితులకు కఠిన శిక్ష పడేలా కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇచ్చారు. చిన్నారులపై జరుగుతున్న ఇలాంటి అఘాయిత్యాలకు అడ్డుకట్ట వేయడానికి సమాజం మొత్తం మేల్కోవాల్సిన అవసరం ఉందని, దోషులకు కఠిన శిక్షలు విధించడం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలను నివారించగలమని ఆయన అభిప్రాయపడ్డారు.

# సివిల్ వివాదాల్లో పోలీసుల జోక్యం తగదు : హైకోర్టు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** సివిల్ విదాదాల్లో పోలీసుల జోక్యాన్ని ఏపీ హైకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది..భూవివాదాల్లో పోలీసుల జోక్యం సరికాదని స్పష్టం చేసింది. సామరస్యపూర్వక పరిష్కారం అనే ముసుగులో భూపంచాయతీ చేయడం సరికాదని తేల్చి చెప్పింది. భూవివాదాల పరిష్కార విషయంలో పోలీసులకు ఎలాంటి పాత్రా లేదని స్పష్టం చేసింది. వ్యక్తుల మధ్య భూవివాదం తలెత్తితే...సివిల్ ప్రొసీజర్ కోడ్(సీపీసీ) ప్రకారం వాటిని పరిష్కరించేందుకు సివిల్ కోర్టులున్నాయని గుర్తు చేసింది. ప్రీ లిటిగేషన్ కౌన్సిల్ ఫోరం (పీఎస్‌సీఎఫ్) ద్వారా భూవివాదాలు పరిష్కరిస్తే....కక్షిదారులను గందరగోళానికి గురిచేయడమే కాకుండా అది మరిన్ని వివాదాలకు దారి తీస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో పీఎల్‌సీఎఫ్ లేదా మరో పేరుతో సివిల్ వివాదాలను పరిష్కరించే యత్నం చేయవద్దని విశాఖపట్నం పోలీసు కమీషనర్, భీమునిపట్నం స్టేషన్ హౌజ్ ఆఫీసర్‌ను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. సివిల్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఆస్థి వివాదాన్ని పరిష్కరించుకునే నిమిత్తం పీఎల్‌సీఎఫ్ పేరుతో విశాఖ పోలీస్ కమీషనర్ కార్యాలయం నుండి తనను తరచూ పిలుస్తున్నారని విశాఖ లాసన్స్ బే కాలనీకి చెందిన 74 ఏళ్ళ సీరపు శ్యామల హైకోర్టులో వ్యాజ్యం వేశారు. భీమునిపట్నం పోలీసుల తరపున ప్రభుత్వ న్యాయవాది (జీపీ) వాదనలు వినిపిస్తూ...కౌన్సిలింగ్ కోసమే పిలిచారని, హాజరుకావడానికి సుముఖంగా లేకపోతే రాకపోయినా ఇబ్బంది లేదన్నారు. భూ వివాదంలో పోలీసుల పాత్రకు తావే లేదన్నారు. సామరస్యపూర్వక పరిష్కారానికి పిటీషనర్ హాజరు కాకపోవడంతో కౌన్సిలింగ్ ప్రొసీజర్‌ను మూసివేసామన్నారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి సివిల్ వివాదాల పరిష్కారానికి యత్నించవద్దని పోలీసులను ఆదేశించారు. ఎలా వస్తున్నారు రాబట్టుకునేందుకు ఓ వ్యక్తిపై తాను దాఖలు చేసిన దావాను ఉపసంహరించుకోవాలని పల్నాడు జిల్లా నర్సరావుపేట రెండో పట్టణ పోలీసులు బెదిరిస్తున్నారని వెన్నపూస జోసఫ్‌రెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై హైకోర్టు విచారణ జరిపింది. దావాను ఉపసంహరించుకోవాలని పిటీషనర్‌ను ఒత్తిడి చేయవద్దని నర్సరావుపేట రెండో పట్టణ పోలీసులను ఆదేశించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వై.లక్ష్మణరావు ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. దర్శి కోర్టులతో తాను దాఖలు చేసిన దావాను ఉపసంహరించుకోవాలని ప్రకాశం జిల్లా ముండ్లమూరు పోలీసులు తనను ఒత్తిడి చేస్తున్నారంటూ బసవపురం గ్రామానికి చెందిన కె.వెంకట్రావు దాఖలు చేసిన వ్యాజ్యంపై విచారణ జరిపిన హైకోర్టు...దావాను ఉపసంహరించుకోవాలని పిటీషనర్‌ను ఒత్తిడి చేయవద్దని పోలీసులను ఆదేశించింది.

## రాష్ట్రం మీదుగా పశ్చిమ బెంగాల్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,మే 28,ప్రభాతవార్త** ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వే శాఖ రాష్ట్రం మీదుగా పశ్చిమ బెంగాల్‌కు ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. బెంగళూరు నుంచి పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా టౌన్ వెళ్లే నెంబర్ 06565ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 1 నుంచి జూన్ 29వరకు ప్రతి ఆదివారం రాత్రి 11.40గంటలకు బెంగళూరు నుంచి బయలుదేరి, మంగళవారం సాయంత్రం 4.30గంటలకు మల్దా టౌన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మాల్దా టౌన్ నుంచి బెంగళూరు వెళ్లే నెంబర్ 06566ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ జూన్ 4నుంచి జూలై 2 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 4గంటలకు మాల్దా టౌన్ నుంచి బయలుదేరి శుక్రవారం మధ్యాహ్నం 12.45గంటలకు బెంగళూరు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో రాష్ట్రంలో రేణిగుంట,గూడూరు,ఒంగోలు,విజయవాడ,రాజమండ్రి,దువ్వాడ,కొత్తవలస,విజయ నగరం,శ్రీకాకుళం, పలసలతో పాటు కర్ణాటక,తమిళనాడు,ఒరిస్సా,పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోని ముఖ్యమైన స్టేషన్‌లలో నిలుస్తాయి.

## ప్రభుత్వం, టిటిడి ఆకాంక్షలతో బర్డ్ ఆస్పత్రి పురోభివృద్ధి



**తిరుపతి,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం, ధార్మికసంస్థ టిటిడి ఆకాంక్షలకు అనుగుణంగా తిరుపతిలోని బర్డ్ ఆస్పత్రి పురోభివృద్ధికి కృషి చేస్తానని నూతన సంచాలకుడు డాక్టర్ గూడూరు జగదీశ్ తెలిపారు. ఎన్టీఆర్ ఆశయసాధనలో భాగంగా బర్డ్ ఆస్పత్రి ఏర్పాటుచేయడం జరిగిందని, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆస్పత్రికి ప్రత్యేక గుర్తింపువచ్చేలా సేవలను విస్తరిస్తామని ఆయన తెలిపారు. ఆయన గతంలో సుదీర్ఘకాలం బర్డ్ డైరెక్టర్‌గా సేవలందించి రోగులపాలిట దేవుడుగా నిలిచాడు.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT TENDER NOTICE**
**No.05/HOD/UG&F/ADCL/2025-26, Dt. 27.05.2025**

| S. No | Name of the work | ECV |
|---|---|---|
| 1. | Translocation of 4000 Nos of trees and establishment of instant tree nursery at Amaravati during 2025-26 | Rs.407/- Lakh |

The above bid from Sl.No.1 can be downloaded on "ap-eprocurement" portal from 29.05.2025 to 12.06.2025, 3.00 PM and due date for submission of Bid on 12.06.2025 up to 3.30 PM, bid opening is on 12.06.2025 @ 4.00PM. Please refer to www.apeprocurement.gov.in for details. For any further clarifications contact: Sri. V.S.Dharmaja, Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: 7095599512.
Sd/- Chairperson & Managing Director
ADCL, Vijayawada

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**ప్రకటన నోటీస్ నం. 01/2025 ATVMs తేదీ: 26.05.2025**
**విజయవాడ డివిజన్‌లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ATVM ల ద్వారా అన్‌రిజర్వ్‌డు టిక్కెట్‌ల జారీ నిమిత్తం ఫెసిలిటేటర్‌ల నియామకానికి**

PUB/0616

[illegible] నియామకం, మొదటగా 31.03.2027 వరకు ఉండి మరియు ఇప్పటి పాలసీ మార్గదర్శకాల ప్రకారం అప్పుడప్పుడు పొడిగించబడుతుంది. ATVM ఫెసిలిటేటర్‌గా నియామకం కారణంగా రైల్వేలలో ఉద్యోగం కొరకు ఎంపిక అయిన దరఖాస్తుదారునికి క్లెయిమ్‌కు వీలు ఉండదు. రైల్వేచే ఎటువంటి వేతనం/జీతం/కూలి చెల్లింపబడదు. ఎంపికైన ఫెసిలిటేటర్ ATVM స్మార్ట్ కార్డ్‌లపై ఎప్పటికప్పుడు వర్తించే విధంగా బోనస్ అట్టే పెట్టుకోవటానికి అనుమతి ఇవ్వబడుతుంది. తదుపరి వివరాలకు, బోనస్ యొక్క అర్హత గురించిన నియమాలు మరియు నిబంధనల యొక్క పేరా నం.3ను దయచేసి చూడండి.
విజయవాడ డివిజన్‌లో ప్రయాణ ప్రజానీకానికి టిక్కెట్‌లు జారీ చేయటానికి ఆటోమేటిక్ టికెట్ వెండింగ్ మెషీన్‌లు (ATVM లు) వద్ద ఫెసిలిటేటర్‌లు అవసరమైన స్టేషన్‌ల జాబితా.

| క్ర.సం. | స్టేషన్ | స్టేషన్ యొక్క కేటగిరీ | అవసరమైన ఫెసిలిటేటర్‌ల యొక్క సంఖ్య |
|---|---|---|---|
| 1 | విజయవాడ | NSG-1 | 36 |
| 2 | అనకాపల్లి | NSG-3 | 3 |
| 3 | అన్నవరం | NSG-4 | 2 |
| 4 | అనపర్తి | NSG-5 | 2 |
| 5 | బాపట్ల | NSG-4 | 3 |
| 6 | భీమవరం టౌన్ | NSG-3 | 3 |
| 7 | కాకినాడ టౌన్ | NSG-3 | 2 |
| 8 | చీరాల | NSG-3 | 3 |
| 9 | కాకినాడ పోర్ట్ | NSG-4 | 2 |
| 10 | ఏలూరు | NSG-3 | 3 |
| 11 | గూడూరు | NSG-3 | 6 |
| 12 | గుడివాడ | NSG-3 | 2 |
| 13 | కావలి | NSG-4 | 3 |
| 14 | మంచిలీపట్నం | NSG-4 | 2 |
| 15 | నీడదవోలు | NSG-4 | 2 |
| 16 | నిడుబ్రోలు | NSG-5 | 2 |
| 17 | నెల్లూరు | NSG-3 | 9 |
| 18 | నరసాపూర్ | NSG-3 | 2 |
| 19 | ఒంగోలు | NSG-3 | 4 |
| 20 | పిఠాపురం | NSG-4 | 2 |
| 21 | పాలకొల్లు | NSG-4 | 2 |
| 22 | రాజమండ్రి | NSG-2 | 11 |
| 23 | సింగరాయకొండ | NSG-4 | 2 |
| 24 | సామర్లకోట | NSG-3 | 4 |
| 25 | తాడేపల్లిగూడెం | NSG-3 | 3 |
| 26 | తెనాలి | NSG-3 | 9 |
| 27 | తుని | NSG-3 | 3 |
| 28 | యలమంచిలి | NSG-5 | 2 |
| 29 | కైకలూరు | NSG-5 | 1 |
| | మొత్తం | | 130 |

[illegible]

| | | |
|---|---|---|
| 1 | పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు ఈ కార్యాలయంలో స్వీకరించబడును | 29.05.2025 యొక్క 10.00గం. నుండి |
| 2 | దరఖాస్తుల దాఖలు కొరకు చివరి తేదీ | 19.06.2025 యొక్క 15.00 గం. వరకు |
| 3 | దరఖాస్తులు దాఖలు చేయవలసిన ప్రదేశం | సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వారి కార్యాలయం, [illegible] DRM యొక్క కార్యాలయం [illegible] విజయవాడ-1 |

గమనిక: 29.05.2025 నుండి పై వెబ్‌సైట్ నుండి దరఖాస్తు ఫారాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.
A0762 సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.



కేంద్ర మంత్రితో మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి సత్యకుమార్


## స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్‌కు కేంద్ర సహకారం అవసరం

**కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కోరిన మంత్రి సత్యకుమార్ యాదవ్**

**అనంతపురం, మే 28 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా, అనంతపురం జిల్లా కేంద్రంగా గత 55 సంవత్సరాలుగా విశేష సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్.డి.టి) గురించి మంత్రి సత్యకుమార్ ప్రస్తావించారు. ఈ సంస్థకు సంబంధించి ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెగ్యులేషన్ ఆక్ట్ (ఎఫ్.సి.ఆర్.ఎ) అనుమతి పునరుద్ధరణ విషయంలో కేంద్రం సహకారం అవసరమని విజ్ఞప్తి చేశారు. ఆర్‌డిటి సంస్థ ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు, విద్య, మహిళా సాధికారత, గ్రామీణాభివృద్ధి వంటి అనేక రంగాల్లో వేలాది గ్రామాలకు సేవలందిస్తూ అనేకమంది జీవితాల్లో వెలుగు నింపిన ఒక మహత్తరమైన సామాజిక సంస్థగా పేరు పొందిందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేశవ్యాప్తంగా నూతన పారదర్శక విధానాలతో ముందుకు సాగుతున్న ఈ ప్రభుత్వంలో కూడా అటువంటి సేవా సంస్థలు మరింత బలోపేతం కావాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పం అని మంత్రి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేకంగా సత్యకుమార్ వినతిని సానుకూలంగా స్వీకరించి, సంబంధిత శాఖలతో సంప్రదించి అవసరమైన సహకారం అందించేందుకు హామీ ఇచ్చారు. ఆర్ డి టి వంటి విశ్వసనీయ సంస్థలు గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.


# తిరుమలలో వృధాగా ఇవి ఛార్జింగ్ యంత్రాలు!

**- విద్యుత్ కనెక్షన్ లేక ఆర్నెల్లుగా నిరుపయోగం - అవసరం ఉన్నా అమలులో సున్నా**




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** పర్యావరణ పరిరక్షణ,కాలుష్యనియంత్రణలో భాగంగా శేషాచలంలోని తిరుమలకొండకు విద్యుత్‌తో నడిచే వాహనాలకు అవసరమైన ఎలక్ట్రిక్ (ఈవి)ఛార్జింగ్ స్టేషన్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం ఆరునెలల క్రిందట ఏర్పాటుచేసింది. దీనివాడకం ఎంతో అవసరమున్నా ఈ పరికరాలను అమర్చి ఆ తరువాత విద్యుత్ కనెక్షన్ ఇవ్వకపోవడంతో అలాగే వృధాగా ఉండి నిరుపయోగంగా మారాయి. ఎలక్ట్రిక్ వాహనాలకు అవసరమైన విద్యుత్‌ఛార్జింగ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు టిటిడి తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనం సమీపంలో అమర్చింది. ఈ ప్రాంతం యాత్రికుల వాహనాలకేగాక అటు టిటిడి వాహనాలకు, ఇటు ఆర్టీసి వాహనాలకు అనుకూలం. ప్రతిరోజూ తిరుమలకు దేశం నలుమూలల నుండి 20వేల వరకు నాలుగుచక్రాల వాహనాలు,మరో ఐదువేలవరకు ద్విచక్రవాహనాలు వస్తున్నాయి. ఇప్పటికీ చాలావరకు వాహనాలను విద్యుత్‌తో నడిచేవి టిటిడి ,ప్రైవేటు వ్యక్తులు వినియోగిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పదేళ్ళక్రిందటి వాహనాలను తిరుమల ఘాట్‌లో నడవరాదని ఇప్పటికే అటు రవాణాశాఖ ఇటు టిటిడి,పోలీసులు నిర్ణయించారు. పాత,కాలంచెల్లిన వాహనాల వల్ల కాలుష్యం శాతం పెరిగిపోయిందనేది శాస్త్రవేత్తల ఆందోళన. ఈ నేపథ్యంలో గత మూడు సంవత్సరాలుగా టిటిడిలో చాలావరకు విద్యుత్‌తో నడిచే వాహనాలు నడుపుకుంటున్నారు. టిటిడిలో కొండపై ద్విచక్రవాహనాలు కూడా విద్యుత్‌తో నడిచేవి వాడుతున్నారు. ఇందుకు అవసరమైన ఎలక్ట్రిక్ ఛార్జింగ్‌ను సమకూర్చుకున్నారు. కానీ దీని వినియోగంలోకి తీసుకురావడంలో టిటిడి అధికారులు విఫలమయ్యారు. కొండపై ఎక్కడా ప్రైవేటు వ్యక్తులు ఇలాంటివి నిర్వహించడానికి వీల్లేదు. పైగా ఆయిల్ కార్పొరేషన్‌లు కూడా విద్యుత్ ఛార్జింగ్‌పాయింట్లు ఏర్పాటుపై దృష్టి పెట్టలేదు. దీంతో గత ఆరునెలల క్రిందట టిటిడికి అందిన విజ్ఞప్తులతో టిటిడి స్వయంగా విద్యుత్ ఛార్జింగ్ పాయింట్ స్టేషన్‌ను అమర్చింది. అయితే విద్యుత్ కనెక్షన్ ఇచ్చి అందుబాటులోకి తీసుకురావడంలో ముమూర్తం ఖరారుకాలేదు. ఈ నేపథ్యంలో అవన్నీ అలాగే వృధాగా పడివున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ కోసం తిరుమలలోని కౌస్తుభం వద్ద లెవల్ 1,లెవల్ 2 ,డిసి ఫాస్ట్ ఛార్జింగ్,వాహనం బ్యాటరీ సామర్థ్యం బట్టి గంట,రెండు,మూడుగంటల సమయం ఛార్జింగ్ చేయాల్సి వుంటుంది. ద్విచక్రవాహనాలకు గంటసమయం ఛార్జింగ్ పెడితే 50కిలోమీటర్ల వరకు వాహనం నడుస్తుంది. డీజిల్, పెట్రోల్ ధరలకంటే చౌకగా ఎలక్ట్రిక్ ఛార్జింగ్ ఖర్చు తక్కువేనని వాహనదారులు చెబుతున్నారు. 240 ఓల్ట్ చార్జర్లు 32నుండి 40యాంప్స్ ఛార్జర్‌లు ఉన్నాయి. అయినా అమలులో విఫలమవడంతో తిరుమలలో వాహనదారులు కొంతవరకు అసౌకర్యానికి గురవుతున్నారు. మరీ దీనిపై టిటిడి అధికారులు దృష్టి పెట్టి వినియోగంలోకి తీసుకురావాలని యాత్రికులు కోరుతున్నారు.

# అసెంబ్లీ భవనంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి అర్పించిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తదితరులు

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సీఎం, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి మే 28వ తేదీని ప్రతి ఏటా రాష్ట్ర వేడుకగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆమేరకు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్వీసెస్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్.రావత్, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సీఎం ముఖ్య కార్యదర్శి రవిచంద్ర, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ మోహన్ రావు తదితర అధికారులు ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. సినీ రంగంలో చెరగని ముద్ర మాజీ సీఎం ఎన్టీ రామారావు ప్రఖ్యాత తెలుగు నటుడుగానే కాకుండా రాజకీయ జీవితంలో కూడా ఆదర్శవంతంగా నిలిచారని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గుర్తుచేశారు. పేద ప్రజల సంక్షేమానికి అనేక వినూత్న కార్యక్రమాలకు నాంది పలికారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ తెలుగువారి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలవడంతోపాటు తెలుగు సినీ రంగంలో చెరగని ముద్ర వేశారని కొనియాడురు. ఇంక రాజకీయ రంగం ద్వారా ప్రజలకు ఆయన చేసిన ఎనలేని సేవలకు గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి యేటా మే 28న ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా జరపాలని నిర్ణయించిందని తెలిపారు. సంక్షేమ పథకాలకు శ్రీకారం సంక్షేమ పథకాలకు శ్రీకారం ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ సామాజిక న్యాయం, వికేంద్రీకరణ, ప్రజాకేంద్రీకృత పరిపాలన, అన్నిటికంటే ముఖ్యంగా పేదలందరికీ పక్కాఇళ్లు నిర్మాణం, 2 రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక మార్గదర్శక సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారాని సీఎస్ అన్నారు. తెలుగు జాతి గౌరవాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడంలో ఎన్టీఆర్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన సేవలకు గుర్తుగా ఆయన జ్ఞాపకార్థంగా ఎన్టీఆర్ కు తగిన గౌరవాన్ని ఇచ్చే లక్ష్యంతో ప్రతి ఏటా ఆయన జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సీఎస్ విజయానంద్ తెలిపారు. అసెంబ్లీ భవనంలో జయంతి వేడుకలు ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకు రాష్ట్ర అసెంబ్లీ భవనంలో జరిగిన జయంతి వేడుకల్లో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్న కుమార్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలను మరీ ముఖ్యంగా పేదల సంక్షేమానికి ఆయన అందించిన సేవలను ప్రత్యేకంగా గుర్తు చేశారు, రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాల్లో ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా నిర్వహించారు. ఇక టీడీపీ, ఎన్టీఆర్ అభిమాన సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా ఎన్టీ రామారావు జయంతిని ఘనంగా నిర్వహించారు. రక్తదానాలు, అన్నదానాలు, మజ్జిగ వితరణ కార్యక్రమాలు చేపట్టారు.

**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. DRM/Works/BZA/12/2025 తేది: 27.05.2025**

PUB/0613

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకం దారులు క్రింది పనుల నిమిత్తం ఒక్కొక్క దానికి ఎదురుగా పేర్కొన్న తేదీ మరియు 15.00 గం.ల వరకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.

క్ర.సం.: 1. **టెండర్ నం.:** E-24-EAST-BZA-2025, **పని యొక్క పేరు:** SW-I: DLS/BZA: CNG ప్లాంట్ ఏరియా వద్ద 20×16 మీటర్‌లు సైజ్ రెండు అంతస్తుల కొత్త భవన నిర్మాణం. SW-II: BZA-BZA స్టేషన్ వద్ద కోచ్ వాటరింగ్ కొరకు డెలివరీ పైప్‌లైన్‌లు మరియు CAMTECH బూస్టర్ పంప్ కామన్ హెడర్‌లకు మరమ్మతులు **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.2,69,74,197/-, **బయానా:** రూ.2,84,900/-, **ముగింపు తేది:** 11.06.2025.

క్ర.సం.: 2. **టెండర్ నం.:** E-25-EAST-BZA-2025, **పని యొక్క పేరు:** SW-I: DLS/BZA: విజయవాడ డీసెల్ లోకోషెడ్‌లో పని చేసే ప్రాంతం యొక్క అభివృద్ధి పనులు ఉప పనులు: 1) HR బే మరియు CR సెక్షన్స్‌లో కొర్రుగేటెడ్ రూఫ్ షీట్స్‌కు మరమ్మతులు మరియు షెడ్ కంట్రోల్ రూమ్ వద్ద మహిళల రూమ్‌కు మరమ్మతులు. 2) VSKP కొస వైపు ఓపెన్ యార్డ్‌కు కాంక్రీట్ ఫ్లోరింగ్ ఏర్పాటు. 3) DLS BZA యొక్క LR బే HR బే కాంక్రీట్ ఫ్లోరింగ్ ఏర్పాటు 4) సైడ్ గోడలపై టైల్స్ ఏర్పాటుతో కలిపి LR బే నవీకరణ. SW-II: DLS/BZA: విజయవాడ డీసెల్ లోకోషెడ్‌లో అభివృద్ధి పనులు. విషయం: DLS BZAలో వర్షపు నీరు లీకేజ్ టెస్టింగ్ ప్లాంట్-కం-లోకో బాడీ వాషింగ్ మరియు క్లీనింగ్ ప్లాంట్ యొక్క నిర్మాణం, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.3,09,87,272/-, **బయానా:** రూ.3,04,900/-, **ముగింపు యొక్క తేది:** 11.06.2025

క్ర.సం.: 3. **టెండర్ నం.:** E-14-Central-BZA-2025, **పని యొక్క పేరు:** GDR-BZA సెక్షన్. SSE/W/బాపట్ల సెక్షన్‌లో ఓపెన్ కట్ పద్ధతిచే RCC బాక్స్‌లతో ప్రస్తుతం ఉన్న Br. నం.620 UP యొక్క పునర్నిర్మాణం, **పూర్తి చేయు కాలం:** 09 (తొమ్మిది నెలలు), **టెండర్ విలువ:** రూ.2,33,82,439/-, **బయానా:** రూ.2,66,900/-, **ముగింపు యొక్క తేది:** 12.06.2025

క్ర.సం.: 4. **టెండర్ నం.:** E-09-South-BZA-2025, **పని యొక్క పేరు:** విజయవాడ డివిజన్: BZA-GDR సెక్షన్: Sr. DEN/ South/BZA పరిధి యొక్క ADEN/NLR సబ్ డివిజన్‌లో ఇతర సంకీర్ణ ట్రాక్ పనులు మరియు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.2,94,13,655/-, **బయానా:** రూ.2,97,100/-, **ముగింపు యొక్క తేది:** 12.06.2025

క్ర.సం.: 5. **టెండర్ నం.:** E-08-South-BZA-2025, **పని యొక్క పేరు:** విజయవాడ డివిజన్: BZA-GDR సెక్షన్: Sr. DEN/ South/BZA పరిధి యొక్క ADEN/OGL సబ్ డివిజన్‌లో ఇతర సంకీర్ణ ట్రాక్ పనులు మరియు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.4,64,84,627/-, **బయానా:** రూ.3,82,400/-, **ముగింపు యొక్క తేది:** 12.06.2025

క్ర.సం.: 6. **టెండర్ నం.:** E-10-South-BZA-2025, **పని యొక్క పేరు:** SW-I: BZA డివిజన్: ADEN/OGL సబ్-డివిజన్ యొక్క SSE/P.Way/SKM సెక్షన్‌లో సూరారెడ్డి పాలెం వద్ద PQRS డిపో యొక్క ప్రతిపాదిత అభివృద్ధి. SW-II: గూడూరు-విజయవాడ సెక్షన్: Sr. DEN/South/BZA పరిధిలో ట్రాక్ యొక్క కాజుయల్ నవీకరణ కొరకు ట్రాక్ యొక్క ఇతర భాగాలు, ట్రాక్ ఫిట్టింగ్‌ల ఫిక్సింగ్ మరియు ఏర్పాటు. SW-III: గూడూరు-విజయవాడ సెక్షన్: TRR(P)-ADEN/OGL & ADEN/NLR సబ్ డివిజన్‌లలో వివిధ బ్రిడ్జి లోకేషన్‌ల వద్ద 1.345 కిమీ SW-IV: గూడూరు- విజయవాడ సెక్షన్: ADEN/NLR సబ్ డివిజన్ యొక్క NLR & BTTR సెక్షన్‌లు, SSE/P.Way/GDRలో UP లైన్‌పై TFR(A/F)17.066 కిమీ మరియు TTR(TFR)-88 సెట్లు, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.1,49,59,606/-, **బయానా:** రూ.2,24,800/-, **ముగింపు యొక్క తేది:** 12.06.2025

క్ర.సం.: 7. **టెండర్ నం.:** E-15-Central-BZA-2025, **పని యొక్క పేరు:** విజయవాడ డివిజన్: BZA-GDR సెక్షన్: Sr. DEN/ South/BZA పరిధి యొక్క ADEN/NLR సబ్ డివిజన్‌లో ఇతర వివిధ రకాల ట్రాక్ పనులు మరియు ప్రతిపాదిత భద్రతా సంబంధిత ట్రాక్ నిర్వహణ పనులు, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.6,13,04,295/-, **బయానా:** రూ.4,56,500/-, **ముగింపు యొక్క తేది:** 13.06.2025

క్ర.సం.: 8. **టెండర్ నం.:** E-08-Bridges-BZA-2025, **పని యొక్క పేరు:** BZA డివిజన్: BZA-VSKP సెక్షన్: ADEN/BR/N/ BZA పరిధిలో SSE/BR/II/RJY సెక్షన్‌లో Br.No. 248A (రైల్ కం రోడ్ బ్రిడ్జి)పై SS చెకర్డ్ ప్లేట్‌తో, వేరుగా ఉన్న పాదైన లోకేషన్స్ వద్ద MS సైడ్ పాత్ వే యొక్క రిప్లేసింగ్ మరియు గ్యాల్వనైజ్డు MS షీట్‌తో CG టాప్ ఫ్లాంజ్‌ల యొక్క కవరింగ్ మరియు బాటమ్ x-బ్రేసింగ్‌లపై PVC పైప్ కవరింగ్ యొక్క ఏర్పాటు. **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.2,38,91,454/-, **బయానా:** రూ.2,69,500/-, **ముగింపు యొక్క తేది:** 17.06.2025

క్ర.సం.: 9. **టెండర్ నం.:** E-07-Bridges-BZA-2025, **పని యొక్క పేరు:** BZA డివిజన్: GDR-BZA, BZA-KI, BZA-BVRT & GDV-MTM సెక్షన్‌లు - ADEN/BR/ SOUTH/BZA పరిధి 2024-25లో చేయవలసినది దాని క్రింద SSE/BR/II BZA సెక్షన్‌లు మరియు SSE/BR/NLR, SSE/ BR/I/BZA లో హైట్ గాజ్‌లు మరియు ల్యాడర్‌లు, మైన్ రెఫ్యూజ్‌లు మరియు ట్రాలీ కలుపుకొని ఇతర స్ట్రక్చర్‌లు మరియు బ్రిడ్జ్‌ల మెటలైజింగ్ మరియు పెయింటింగ్, **పూర్తి చేయు కాలం:** 12 (పన్నెండు నెలలు), **టెండర్ విలువ:** రూ.1,72,10,258/-, **బయానా:** రూ.2,36,100/-, **ముగింపు యొక్క తేది:** 17.06.2025

ఏ టెండర్‌కు అయినా ఏవైనా మార్పులు/ సవరణ గమనించటానికి టెండర్ ముగింపు యొక్క తేదీ ముందే "www.ireps.gov.in" వెబ్‌సైట్ వీక్షించవలసినదిగా కాగోరు టెండర్‌దారులకు సూచించడమైనది.
డివిజనల్ రైల్వే మేనేజర్ (వర్క్స్) విజయవాడ

## జపాన్‌తో కాదు.. చైనాతో పోటీపడాలి : సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో పేదరికం, నిరుద్యోగాన్ని పెంచిన నరేంద్రమోడీ విఫల ప్రధానిగా ఖ్యాతికెక్కారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ దేశాల్లో నాలుగో స్థానానికి చేరిందని,అందుకు ప్రధాని విధానాలే కారణమంటూ ఎన్డీయే నేతలు ఊదరగొడుతున్నారు. ఇందులో సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ముందువరుసలో ఉన్నారు. 12 కోట్ల జనాభా ఉన్న జపాన్ ఆర్థిక వ్యవస్థ 4.186 ట్రిలియన్ డాలర్లుగా ఉంటే,145 కోట్ల జనాభా ఉన్న మన దేశ ఆర్థిక వ్యవస్థ 4.187 ట్రిలియన్ డాలర్లుగా ఉంది. అంటే జపాన్,భారత్‌లు దాదాపు సమానంగా ఉన్నాయి. జపాన్‌లో తలసరి ఆదాయం 33,950 డాలర్లుగా ఉండగా...భారత్‌లో తలసరి ఆదాయం 2,880 డాలర్లుగా ఉంది. ఇదేనా జపాన్‌తో పోటీపడటం అంటే? అత్యంత ధనికదేశమైన అమెరికాతో పోటీపడలేనప్పుడు కనీసం 140 కోట్ల జనాభా గల చైనాతో నైనా పోటీ పడాలి కదా. దేశానికి 1947లో స్వాతంత్ర్యం రాగా...1948-49లో చైనాలో విప్లవం జయప్రదమైంది. నేడు చైనా ఆర్థిక వ్యవస్థ 19.23 ట్రిలియన్ డాలర్లుగా ఉంది అని ఒక ప్రకటనలో వెల్లడించారు.

## ట్రాన్స్‌కో డైరెక్టర్ (ఫైనాన్స్)గా నిష్టల వెంకట రమణ మూర్తి బాధ్యతలు స్వీకరణ

**విజయవాడ, మే 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్ (ఫైనాన్స్)గా నిష్టల వెంకట రమణ మూర్తి బుధవారం నాడు విజయవాడలోని విద్యుత్ సౌధలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంస్థ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడం తన ప్రధాన ఆశయమని, వ్యూహాత్మక ఆర్థిక సమీక్షలకు ప్రాధాన్యం ఇస్తూ, సంస్థ యొక్క ప్రస్తుత ఆర్థిక స్థితిని విశ్లేషించేందుకు సంబంధిత విభాగాలతో సమగ్ర అధ్యయనాలను ప్రారంభిస్తానని తెలిపారు. కాస్ట్ అకౌంటెంట్ గా విధులు నిర్వహించిన అనుభవంతో డైరెక్టర్ (ఫైనాన్స్) గా సంస్థ అభివృద్ధికి పూర్తి కృషి చేస్తానని, రాష్ట్ర ప్రభుత్వ ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ, ఎపి ట్రాన్స్‌కో నిర్వహణ ఆశయాలను నెరవేర్చేందుకు తన వంతు భాగస్వామ్యాన్ని ఇస్తానని స్పష్టం చేశారు.

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. B/E.EGS/05/2025-26 తేది: 26.05.2025**

PUB/0611

భారత రాష్ట్రపతి తరపున దిగువ సంతకందారులు క్రింది పనులకు క్రింద పేర్కొన్న తేదీ యొక్క 15.00 గం. వరకు ఇ-టెండర్ కోరుతున్నారు.

**టెండర్ ప్రకటన నం.:** B/E.29/I/EGS/09/ 25-26, **తేది:** 26.05.2025, **పని పేరు:** BZA డివిజన్: BZA డివిజన్‌లో IR-NIYANTRAC పోర్టల్ (Ph-II) తో ప్లాట్‌ఫారాలు, వీధి దీపాల సర్క్యూట్స్, లిఫ్టులు & ఎస్కలేటర్‌లు మరియు ఇంటిగ్రేట్ పై లైటింగ్ 30-70 పంప్‌ల యొక్క ఆటోమేషన్ కలిపి పంప్‌లు యొక్క కంట్రోల్స్ మరియు వెబ్ బేస్డ్ మోనిటరింగ్ (IoT) యొక్క ఏర్పాటు, **పూర్తి చేయు కాలం:** 6 నెలలు, **టెండర్ విలువ:** రూ.7,50,91,838.73, **బయానా/బిడ్ సెక్యూరిటీ:** రూ.5,25,500/-, **టెండర్ డాక్యుమెంట్ ధర:** నిల్, **ముగింపు యొక్క తేది:** 18.06.2025

ఏ టెండర్‌కు అయినా ఏవైనా మార్పులు/ సవరణ గమనించటానికి టెండర్ ముగింపు యొక్క తేదీ ముందే "www.ireps.gov.in" వెబ్‌సైట్ వీక్షించవలసినదిగా కాగోరు టెండర్‌దారులకు సూచించడమైనది.

A0756 డివిజనల్ రైల్వే మేనేజర్ (ఎలక్ట్రికల్స్) విజయవాడ

తదుపరి టెండరు నిబంధనలు/వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు www.ireps.gov.in లేదా http://www.scr.indianrailways.gov.in వద్ద చూడవచ్చును.

వార్త

ఒక విషయాన్ని గురించి తెలిసినా, తెలియకపోయినా ఫ్రెంచి పౌరుడు ఎప్పుడూ మాట్లాడుతూనే ఉంటాడు, ఆంగ్లేయుడు తనకు తెలియని విషయాన్ని గురించి మౌనం వహించడమే మంచిదని భావిస్తాడు.

- శామ్యూల్ జాన్సన్

# ఆత్మహత్యలే పరిష్కారమా!?

పరీక్షల్లో తప్పామని, అనుకున్న మార్కులు రాలేదని, సాటి వారికన్నా వెనుకపడ్డామని, అనుకున్న స్థాయిలో లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని భావించిన వారంతా ఎంతో కొంత కుంగుబాటుకు గురయ్యామని భావించడం సహజం. అలా అని తనువుచాలిస్తే, వారు కన్నవాళ్లకు కడుపుకోతే మిగిలేది. ఆ మాత్రం ఇంగిత జ్ఞానం లేకుండా ఈ కాలపు పిల్లల్లో కొంతమంది ఒత్తిడి తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడడం దురదృష్టకరం. లక్ష్యాన్ని సాధించలేకపోవడం తప్పేమీ కాదు. అది మరో మంచి ప్రయత్నానికి శుభ ప్రారంభం అనుకోవాలి తప్ప, అదే తనజీవితానికి చివరిరోజుగా భావించి ఆవేశంలో ఆత్మహత్యలకు పూనుకోవడం అవివేకమే అవుతుంది. అంతేతప్ప ఏడుస్తూ కూర్చుంటేనో, ఉసురుతీసుకుంటేనో సమస్యకుపరిష్కారంకాదు. ఇలాంటి ఆలోచనలు ఓ నిండుప్రాణాన్ని కోల్పోతాం. తనపై ఆశలు పెట్టుకున్న అమ్మా నాన్నలకు కడుపుకోత మిగిల్చిన వైనం వ్యక్తిగత చరిత్రలో ఉండిపోతుంది. ఇప్పుడదే జరిగింది రాజస్థాన్‌లోని కోటలో జరిగిన ఆత్మహత్యలన్నీ ఈకోవకు చెందినవారని తేలింది. దీనికంతకూ కారణం విద్యాసంస్థ లేనని చెప్పలేం. కానీ జరిగింది విషాదమే. ఇలాంటివి విన్నప్పుడు అయ్యో! అనకుండా ఉండలేం. గతంలో నుండి తరచూ ఇలాంటి ఉదంతాలు వింటూనే ఉన్నాం. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఇద్దరు, రాజస్థాన్‌లోని కోటలో ఇద్దరు, తాజాగా కోటలో విద్యార్థుల వరుస ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ హత్యల పరంపర ఉన్నత న్యాయ ధర్మాసనానికి ఆగ్రహం కూడా తెప్పించింది. దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు తీవ్ర ఆందోళన కలిగించే రీతిలోనే వున్నాయి. రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట అంటేనే దేశంలో అతి ప్రధానమైన కోచింగ్ రాజధానిగా ప్రసిద్ధికెక్కింది. అత్యంత ప్రతిష్మాకర ఐఐటీ, ఎయిమ్స్, ఇంజినీరింగ్, వైద్య ప్రవేశ కోర్సుల కోచింగ్‌కు పెట్టిందిపేరు. కోటలో 248 కోచింగ్ సెంటర్లు ఉంటాయి. రోజుకు 10గంటలకు పైగా వివిధ తరగతులుంటాయి. ఇలా ఒత్తిడి కలిగించి ఉండచ్చు. మే 23న కోటలోనే విద్యార్థులు ఎందుకు బలవన్మరణానికి పాల్పడుతున్నారో ప్రభుత్వం తెలుసుకోకపోవడం, పోలీసులు కనీసం ప్రాథమిక సమాచార నివేదికను కూడా నమోదు చేయకపోవడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా మందలించింది. ఆ తర్వాత కూడా ఆత్మహత్యలు ఆగలేదు. 2023లో ఇదే కోట పట్టణంలో 23మంది కోచింగ్‌కి వచ్చిన విద్యార్థులు చనిపోయారు. అధికారిక సమాచారం తెలిసేవరకు మిలియన్ డాలర్ల ప్రశ్నే. కానీ భవిషత్తు కోసం ర్యాంకుల కోసం కోచింగ్‌కి వచ్చే విద్యార్థుల మనోభావాలు తెలుసుకుంటే తప్ప, ఏమీ చెప్పలేం. అయితే ఇక్కడ కోచింగ్ తీసుకునేవారికి అత్యధిక మార్కులు వస్తాయని నమ్మకం. అందుకే కోట అంటేనే అత్యున్నత కోచింగ్ కేంద్రాలుగా భాసిల్లుతున్నాయి. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో ప్రకారం విద్యార్థులఆత్మహత్యలు 2022లో 13వేల కంటే ఎక్కువ నమోదయ్యాయి. పరిస్థితి చూస్తే ఆందోళన కలిగించే విషయమే. దేశంలో ప్రతిరోజూ సుమారు 35 మంది విద్యార్థుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. అంటే ప్రతి 42 నిమిషాలకు ఒక ఆత్మహత్య నమోదవుతోంది. 2021లో 13,089 మంది విద్యార్థుల ఆత్మహత్యలు, 2022లో 13,044కి స్వల్పంగా తగ్గినప్పటికీ, మొత్తం ఆత్మహత్యల రేటు పెరిగినట్లులెక్క. విద్యార్థుల ఆత్మహత్యలకు కారణాలను తరచి చూస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల నుండి అధిక అంచనాలు వారిలో అధిక ఒత్తిడికి గురిచేస్తాయి. పరీక్షలలో బాగారాణించాలనే ఒత్తిడికి దారి తీస్తాయి. ఉన్నతవిద్య అధికఖర్చు విద్యార్థుల ఆత్మహత్య లకు దారిచేస్తాయి. కుటుంబవిభేదాలు, సామాజికమద్దతు లేని సందర్భాలలో కుంగుబాటుకు లోనవుతారు. ఇలాంటివి మహారాష్ట్ర, తమిళనాడు, మధ్యప్రదేశ్‌లలో ఎక్కువ. ముఖ్యంగా రాజస్థాన్ కోటలో నీట్ పరీక్షల కోచింగ్‌కు వెళుతున్న విద్యార్థులు పిట్టల్లా రాలుతున్నారు. తాజాగా కాశ్మీర్కు చెందిన ఓ అమ్మాయి బలవన్మరణం చెందింది. గతంలో ఐఐటి వల్ల వరుసగా ఆత్మహత్యలు కలవర పెట్టేవి. ఈసంవత్సరం కోటాలో జరిగిన 14 ఆత్మహత్య లకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటోందని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. ఈ విషయాన్ని తేలికగా తీసుకోకూడదని, తీవ్రంగా పరిగణించాలని కూడా చెప్పింది. వాటిని ఉపయోగించడం వల్ల ఫ్యాన్ సూసైడ్ మారణాలను అరికట్టవచ్చని తెలిపింది. కానీ ఈ విధానాన్ని అక్కడి వారు పాటించక పోవడం కూడా వారి మరణాలకు మరింత అవకాశాలు పెరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారా లేక మరేదైన కారణం ఉందా అన్నది అంతు చిక్కడం లేదు. ఇప్పటి విద్యార్థులకు పరీక్షలు వాటి ఫలితాలు జీవన్మరణ సమస్యలుగా మారాయి. నూటికి నూరుశాతం మార్కులు, అత్యుత్తమ ర్యాంకులు కొలబద్దలుగా నిలిచాయి. వెలుగు చూడనివి ఇంకొన్ని ఉండవచ్చు. పోటీ ప్రపంచంలో విద్యార్థుల చదువులు చూస్తే అది వారి పట్ల మరణశాసన మోతోంది. విద్యార్థులలో ఆత్మస్థైర్యం పెంచేలా బోధనలు సాగాలి. ర్యాంకులు రాకుంటే జీవితం లేదన్న భావన నుంచి బయటపడే యాలి. ఇలాంటి సందర్భాలలో విద్యార్థులకు నిరంతర మానసిక విద్యాబోధన కూడా అవసరం. తరచూ వారికి కౌన్సిలింగ్ ఇప్పించే విధానాన్ని ప్రభుత్వ పరంగా ప్రవేశపెట్టడం వలన సత్ఫలితాలు ఉంటాయి.

ప్రవర్తన చెట్టు వంటిది కాగా, ఖ్యాతి నీడ లాంటిది. నీడ మన ఊహ అయితే చెట్టు యదార్థమైనది.



అబ్రహం లింకన్

పంచదార పేరు చెప్పినంత మాత్రాన నాలుకకు దాని రుచి తగలదు. కనుక దైవానుభవం లేకుండానే నానా ప్రసంగాలు చేయకూడదు.



తుకారాం

## ప్రజావాక్కు



### తారా స్థాయికి చేరుతున్న అవినీతి

తెలంగాణరాష్ట్రంలో అవినీతి తారాస్థాయికిచేరింది తమకు వచ్చే వేతనంతో సరిపెట్టుకోకుండా లక్షలు కోట్లకు పడగలెత్తి ధనవంతులు కావాలనే ఉద్ధేశ్యంతో లంచాలకు మరుగుతున్నారు ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ప్రభుత్వ ఉద్యోగులు అవినీతికి పాల్పడుతూ ఏసీబీకి చిక్కడం చర్చనీయాంశంగా మారుతుంది తాజాగా ఒకేరోజు ముగ్గురు అధికారులు ఎసిబికి చిక్కడం అందర్నీ షాక్ గురి చేసింది సికింద్రాబాద్ జోనల్ టౌన్ ప్లానింగ్ ఏసిపి కామారెడ్డిలో అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెద్ద శంకరంపేట ఇంచార్జి ఎంపీడీవో ముగ్గురు ఏసీబీకి చిక్కడం ఏవిధంగా అవినీతి ఉందో తెలుస్తుంది ఇప్పటివరకు గత ఈ యేదాది లో సుమారు 1000మంది అధికారులు ఏసీబీకి చిక్కారు లంచం లేనిదే కార్యాలయాల్లో ఫైలు కదలలేని పరిస్థితి ఉంది ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసిన లంచగొండి అధికారుల ప్రవర్తనలో మార్పడం రావడం లేదు ఏసీబీ అధికారులు మరిన్ని దాడులు చేసి లంచగొండి అధికార్ల భరతం పట్టాలి వారిని సర్వీస్ నుంచి శాశ్వతంగా తొలగించాలి ప్రజలలో అవినీతి నిరోధక శాఖ చేస్తున్న కార్యక్రమాల మీద అవగాహన కల్పించాలి ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్స్ గ్రామాల వారిగా గోడల మీద రాయించాలి

- కామిడి సతీష్ రెడ్డి జడలపేట

### తీర్థయాత్రల్లో జాగ్రత్తలు

మనదేశంలో నదులు, చెరువులు, జలపాతాలు, సముద్రాల వద్ద అనేక మంది నీట మునిగి మరణిస్తున్నారు. ఇందులో పిన్నలు, పెద్దలు, వృద్ధులు అందరూ ఉంటున్నారు. తగు జాగ్రత్తలు పాటించకపోవటం వల్ల ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. ఇవి నివారించతగిన మరణాలు. ఈత రాకుండా లోతైననీటిలోకి దిగటం అతి ప్రమాదకరం. అన్నీ తెలిసి కూడా కొందరు నీటిలోకి దిగి సాహసాలకు ఒడిగడుతుంటారు. సరదాకోసం చేసేపని వారి తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు క్షోభను మిగులు స్తున్నాయి. ప్రభుత్వాలు ఇటువంటి సంఘటనల పట్ల ప్రజలలో అవగాహన తేవాలి. నీరుఉండే అన్ని పర్యాటకప్రదేశాలు, పుణ్యతీర్థాలవద్ద నిరంతరం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మైకులు, హెచ్చరికలు తెలిపే ఆటోమేటిక్ ప్రకటనల వ్యవస్థను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. -కప్పగంతు వెంకట రమణమూర్తి

### ఉపాధ్యాయ బదిలీల్లో సమస్యలను పరిష్కరించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ బదిలీ ప్రక్రియలో తీసుకున్న నిర్ణయాల వలన కొంత మంది ఉపాధ్యాయులు నష్టపోతున్నారు. కావున వాటిని సరిచేసి అమలు చేయాలలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. ప్రస్తుత స్టేషన్లో పనిచేసిన కాలానికి 5 లేదా 8 సంవత్సరాల గరిష్ట పరిమితి ప్రభుత్వం విధించింది. గరిష్ట పరిమితి లేకుండా పనిచేసిన పూర్తి కాలానికి స్టేషన్ పాయింట్లు కేటాయించాలని ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఒక డిఎస్సి ద్వారా ఎస్జిటి తత్సమాన పోస్టుకు ఎంపికై తరువాత మరో డిఎస్సి ద్వారా స్కూల్ అసిస్టెంట్‌గా ఎంపికైన ఉపాధ్యాయులకు ఎస్జీటీ తత్సమాన సర్వీసును సర్వీసు పాయింట్లకు లెక్కించడం లేదు. అటువంటి ఉపాధ్యాయులకు ఎస్జీటీసర్వీసుకు కూడా పాయింట్లు కేటాయించాలి. 8సంవత్సరాలు పూర్తి కాకపోయినా 8 అకడమిక్ సంవత్సరాల పూర్తి పేరుతో తప్పనిసరి బదిలీ చేస్తున్నందున వారికి 8 సంవత్సరాల పూర్తి స్టేషన్ పాయింట్లు కేటాయించాలి.

-వాసిలి సురేష్ నెల్లూరు జిల్లా

### కరోనాపై అసత్యపు ప్రచారాలు

ఈ మధ్యకాలంలో కొంత మంది సోషల్ మీడియా వేదికగా కరోనా వైరస్ గురించి తప్పుదారి పట్టించే అసత్యపు ప్రచారాలు జరుపుతుండటం గమనార్హం. కరోనా మళ్లీ వచ్చేస్తోంది, పాత లాక్‌డౌన్ రోజులు తిరిగివస్తాయి అంటూ భయాందోళనలు కలిగించే రీతిలో వార్తలు వ్యాపిస్తున్నాయి. జేఎన్1 వంటివారి వేరియంట్ల పేరుతో ప్రజల్లో గందరగోళం సృష్టించే విధంగా ప్రచారం చేయడం అత్యంత బాధాకరం. కరోనావ్యాప్తి పూర్తిగా తగ్గిన ఈ సమయంలో ఇటువంటి ప్రచారాలు సమాజానికి మానసిక ఒత్తిడి మాత్రమే కలిగిస్తాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం కొత్త వేరియంట్లు ఉండవచ్చునుగానీ, అవి తీవ్రంగా ప్రభావితం చేయవని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. అయినప్పటికీ, మెడికల్ మాఫియా, వ్యాపార ప్రయోజనాల కోసం కొందరు అపోహలు సృష్టిస్తున్నారు. ప్రజలు అధికారిక వేదికల నుండి వచ్చిన సమాచారం మాత్రమే నమ్మాలి. ఆరోగ్య శాఖ, డబ్ల్యూహెచ్ఓ వంటి సంస్థల మార్గదర్శకాలను అనుసరించడం మంచిది. అటువంటి అసత్యపు ప్రచారాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. అసత్యపు ప్రచారాలను అడ్డుకునేందుకు మీడియా, స్వచ్ఛంద సంస్థలు, తమ పాత్రను బాధ్యతాయుతంగా నిర్వహించాలి.

-సి. హెచ్. ప్రతాప్.

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

**ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థల్లో 30.507 లక్షల కోట్ల డాలర్లతో అమెరికా ప్రథమ స్థానంలో ఉన్నది. 19.231 లక్షల కోట్ల డాలర్లతో 2వ స్థానంలో చైనా, 4.744 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీ, 4.187 లక్షల కోట్ల డాలర్లతో 4వ స్థానంలో భారత్, 4.186 లక్షల కోట్ల డాలర్లతో 5వ స్థానంలో జపాన్, 3.839 లక్షల కోట్లతో యూకె 6వ స్థానం, 3.211 లక్షల కోట్ల డాలర్లతో 7వ స్థానంలో ఫ్రాన్స్, 2.422 లక్షల కోట్లతో 8వ స్థానంలో ఇటలీ, 2.225 లక్షల కోట్లతో 9వ స్థానంలో కెనడా, 2.125 లక్షల కోట్ల డాలర్లతో 10వ స్థానంలో బ్రెజిల్ దేశాలు నిలిచాయి. 2025లో ప్రపంచ అభివృద్ధి రేటు 2.8 శాతం ఉండగా, 2026లో 3 శాతానికి చేరవచ్చని తెలుస్తున్నది.**

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రపంచ దేశాల్లో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగిందని నీతి ఆయోగ్ సిఇఒ బి వి ఆర్ సుబ్రహ్మణ్యం ప్రకటించడం భారతీయులకు ఒక మహాద్భుత కానుకగా నిలుస్తున్నది. నిన్నటి వరకు మొదటి స్థానంలో అమెరికా, 2వ స్థానంలో చైనా, 3వ స్థానంలో జర్మనీ, 4వ స్థానంలో జపాన్, 5వ స్థానంలో భారత్ నిలిచాయని, నేడు 4వ స్థానంలో ఉన్న జపాన్‌ను వెనక్కి నెట్టి 4వ స్థానానికి భారత్ చేరడం జరిగిందని ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనమిక్ అవుట్‌లుక్ నివేదిక ఆధారంగా నీతి ఆయోగ్ బాధ్యులు ప్రకటించడం హర్షదాయకం. రానున్న 2.5 నుంచి 3.0 యేండ్లల్లో, అనగా 2028 నాటికి, జర్మనీని కూడా వెనక్కి నెట్టి 5.5 లక్షల కోట్ల వ్యవస్థను నమోదు చేసుకొని 3వ స్థానానికి భారత్ ఎదగడం జరుగుతుందని అంచనా వేస్తున్నారు. 2025లో జర్మనీ వృద్ధి రేటు జీరో ఉందని, 2026లో 0.9 శాతం మాత్రమే పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. 2025 ఏప్రిల్‌లో భారత జిడిపీ 4.19 లక్షల కోట్ల యూఎస్ డాలర్లకు చేరుతూ జపాన్‌ను దాటడం (4.187లక్షల కోట్ల యూఎస్ డాలర్లు) జరిగిందని ప్రకటించారు. భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత వేగంగా (6 శాతం అభివృద్ధి రేటుతో) పెరుగుదలను నమోదు చేస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

**భారత తలసరి వార్షిక ఆదాయం:**

ఐఎంఎఫ్ వివరాల ప్రకారం భారత తలసరి ఆదాయం 2013-14లో 1,438 యూఎస్ డాలర్లు ఉండగా 2025లో రెట్టింపు పెరిగి 2,880 డాలర్లకు చేరడం జరిగిందని స్పష్టం అవుతున్నది. ప్రైవేట్ వినియోగం, గ్రామీణాభివృద్ధి ఆధారంగా 2025-26లో భారత ఆర్థిక వ్యవస్థ 6.2శాతం వృద్ధి రేటును నమోదు చేయవచ్చని అంచనా వేస్తున్నారు. ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం పౌరుల తలసరి వార్షిక ఆదాయం 14,005 డాలర్లు ఉండాలని, భారత్‌లో కూడా తలసరి వార్షిక ఆదాయం ఆ స్థాయికి చేరి భారత్ కూడా అభివృద్ధి చెందిన దేశాల జాబితాలోకి చేరుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆయోగ్ వికసిత్ రాజ్య ఫర్ వికసిత్ భారత్ 2047 నివేదిక ఆధారంగా 2047 నాటికి భారత్ ఆర్థిక వ్యవస్థ 30లక్షల కోట్ల డాలర్లకు చేరి వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను అధిగమిస్తుందని



వివరిస్తున్నారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను సుసాధ్యం మ్యాక్రోఎకనమిక్ గోల్స్, పౌరుల సాధికారత పెంచడం, సుస్థిర ఆర్థికాభివృద్ధికి చేయూత, టెక్నాలజీ ఇన్నొవేషన్ లీడర్‌షిప్, గ్లోబల్ లీడర్, విశ్వ బంధు, న్యాయపరమైన భద్రత/పాలన అందించడం లాంటివి దోహదపడతాయని అంచనా వేస్తున్నారు. ప్రపంచ దేశాల ఆర్థికవ్యవస్థల్లో 30.507 లక్షల కోట్ల డాలర్లతో అమెరికా ప్రథమ స్థానంలో ఉన్నది. 19.231 లక్షల కోట్ల డాలర్లతో 2వ స్థానంలో చైనా, 4.744 లక్షల కోట్ల డాలర్లతో జర్మనీ, 4.187 లక్షల కోట్ల డాలర్లతో 4వ స్థానంలో భారత్, 4.186 లక్షల కోట్ల డాలర్లతో 5వ స్థానంలో జపాన్, 3.839 లక్షల కోట్లతో యూకె 6వ స్థానం, 3.211లక్షల కోట్ల డాలర్లతో 7వ స్థానంలో ఫ్రాన్స్, 2.422 లక్షల కోట్లతో 8వ స్థానంలో ఇటలీ, 2.225 లక్షల కోట్లతో 9వ స్థానంలో కెనడా, 2.125లక్షల కోట్ల డాలర్లతో 10వ స్థానంలో బ్రెజిల్ దేశాలు నిలిచాయి. 2025లో ప్రపంచ అభివృద్ధి రేటు 2.8శాతం ఉండగా, 2026లో 3 శాతానికి చేరవచ్చని తెలుస్తున్నది. ఇతరదేశాలతో పోల్చితే భారత ఆర్థిక వ్యవస్థ గణనీయంగా పెరగడానికికారణాలుగా దేశీయ వినియోగం పెరగడం, ప్రభుత్వాల నిరంతర నిధులవిడుదల, సుస్థిరమైనవిదేశీ వాతావరణం, ద్రవ్యోల్బణం అదుపులో ఉండడం, ఉద్యోగకల్పనకు ప్రాధాన్యం ఇవ్వడం, పెట్టుబడులఆకర్షణ, పిఎం గతిశక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్, ఉత్పత్తి ఆధార ప్రోత్సాహాలు ఇవ్వడం లాంటి అంశాలు ప్రధానంగా దోహదపడుతున్నాయి. 2047 నాటికి యువభారతం అభివృద్ధి చెందిన దేశంగా నిలవడానికి మనదైన ప్రత్యేక నైపుణ్యత కలిగినయువశక్తిని సక్రమంగా వినియోగించుకోవాలి. 2028 కన్న ముందుగానే భారత్ 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా నిలవాలని కోరుకుందాం, మనలో ప్రతి ఒక్కరం దానిని సుసాధ్యం చేయడానికి కృషి చేద్దాం. ●

# ఆకలి కేకలు పరిష్కరించలేమా ?

డి జె మోహన రావు

ఆకలి అనేది సమాజానికి పట్టిన ఒక శాపం. నాగరికత పురోగమిస్తున్నప్పటికీ ఆకలితో అలటిస్తున్న వారి సంఖ్య తగ్గడం లేదు. ఇది కేవలం కడుపు నింపే సమస్య కాదు. శారీరక, మానసిక సామాజిక జీవనాన్ని అతలాకుతలం చేసే అగ్నికీల. ఇది మానవాళి పురోగతికి అద్దంపట్టే చేదు నిజం. ప్రపంచంలో ఆహారం పుష్కలంగా ఉన్నప్పటికీ, అదిఅందరికి చేరడం లేదు. యుద్ధాలు వాతావరణ విపత్తులు, ఆర్థిక మాంద్యాలు, లోతుగా పాతుకుపోయిన అసమానతలు ఆ ప్రధాన కారణాలు. 2004 గ్లోబల్ రిపోర్ట్ ఆన్ ఫుడ్ క్రైసిస్ ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 78.3 కోట్ల మంది ఆకలితో పోరాడుతున్నారు. 2023లో 28.2 కోట్ల మంది తీవ్రమైన ఆహార కొరతను ఎదుర్కొన్నారు. ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ అంచనా ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా దాదాపు 42శాతం మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారాన్ని కొనుగోలు చేయలేకపోతున్నారు. ఇది మానవాళి సిగ్గుతో తలదించుకోవాల్సిన విషయం. అపారమైన వ్యవసాయ సంపద ఉన్న మన భారతదేశంలో ఆకలి పోషకాహార లోపం తీవ్ర సమస్యలు. గ్లోబల్ హంగర్ ఇండెక్స్, నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 5 గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. మన దేశంలో సుమారు 16శాతం మంది పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఐదేళ్లలోపుపిల్లలలో 35.5శాతం మంది వయస్సుకి తగ్గ ఎత్తు లేరు. 19.3శాతం మంది ఎత్తుకి తగ్గ బరువు లేరు, మరియు 32.1శాతం మంది తక్కువ బరువుతో ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆహార ఉత్పత్తి దారులలో ఒకటిగా ఉన్న మన దేశంలో ఈ పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. మహిళల విషయానికొస్తే ప్రపంచవ్యాప్తంగా కోటి మందికి పైగా మహిళలు, కౌమార బాలికలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. ఈ సంఖ్యలో మనదేశం నుంచి గణనీయమైన వాటా ఉంది. ఐదేళ్లలోపు పిల్లలలో సంభ వించే మరణాలలో దాదాపు 45శాతం పోషకాహార లోపు వల్లనే సంభవిస్తున్నాయని అంచనా. ఆకలికి ఆజ్యం పోసే కారణాలు ఆకలి సమస్యకు మూలాలు బహుముఖంగా ఉన్నాయి. వాతావరణమార్పులు, అస్తవ్యస్థమైన వర్ష పాతం, కరువులు, వరదలు, వడగాల్పులు వంటి రూపాల్లో ఆహార ఉత్పత్తిని నిరంతరం బెదిరిస్తున్నాయి. అతివృష్టి, అనావృష్టి రెండూ పంటలను నాశనం చేస్తున్నాయి. దీనికి తోడు, ఆర్థిక అసమానతలు, ద్రవ్యోల్బణం వలనపండ్లు, కూరగాయలు, పాలఉత్పత్తులు, ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలు చాలా ఖరీదుగా మారి పేదలకు అందుబాటులో ఉండడం లేదు. ఈ ఆహార భద్రత లేమీ పేదరికాన్ని మరింత పెంచుతుం. పిల్లలను బడికి దూరం చేస్తుంది. పెద్దల పని సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. సామాజికంగా, పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు చదువులో వెనుకబడి జీవితాంతం తక్కువ సంపాదనతో జీవిస్తారు.



పెద్దలు అలసటతో ఏకాగ్రత లోపంతో బాధపడతారు. ఆకలి సమాజాలను రాజకీయ అస్థిరతకు, ఘర్షణలకు మరింత గురి చేస్తుంది. కడుపు నిండా తినే హక్కు ప్రతి మనిషికి ఉంది. ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన. ఆహార ప్రాథమిక మానవ హక్కుగా గుర్తిస్తుంది. కేవలం కడుపు నింపడం కాదు, ఆ కడుపు నింపే వ్యవస్థలకు ప్రాణం పోయాల్సిన సమయమిది. వ్యవస్థాగత మార్పులు ఆకలిసమస్యలకు తట్టుకుని, మళ్ళీ నిలబడేశక్తిని, బలాన్నికలిగించే వ్యవస్థలను తయారు చేయాలి. స్థితిస్థాపక ఆహార సరఫరా గొలుసులను నిర్మించడం, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, వ్యవస్థాగత అసమానతలను పరిష్కరించడం ఇవన్నీ ఇందులో భాగం. వాతావరణ మార్పుల సుడిగుండంలో చిక్కుకుపోయి, ప్రతిరోజు బతుకు కోసం పోరాడుతున్న చిన్న రైతులకు ముఖ్యంగా మహిళలకు అండగా నిలబడాలి. స్థానిక ఆహార వ్యవస్థలకు వారే వెన్నెముక. వారికి వాతావరణ మార్పులను తట్టుకునే వ్యవసాయ పద్ధతులు, అప్పులు, సాంకేతికత మార్కెట్ అనుసంధానం మరింత సురక్షితమైన, సమానమైన ఆహార పంపిణీకి బాటలు వేస్తుంది. మహిళారైతులకు వనరులకు సమానప్రాప్యత ఉన్నప్పుడు, వ్యవసాయ ఉత్పత్తి 30శాతం వరకు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ప్రభుత్వ పథకాలు సమర్థ వంతమైన అమలు కీలక పాత్ర పోషిస్తాయి. మన భారతదేశం ఈసమస్యకు స్పందించే తీరులో స్వల్పకాలిక ఉపశమనం, దీర్ఘకాలిక వ్యవస్థాగత మార్పు రెండూ ఉండాలి. పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్, మధ్యాహ్న భోజన పథకం ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్మెంట్ సర్వీసెస్ వంటి పథకాలు కొంత వరకు ఫలితాలనిచ్చినా, వాటి అమలులో లోపాలు, లీకేజీలు ఇంకా అందరికి అందకపోవడం వంటి సమస్యలు ఉన్నాయి. పోషకాహార సున్నితమైన వ్యవసాయాన్ని ప్రోత్స హించడం, ఆహార వైవిధ్యాన్ని పెంచడం తక్షణ అవసరం. మూరుమూల గిరిజన ప్రాంతాలలో ఇనుము, ప్రొటీన్, సూక్ష్మపోషకాలు అధికంగా ఉండే ఆహారాలు లభించేలా చూసుకోవడం చాలా కీలకం. కేవలం ప్రభుత్వ విధానాలు మాత్రమే కాకుండా, ప్రైవేట్ రంగం కూడా ఆహార నష్టాన్ని వ్యర్థాలను తగ్గించడంలో, స్థానిక రైతులకు మద్దతు ఇవ్వడంలో పౌష్టికాహారాన్ని అందించే ఉత్పత్తులలో పెట్టుబడి పెట్టడంలో భాగస్వామ్యం వహించాలి. కరువుని తట్టుకునే, తక్కువ నీటితో పండే పంటల విత్తనాలను రైతులకు అందివ్వాలి. తక్కువ వీటిని వాడే డ్రిప్ ఇరిగేషన్ వంటి నూతన వ్యవసాయ పద్ధతులను ప్రవేశపెట్టాలి. పంటలు నష్టపోయి నా వారికి కొంత డబ్బు వచ్చేలా ఇప్పటి కంటే ఇంకా ఎక్కువ బీమాపథకాలు ఏర్పాటు చేయాలి. పండిన పంటను సరైన ధరకి అమ్ముకోవడానికి మార్కెట్లకు అనుసంధానం కల్పించాలి. చివరిగా, మన దేశంలో చాలా ఆహారం పండుతున్నా అది పేదలందరికీ సరిగా చేరడం లేదు. మధ్యలో వృథా అవుతోంది. లేదా దళారుల చేతుల్లోకి వెళ్లుతోంది. ఆహారం అందరికీ చేరేలా ఒక బలమైన వ్యవస్థ నిర్మించాలి. ఆకలి లేని రేపటి కోసం మనవంతు కృషి పేదరికం ఆకలికి దారితీసి, అది తిరిగి పేదరికాన్ని పెంచే ఈ ఆకలి చక్రాన్ని బద్దలుకొట్టాలి. ఆకలిని కేవలం ఆహార సమస్యగా కాకుండా సామాజిక, ఆర్థిక, పర్యావరణ న్యాయ సమస్యగా గుర్తించాల్సిన సమయం ఇది. మనం ప్రజలలో, ముఖ్యంగా అట్ట డుగు వర్గాల వారిలో పెట్టుబడి పెట్టాలి. ఇంకా ఉత్పాదక మైనవి మాత్రమే కాకుండా, అందరినీ కలుపుకు పోయే, సమానమైన, స్థిరమైన ఆహార వ్యవస్థలను నిర్మించాలి. ఏ బిడ్డ ఆకలితో ఉండకూడదు. ఏ తల్లి బలహీనంతో బిడ్డను కనకుండా ఏ రైతు ఒంటరిగా పోరాడకుండా చూసేందుకు మనం కట్టుబడి ఉందాం. ఎక్కడ ఆకలి ఉన్నా, అది మానవాళికి ముప్పు అని గుర్తుంచుకుందాం. మనచుట్టూ ఉన్న ఆకలి కేకలను విందాం, మనవంతు సాయం చేద్దాం. రేపటి తరం ఆకలి లేని సమాజంలో జీవించేలా మనవంతు కృషి చేద్దాం! ఈ మహత్తర కార్యంలో మనమంతా భాగమవుదాం. ●

# దివ్యాంగుల 'స్థానిక' సంక్షేమం అవసరం!

తరిగోపుల నారాయణస్వామి

భారత రాజ్యాంగం అందరికీ సమానత్వ హక్కును కల్పించినప్పటికీ, దివ్యాంగుల పట్ల సమాజం ఇంకా సంపూర్ణంగా ఆ మార్గంలో ప్రయాణించలేక పోతోంది. చట్టాలు ఉన్నప్పటికీ అవి ఆచరణలోకి రావడం చాలా ఆలస్యం అవుతోంది. కేంద్ర ప్రభుత్వం 2016లో దివ్యాంగుల హక్కుల చట్టం (The Rights of Persons with Disabilities Act, 2016)ను ప్రవేశపెట్టి, దివ్యాంగుల సమస్యలను చట్టపరంగా గుర్తించి, వారికి జీవితమంతా అవసరమైన భద్రత, హక్కులు కల్పించాలని సంకల్పించింది. ఈ చట్టం ప్రకారం దివ్యాంగుల శ్రేణులు 7 నుండి 21కి పెంచబడ్డాయి. శారీరక, మానసిక, వాక్య, ఆడిటరీ, విజువల్, బౌద్ధిక పరిమితులన్నీ ఇందులో కవర్ చేస్తూ సమగ్రతకు ప్రాధాన్యంఇచ్చారు. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల్లో 4 రిజర్వేషన్, విద్యాసంస్థలలో 5 రిజర్వేషన్ కల్పించబడింది. కానీ ఈ రిజర్వేషన్లు అన్ని రాష్ట్రాల్లో సమంగా అమలవుతున్నాయా అన్నది అనుమానాస్పదం. విద్యారంగంలో దివ్యాంగుల ప్రవేశానికి ప్రత్యేక నిబంధనలు ఉన్నా, కొన్ని విశ్వవిద్యాలయాలు ఇంకా ఈ హక్కుల అమలులో వెనుకబడ్డాయి. ప్రత్యేక హాజరు మినహాయింపులు, స్కాలర్‌షిప్‌లు, సహాయక ఉపకరణాల కొరత స్పష్టంగా కనిపిస్తుంది. ఉపాధ్యాయుల నియామకాల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ ఉన్నా, జాబితాలో పేర్లు ఉంటూ కూడా నియామకాలు జరగకపోవడం, "ఫిట్‌నెస్" అనే పేరుతో నిరాకరణలు జరగడం ఒకప్రధాన సమస్యగాఉంది. ఉద్యోగ నియామకాల విషయంలో, కొన్ని రాష్ట్రాల్లో దివ్యాంగుల కోటా ఖచ్చితంగా పాటించబడుతున్నా, మరికొన్ని రాష్ట్రాల్లో సమాచారం లోపం, అభ్యర్థుల శిక్షణలో వ్యత్యాసం, వ్యవస్థా లోపాలు వల్ల వారిని విస్మరిస్తున్నారు. బదిలీల విషయంలో, తెలంగాణ, తమిళనాడు వంటి రాష్ట్రాలు దివ్యాంగులకు స్థానికంగా ఉద్యోగం కొనసాగించే అవకాశాలు కల్పిస్తున్నా, ఆంధ్రప్రదేశ్ అలాగే ఉత్తరాది రాష్ట్రాల్లో ఇంకా నిబంధనల పటిష్టత కనిపించదు. దివ్యాంగులకు ఉద్యోగంలో బదిలీ సమయంలో కుటుంబ పరిస్థితులు, ఆరోగ్య అంశాలను పరిగణనలోకి తీసుకోవడం చట్టబద్ధమైనఅవసరం. కానీ ప్రస్తుతానికి ఇది అధికారులు ఇష్టానుసారంగా నిర్ణయించు



కుంటున్నారు. ఆరోగ్యరంగంలో దివ్యాంగుల అవసరాలను తీర్చేందుకు ప్రత్యేక కేంద్రాలు అవసరం. కానీ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సదుపాయాలు, వైద్యుల అవగాహన లోపించడం వల్ల వారు అనారోగ్యంతో నిర్లక్ష్యగా జీవిస్తున్నారు. ఆస్తులరక్షణ విషయంలో దివ్యాంగుల పట్ల అసహనం, దుర్వినియోగం కనిపిస్తోంది. కొందరు వారిని మానసికంగా బలహీనులుగా అర్థం చేసుకుని వారిపై అక్రమ ఆస్తి ఆక్రమణలకు పాల్పడుతున్నారు. దివ్యాంగులపై శారీరక, మానసిక దాడులపై చట్టం కఠినంగా వ్యవహరించాల్సి ఉన్నా, పోలీస్ వ్యవస్థ స్పందన శీఘ్రంగా ఉండడం లేదు. విచారణలో నిర్లక్ష్యం ప్రధాన సమస్యలు. ఉపాధి అవకాశాల విషయానికి వస్తే, దివ్యాంగులకు ప్రత్యేకంగా వృత్తిపరమైన శిక్షణ కేంద్రాలు, సబ్సిడీలతో ఉపకరణాలు అందించాల్సిన అవసరం ఉంది. కానీ చాలా చోట్ల అవి హక్కులుగా కాక, దాతృత్వంగా చూపబడుతున్నాయి. పాఠశాలలు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు భౌతికంగా ప్రాప్తించదగినవిగా ఉండాలన్నది చట్టం స్పష్టంగా చెబుతోంది. కానీ అందులో చాలాచోట్ల ర్యాంప్‌లు, లిఫ్ట్‌లు, ప్రత్యేక టాయిలెట్లు లేవు. కేంద్రం రూపొందించిన నేషనల్ పాలసీ ఫర్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్ దేశవ్యాప్తంగా సమానంగా అమలుకావాలంటే, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి. కానీ కొన్ని రాష్ట్రాలు ఇంకా నిబంధనల రూపకల్పన దశలోనే ఉన్నాయన్నది నిజం. అనేక మార్గాలలో చట్టాల అమలు విఫలమవుతున్నప్పటికీ, కొన్ని రాష్ట్రాలు మంచి మోడల్‌గా నిలుస్తున్నాయి. కేరళ, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు దివ్యాంగుల సంక్షేమంలో ముందున్నాయని చెప్పొచ్చు. చట్టం అమలు కంటే మించినది సమాజంలో మార్పు. సామాజిక అవగాహన పెరగాలి. కుటుంబ సభ్యులు, ఉద్యోగులు, ప్రజలు దివ్యాంగులను ఒక పౌరునిగా గౌరవించే దిశగా దృష్టి మార్చాలి. పత్రికలు, మీడియాలో దివ్యాంగుల సమస్యలను కవర్ చేయడం, పరిష్కార మార్గాలను చర్చించడం వల్ల ప్రభుత్వాలపై ఒత్తిడి ఏర్పడుతుంది. ఇది ప్రజా అవగాహన పెంచడానికి ఉపయోగపడుతుంది. "దివ్యాంగుల కోసం కాదు-దివ్యాంగులతో పాటు" అనే దృక్పథం మన చట్టాలలో, విధానాలలో, వ్యవహారాలలో నిబద్ధంగా ఉంటేనే ఈ దేశం నిజంగా సమానతకు నిలు వెత్తు ఒక మంచి సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. ●

## కమ్మసేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి 102వ జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కమ్మవారిసేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా తెలుగుదేశం మాజీ అధ్యక్షుడు మంచు శేషయ్య, ఉలిచి గ్రామ టీడీపీ అధ్యక్షుడు మంచు సింగయ్య, యర్రంనేని నరసింహారావు, యర్రంనేని వెంకట శేషయ్య, యర్రా అంజయ్య, మండవ సత్యనారాయణ, మంచు రామాంజనేయులు, మంచు లక్ష్మీనారాయణ, మన్నె హరిబాబు కాపూరి అశోక్, చోడవరపు శ్రీను బోయిడి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## పేద బాలునికి శిశుగృహలో ఆశ్రయం

**ఒంగోలు టౌన్, మే 28, ప్రభాతవార్త**



కొత్తపట్నం మండలం పల్లెపాలెంలో నిరుపేద పోలయ్య భార్య దుర్గమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఎఎస్ఎం, ఆశావర్కర్ ఒంగోలులోని జిజిహెచ్‌లో చేర్పించారు. చికిత్స పొందుతూ భార్య మరణించగా దహన సంస్కారం చేయలేని భావించిన పోలయ్య మూడేళ్ళ కుమారుడిని తీసుకుని పారిపోవడం జరిగింది. అప్రమత్తమైన జిజిహెచ్ సిబ్బంది ఎఎన్ఎం, ఆశావర్కర్‌కు సమాచారం ఇవ్వగా కావలిలో పోలయ్య బాబుతో ఉన్నాడని కనుగొని వెనక్కి తెప్పించారు. డిపిహెచ్‌ఎస్ జోక్యం చేసుకుని మార్చురీలోని దుర్గమ్మ మృతదేహాన్ని భర్త పోలయ్య అనుమతితో జిజిహెచ్ వైద్యకళాశాలకు ఇవ్వడం జరిగింది. చిత్తుకాగితాలు ఏరుకుంటూ జీవించే తాను బాబును పోషించలేనని పోలయ్య చెప్పడంతో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బివి సాగర్ పరిస్థితిని జిల్లా బాలల సంరక్షణ అధికారికి వివరించారు. వెంటనే జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ అధికారి హెన్నా సుజన్ ప్రభుత్వ మార్గదర్శకాలను పోలయ్యకు తెలిపి అతని అంగీకారం మేరకు శిశు గృహలో చేర్పించారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

**ఒంగోలు టౌన్, మే 28, ప్రభాతవార్త**



జిల్లా కేంద్ర గ్రంధాలయంలో మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్‌టిఆర్ చిత్రపటానికి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రఖ్యాత నటులు ఎన్‌టిఆర్ ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి అడుగిడి విశేష ప్రజాదరణతో ముఖ్యమంత్రి అయ్యారని, ఎన్‌టిఆర్ విప్లవాత్మక పథకాలతో రాష్ట్రం పురోభివృద్ధి సాధించిందన్నారు. జీవిత కాలం ప్రజాసేవలో గడిపిన ఆ మహానేతను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపగ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి, గ్రంధాలయ సిబ్బంది, వేసవి శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థులు, శిక్షకులు, పాఠకులు పాల్గొన్నారు.

## 30న జాబ్‌మేళా

**ఒంగోలు టౌన్, మే 28, ప్రభాతవార్త**

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సౌజన్యంతో జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 30న ఉదయం 10 గంటలకు సంతనూతలపాడులోని మహిళా ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి రవితేజ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. 10కి పైగా సంస్థలలో వివిధ పోస్టులకు గాను టెన్త్, ఇంటర్, ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ అర్హత అని, సంతనూతలపాడు నియోజకవర్గంతో పాటు జిల్లాలో ని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకై 9963005209 సెల్ నంబర్ సంప్రదించాలని తెలిపారు.

## మర్యాదపూర్వకంగా సమావేశం

**ఒంగోలు టౌన్, మే 28, ప్రభాతవార్త**



భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్(104) రీజనల్ మేనేజర్‌గా నియమితులైన మహ్మద్ కలీం బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఎంఅండ్‌హెచ్‌ఓ మాట్లాడుతూ 104 సేవలు ప్రజలకు సకాలంలో అందాలని, వాహనాలు కండిషన్‌లో వుండేలా చూసుకోవాలని, రిపేర్ వచ్చినచో పై అధికారికి సమాచారం ఇచ్చి మరొక వాహనం సిద్ధం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో 104 జిల్లా మేనేజర్ జిలాని, ఆపరేషన్స్ ఎగ్జిక్యూటివ్స్, వాహన సిబ్బంది పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**



సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్‌లో వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ ఆధ్వర్యంలో దాత వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధి గ్రంధి లక్ష్మీ ప్రసాదరావు, సులోచన దంపతుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కూలింగ్ చలివేంద్రం వద్ద వారం వారం మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు దాత వాసవి క్లబ్ ఉపాధ్యక్షులు వేమా శ్రీను ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని సీనియర్ జర్నలిస్టు శిఘాకొల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. సంతనూతలపాడుకు చెందిన వేమా సత్యనారాయణ జయంతిని పురస్కరించుకుని వారి కుమారుడు వేమా శ్రీను, కవిత దంపతులు ఆధ్వర్యంలో ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా సీనియర్ జర్నలిస్టు శిఘాకొల్లి శ్రీనివాసరావు, విజయలక్ష్మీ దంపతులను, దాతలు వేమా శ్రీను, కవిత దంపతుల ఆధ్వర్యంలో సత్కరించారు. వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్‌లు ఆధ్వర్యంలో చేస్తున్న సేవలను సీనియర్ జర్నలిస్టు శిఘాకొల్లి శ్రీనివాసరావు తన ప్రసంగంలో అభినందించారు. ఈ కార్యక్రమాన్ని వాసవి క్లబ్ జిల్లా సహాయ కార్యదర్శి వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గౌరవ అధ్యక్షులు పాదర్తి గిరి, వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, సెక్రటరీ వేమూరి ఆంజనేయులు, కోశాధికారి పి.సుధాకర్, ఉపాధ్యక్షులు వేమా శ్రీను, వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు జీఎల్ ప్రసాదరావు, వీఎన్ ప్రసాదరావు, వాసవి క్లబ్ అధ్యక్షురానలు చలువాది చంద్రావతి, సెక్రటరీ శిఘాకొల్లి జయశ్రీ, వాసవి మహిళా క్లబ్ మాజీ అధ్యక్షురాలు శిఘాకొల్లి విజయలక్ష్మీ, జి.సులోచన, జి.పద్మజ, ఎస్.విజయలక్ష్మీ, వాసవి మహిళా క్లబ్ ప్రతినిధులు ఎన్.సుకన్య రాణి, వి.వసంత, వి.చెన్న లక్ష్మీ, వాసవి క్లబ్ ఆర్యవైశ్య నాయకులు పి.సుబ్రహ్మణ్యం, జి.కృష్ణమూర్తి, వేమా సుబ్బారావు, ఎస్.రాజేష్, సీహెచ్ రాము, జి.బదిరి, కే.సతీష్, మద్ది సుబ్బయ్య, కే.కోటేశ్వరరావు, ఎం.సుబోదు, వి.కైలాష్, కే.నీరజ్ పాల్గొన్నారు.



## మృతి చెందిన నిరుపేద వడ్రంగి కుటుంబానికి ఆర్థిక సాయం

**దర్శి, మే28, ప్రభాతవార్త**



ఇటీవల మృతి చెందిన దర్శి నివాసి నిరుపేద వడ్రంగి కి.శే గోళ్ళపాటి వీరబ్రహ్మం కుటుంబ సభ్యులకు రూ.14620లు ఆర్థిక సాయం అందజేసి వారికి మనోధైర్యం తెలియజేసిన మానవత చైర్మన్ దేవతి వరప్రసాద్, కన్వీనర్ కపురం శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి అడపాల గణేష్, ట్రెజరర్ గొర్రెపాటి వేణు, హెల్త్ అడ్వైజర్ జే.సుశీల, గోళ్ళపాటి శ్రీనివాస చారి, కంచర్ల శ్రీనుబాబు, ఆలూరి నాగబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## డిజిపి హరీష్‌కుమార్ గుప్తాకు స్వాగతం పలికిన ఎస్పీ

**ఒంగోలు, ప్రభాతవార్త**



విజయవాడ నుండి కడపకు వెళ్తూ మార్గమధ్యంలో ఒంగోలు ఎస్పీ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్‌ని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్, పోలీస్ అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపితో పాటు ఇంటెలిజెన్స్ అడిషనల్ డీజీపీ మహేష్ చంద్ర లడ్డా ఐపీఎస్, అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్) ఎన్.మధుసూదనరెడ్డి ఐపీఎస్ ఉన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, ఐటి కోర్ ఇన్స్పెక్టర్ సూర్యనారాయణ, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు,ఒంగోలు టుటౌన్ సీఐ శ్రీనివాసరావు,ఒంగోలు తాలూకా సిఐ విజయ కృష్ణ, ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, ఆర్ఐ సీతారామిరెడ్డి, ఎస్సైలు సిబ్బంది ఉన్నారు.

# ప్రపంచ స్థాయిలో తెలుగువారికి ఒక గుర్తింపు తెచ్చిన మహనీయుడు ఎన్టీఆర్

**- జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా**

**ఒంగోలు, ప్రభాతవార్త**





దేశ స్థాయిలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో తెలుగువారికి ఒక గుర్తింపు తీసుకురావడంలో గాని, పరిపాలనలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి మండల వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకు పాలన తీసుకురావడంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కృషి తెలుగు ప్రజల మనస్సులో చిరస్థాయిగా నిలిచిపోతుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని బుధవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని పీజీఆర్‌ఎస్ హాల్లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా పాల్గొని జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇండియన్ సినిమా రంగంలో తెలుగు సినిమా రంగానికి తెలుగు భాషకు, తెలుగు సాంస్కృతిక రంగానికి మంచి గుర్తింపు రావడానికి, అలాగే పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం తేవడంతో పాటు మండల వ్యవస్థ, 2 రూపాయలకే కిలో బియ్యం వంటి అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు. మహిళా సాధికారిత కోసం వారు తీసుకువచ్చిన స్వయం సహాయక సంఘాలు వ్యవస్థ దేశానికే ఒక మంచి ఉదాహరణగా పునాది వేసిన ఘనత స్వర్గీయ నందమూరి తారక రామారావుకి దక్కుతుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశంలో అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉందంటే ఆనాడే స్వర్గీయ నందమూరి తారక రామారావు మంచి పునాది వేశారని కలెక్టర్ అన్నారు. దేశంలో పేదరికంగా లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చిదిద్దేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీ-4 కార్యక్రమం ద్వారా కృషి చేస్తున్నారన్నారు. నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలకు అనుగుణంగా దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేలా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ మాట్లాడుతూ ఈ రోజు అధికారికంగా మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఒక కళాకారుడుగా, సినీ హీరోగా అనేక రకాల పాత్రలను పోషిస్తూ పౌరాణిక సన్నివేశాలు పోషిస్తూ తెలుగు ప్రజల మనస్సులో చిరస్మరణీయుడుగా నిలిచిపోయిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అన్నారు. మండల వ్యవస్థను తీసుకురావడం, మద్యపాన నిషేధం, 2 రూపాయలకే కిలో బియ్యం, విద్య, వైద్య రంగంలో అనేక మార్పులు, రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు వంటి అనేక సంస్కరణలు తీసుకురావడం జరిగిందని, 2 రూపాయలకే కిలో బియ్యం ఒక మైలు రాయిగా నిలిచిపోయిందని, ఈ పథకాన్ని నేడు దేశ వ్యాప్తంగా అమలు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ సందర్భంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు జీవిత చరిత్రపై సమాచార పౌర సంబంధాల శాఖ ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్, అధికారులు, ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ రంగ పరంగా, పాలనా పరంగా చేసిన సేవలను కృషిని కొనియాడారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొన్న వారికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మెమోంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేషు, ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, మెప్మా పీడీ శ్రీహరి, సెట్నల్ సీఈఓ శ్రీమన్నారాయణ, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా కెనరా బ్యాంకులు ఆధ్వర్యంలో

# రూ.25లక్షల 30 వేల కోట్లు లావాదేవీలు

**- కెనరా బ్యాంకుల తిరుపతి సర్కిల్ జీఎం పాండురంగ మితంతయ వెల్లడి**

**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**



దేశ వ్యాప్తంగా కెనరా బ్యాంకుల ఆధ్వర్యంలో 25 లక్షల 30 వేల కోట్ల రూపాయలతో లావాదేవీలు కొనసాగుతున్నట్లు కెనరా బ్యాంకుల తిరుపతి సర్కిల్ జనరల్ మేనేజర్ పాండురంగమితంతయ్ పేర్కొన్నారు. సంతనూతలపాడులో బుధవారం సాయంత్రం ఆధునీకరణ కెనరా బ్యాంకు శాఖను జీఎం పాండురంగ ప్రారంభించి అనంతరం ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు కెనరా బ్యాంకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ జే.ఆనంద్ కుమార్ అధ్యక్షత వహించారు. దేశ వ్యాప్తంగా పది వేలు కెనరా బ్యాంకు శాఖలు కలవని జీఎం పాండురంగ తెలిపారు. ఖాతాదారులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి ఒక పక్క బ్యాంకు మరొక పక్క వారి పరస్పర అభివృద్ధికి పాటుపడాలని జీఎం పాండురంగ కోరారు. దేశ వ్యాప్తంగా కెనరా బ్యాంకుల్లో 12 కోట్ల మంది ఖాతాదారులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. సంతనూతలపాడులో బ్యాంకు ఏర్పడి 42 సంవత్సరాలు అయిందని ఆయన తెలిపారు .250 కోట్ల రూపాయలతో లావాదేవీలు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. 185 కోట్ల రూపాయలతో వివిధ వర్గాలకు రుణాలను, 65 కోట్ల రూపాయలతో డిపాజిట్స్ కలవన్నారు. స్థానిక కెనరా బ్యాంకు శాఖ 450 కోట్ల రూపాయలు మేరకు లావాదేవీలు కొనసాగింపుకు ఖాతాదారులు పాటుపడాలన్నారు. కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో ఖాతాదారులకు అందిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగపరుచుకోవాలన్నారు.



జిల్లాలో కెనరా బ్యాంకుల ఆధ్వర్యంలో 8600 కోట్ల రూపాయలు మేరకు లావాదేవీలు కొనసాగుతున్నట్లు జిల్లా కెనరా బ్యాంకు ఏజీఎం బి.రాఘవేందర్ పేర్కొన్నారు. రెండు వేల కోట్ల రూపాయలు మేరకు డిపాజిట్లు కలవన్నారు. జిల్లాలో 46 కెనరాబ్యాంకు బ్రాంచ్‌లు ఉన్నట్లు జిల్లా ఏజీఎం రాఘవేందర్ వెల్లడించారు. బ్యాంకు ఆధునీకరణ ద్వారా ఏసీ, తదితర మౌలిక సౌకార్యలను ఖాతాదారులకు కల్పించినట్లు ఏజీఎం రాఘవేందర్ పేర్కొన్నారు. డ్వాక్రా రుణాల వల్ల ప్రతి నెల మొదటి వారంలో స్థానిక కెనరా బ్యాంకు నందు రుణాలు చెల్లింపులు, నగదు డ్రా నిమిత్తం గంటలు తరబడి ప్రతి ఒక్కరు చిన్న పెద్ద తేడా లేకుండా క్యూలో నిలబడాల్సి వస్తుందని ఖాతాదారులు బొల్లినేని రామచంద్రరరావు, వెంకారెడ్డి, శేషారావు, వెంకటరెడ్డిలు ఈ సందర్భంగా వాపోయారు. డ్వాక్రా రుణాలు వసూళ్లకు సంబంధించిప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు జీఎం పాండురంగ, ఏజీఎం రాఘవేందర్‌లు వివరించారు. సంతనూతలపాడు కెనరా బ్యాంకు సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది తిరుపతి సర్కిల్ కెనరా బ్యాంకు జీఎం, పాండు రంగ వితంతయ, డీజీఎం, ఆర్‌కే అగర్వాల్, జిల్లా ఏజీఎం రాఘవేందర్‌లను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. మొదట స్థానిక బ్యాంక్ అందిస్తున్న లావాదేవీలపై సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఆనంద్ కుమార్ సమావేశంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ రాజేష్, సిండికేట్ రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరక్టర్ ఎం.శంకర్ ప్రసాద్, కెనరా బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జూన్ 1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా జిల్లాలో రేషన్ షాపుల వెర్ఫికేషన్ ఆన్‌లైన్ పక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పౌర సరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒంగోలు మండల పరిధిలోని చెరువుకొమ్ము పాలెంలో ఏర్పాటు చేసిన రేషన్ షాపును సందర్శించి రేషన్ షాపు వెర్ఫికేషన్, ఆన్‌లైన్ పక్రియను, సరఫరా చేసిన స్టాక్‌ను స్వయంగా పరిశీలించి, ఎంత మంది



కార్డు దారులు ఉన్నారు, ఎంత రేషన్ సరఫరా చేశారు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు జూన్1వ తేదీ నుండి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీని చేపడుతున్న నేపథ్యంలో రేషన్ కార్డు దారులందరికి రేషన్ షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేస్తున్న విషయాన్ని తెలియచేయాలని రేషన్ షాపు డీలర్‌ను ఆదేశించారు. అలాగే జిల్లాలో రేషన్ షాపుల వెర్ఫికేషన్, ఆన్‌లైన్ పక్రియను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా పౌరసరఫరా శాఖాధికారిణి ఆదేశించారు. రేషన్ షాపుల ఆన్‌లైన్ నమోదు పక్రియ పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు తహాశీల్దార్ మధుసూదన్‌రావు, పౌరసరఫరాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ రంగం అభివృద్ధికి నాంది

- ఫలించిన చంద్రబాబు 30ఏళ్ళ ప్రణాళిక
- రాష్ట్రం పచ్చదనం వైపు పరుగులు
- రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా మారుస్తున్న కూటమి ప్రభుత్వం
- మహానాడులో మంత్రి గొట్టిపాటి ప్రవేశపెట్టిన తీర్మానం నివేదిక

**అద్దంకి, మే 28, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత 30ఏళ్ళ క్రితం విద్యుత్ సంస్కరణలు పచ్చదనం వైపు పరుగులు తీస్తున్నాయని కడపలో నిర్వహిస్తున్న మహానాడు వేదికగా, విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రవేశపెట్టిన విద్యుత్‌శాఖ తీర్మానంలో పేర్కొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి నాంధిగా నిలుస్తుందని, అన్నీ రంగాలలో రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శవంతంగా నిలిచేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖ రాష్ట్రానికి ఒక ఆదాయ వనరుగా మార్చే సంస్కరణలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు. గత 5ఏళ్ళ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో విద్యుత్ రంగం సర్వనాశనం అయిందని, నేటికి ఆ ప్రభుత్వం చేసిన తప్పులను కూటమి ప్రభుత్వం సరిదిద్దుతుందన్నారు. ఆ ప్రభుత్వం చేసిన తప్పుల వలన నేడు వినియోగదారులు, అధిక విద్యుత్ చార్జీలను చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం రానున్న 4ఏళ్ళలో కూడ ఒక రూపాయ కూడ విద్యుత్ చార్జీలను పెంచదని, తిరిగి ఎన్నికలకు వెళ్ళేనాటికి ప్రజలపై వున్న విద్యుత్ భారాన్ని తగ్గించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళుతున్నారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. సోలార్, విండ్, అనర్జీ పవర్‌ద్వారా రాష్ట్రంలో అత్యధిక విద్యుత్ సరఫరా చేసేందుకు పలు రకాల ప్రాజెక్టులను నెలకొల్పుతున్నట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ఎపిని మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలపడమేకాక, దేశంలోని ఇతర రాష్ట్రాలకు సరఫరాచేసే రాష్ట్రాంగా నిలిపేందుకు కూటమి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు.1995లో ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంస్కరణలు నేడు పచ్చదనం వైపు పరుగు తీస్తుందన్నారు. 2004, 2014 మధ్యకాలంలో పాలకుల నిర్ణయాల వలన, విద్యుత్ రంగం సర్వనాశనం అయ్యిందని, రోజుకు 6 నుండి 7గంటలు విద్యుత్ కోతలు ప్రజలు భరించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సాయంత్రం సమయాలలో పరిశ్రమలు విద్యుత్‌ను వాడితే ఫైన్‌లు వేసే దుస్థితి నెలకొన్నది అన్నారు. 2014లో తిరిగి అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎపిని మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. 24గంటలు విద్యుత్‌ను సరఫరాచే రాష్ట్రంగా ఎపి నిలిచిందన్నారు.



2019-2024మధ్య జగన్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేసిందన్నారు. 9సార్లు విద్యుత్‌చార్జీలు పెంచి, ప్రజలపై మోయలేని భారాన్ని వేసిందని, పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పెట్టుబడిదారులను రాకుండా, వున్నవారిని కూడ తరిమివేసిన ఘనత జగన్‌రెడ్డిదే అని ఆయన అన్నారు. 1.29 వేల కోట్ల బకాయిలను చేసి, ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత గాంధీనగర్‌లో ప్రధానమంత్రి అధ్యక్షతన విద్యుత్ శాఖామంత్రుల సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పవర్ ప్రజంటేషన్‌పై మంత్రులు, వ్యాపారస్తులను విశేషంగా ఆకట్టుకుందని చెప్పడంలో అతిశయోక్తిలేదన్నారు. 72 మెగావాట్ల విద్యుత్ గ్రీన్ అనర్జీ ప్లాట్స్‌లను ఈ రాష్ట్రంలో నెలకొల్పేలక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశ నలుమూలకు ఏపినుండి విద్యుత్‌ను అందించే లక్ష్యంగా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అడుగులు వేస్తున్నట్లు మంత్రి వివరించారు. పిఎం సూర్యఘర్ ద్వారా ప్రజలకు, కుసుమ ద్వారా రైతులకు 9గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు ఇప్పటికే టెండర్ల పక్రియ పూర్తిచేసినట్లు ఆయన వివరించారు. ప్రధానమంత్రి ద్వారా ఆనకాపల్లిలో కోటి 85లక్షల వ్యయంతో గ్రీన్ ఆనర్జీ, టాటా పవర్, 49వేలకోట్లతో 1200వందల ఎకరాలలో ప్లాంట్‌ను నెలకొల్పేందుకు శంఖుస్థాపనలు చేయించినట్లు మంత్రి వివరించారు. గ్రీన్ అనర్జీద్వారా 20వేల కోట్లతో ప్లాంట్ నెలకొల్పేందుకు, మంత్రి నారా లోకేష్ శంఖుస్థాపన నిర్వహించినట్లు వివరించారు. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ద్వారా సిబిసి ప్లాంట్ల 500 నెలకొల్పేందుకు ఇటీవల మంత్రి నారా లోకేష్‌చే శంఖుస్థాపన నిర్వహించినట్లు తెలిపారు. 2.5లక్షల యువకులకు, రైతులకు, దీని ద్వారా ఉపాధి లభిస్తుందని, మంత్రి వివరించారు. ఎపి జెనకో, ఎన్‌ఎస్‌బిసి, బిఎస్‌పి, లద్వారా 2వేల మెగా వాట్ల విద్యుత్ తయారి కొరకు, సోలార్,విండ్ పవర్ ప్లాంట్స్‌ను నెలకొల్పనున్నట్లు వివరించారు. ఎస్‌సి.ఎస్.టి,లకు రెండు కిలో వాట్ల విద్యుత్‌ను ఉచితంగా అందించేందుకు, బిసిలకు కూడ 20వేల రూపాయల విద్యుత్ ప్లాంట్స్‌ను ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. హైవేలపై 30కిలోమీటర్లకు ఒక చార్జింగ్ పాయింట్‌ను ఏర్పాటు చేసేందుకు, కృషిచేస్తున్నట్లు తెలిపారు. యువ నాయకులు, మంత్రి నారా లోకేష్, 20లక్షల ఉద్యోగాలను కల్పించేందుకు, అదే విధంగా విద్యుత్ రంగంలో 5లక్షల ఉద్యోగాలను ఇచ్చేందుకు ప్రకాళికలు సిద్ధంచేస్తున్నట్లు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రవేశపెట్టిన తీర్మానంలో మహానాడు వేదిక నుండి ప్రకటించారు.

## ఎన్టిఆర్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికే చాటి చెప్పారు




**అద్దంకి ,మే 28 ప్రభాతవార్త**
స్వర్గీయ నందమూరి తారక రామారావు నటుడుగా, రాజకీయవేత్తగా తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికే చాటిచెప్పి వారి గౌరవాన్ని ఇనుమడింప చేశారని పలువురు వక్తలు కొనియాడారు.బుధవారం ఎన్టిఆర్ 102వ జయంతి సందర్భంగా బంగ్లారోడ్డులోని చిన్ని శాంతయ్య, పిచ్చమ్మగార్ల సేవా సదన్లో ప్రతిభామూర్తులు,మధుర స్మృతులు కార్యక్రమం జరిగింది. ప్రతి నెల నిర్వహించే ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టిఆర్ జయంతిని పురస్కరించుకొని, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు.ముందుగా ఎన్టిఆర్ చిత్రపటానికి భాస్కర్ సప్లైయిర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు, రఘురామశర్మలతోపాటు పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు, ప్రతి నెల నిర్వహించే ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలను ప్రత్యేకంగా అభినందిస్తు, వారి సహాయ సహకార సేవా, కార్యక్రమాల కొనియాడారు. ఎన్టిఆర్ తెలుగుబాషకు చేసిన సేవ మరువరానవని, ఆంధ్రుల అభిమాన నటుడు అని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికే చాటిచెప్పిన గొప్ప వ్యక్తి అని, ఆయన నటించిన సినీమాలలోని పలు సన్నివేశాలను సభాముఖంగా వివరించి, వక్తలు కొనియాడారు. ఎన్టిఆర్ ఒక యుగ పురుషుడని, ప్రత్యేకంగా కొనియాడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, శ్రీరామచంద్రమూర్తి, చప్పిడి వీరయ్య, వారణాసి రఘురామశర్మ, గార్లపాటి శ్రీనివాసరావు, తదితరులు మాట్లాడారు. వీరితోపాటు పిసిహెచ్ కోటయ్య, జి.శేషగిరి, మహమ్మద్రఫీ, మోటుపల్లి రామదాసు, నిమ్మరాజు నాగేశ్వరరావు, బత్తుల ఆంజనేయులు, మక్కెన హనుమంతరావు, షేక్ మస్తాన్, జ్యోతి రమేష్, మన్నం త్రిమూర్తులు, రుద్రయ్య, హరిబాబు,బాలు, శ్రవణ్కుమార్, గాడేపల్లి దివాకర్ దత్తు, జ్యోతిష్మతి డివిఎం సత్యనారాయణ, ఆర్వి రాఘవరావు,ఎ.లేవి ప్రసాద్, మలాది శ్రీనివాసరావు, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, ఆర్టిసి విశ్రాంతి ఉద్యోగులతోపాటు,సాహితీ సంస్థలసభ్యులు, పాల్గొనగా, వారణాసి రఘురామశర్మను ఆర్టిసి, రోటరీ, సాహితీ, కౌముది సంస్థల వారు ఘనంగా సత్కరించారు.

# ఎన్టిఆర్కు ఘన నివాళి



**అద్దంకి ,మే 28, ప్రభాతవార్త**
విశ్వవిఖ్యాత నట సార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు అద్దంకిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కాకాని పాలెం మండపం సమీపంలో నందమూరి కళాపరిషత్ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టిఆర్ విగ్రహానికిపూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు . పార్టీ జెండాను చదలవాడ శ్రుతిలయ, మురకొండ హేమవర్ష చిన్నారుల చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ వెంకటరత్నం, మాగులూరి పద్మ, మురకొండ శ్రీధర్, షేక్ ఖాసీం, అంకం నాగరాజులకు పెద్ద బాలశిక్షతోపాటు ఎన్టిఆర్ మెమోంటోలను అందజేశారు. అదే విధంగా అడ్వకేట్ చదలవాడ గృహలక్ష్మి, కాకాని లక్ష్మీ నాగేశ్వరమ్మలకు సందిరెడ్డి రమేష్ చేతుల మీదగా అందజేశారు. ఎన్టిఆర్ జన్మదిన కేక్ను, స్వీట్స్ను, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సందిరెడ్డి శ్రీనివాసరావు, మాగులూరి గోపి,కాకానిహరిబాబు, కాకానిహనుమంతరావు,చుండూరి మురళీ సుధాకరరావు, అత్తులూరి రమేష్, చేబ్రోలు వెంకటసుబ్బయ్య, షేక్ రెహమాన్,షేక్ మాబు, శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా, కంపా రజని, జాగర్లమూడి శ్రీనివాసరావు, పూనూరి నరేంద్ర, సుధాకర్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## మహానాడులో జె.పంగులూరు నేతలు రక్తదానం



**జె.పంగులూరు , మే 28, ప్రభాతవార్త**
నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా కడపలో జరుగుతున్న మహానాడులో జె.పంగులూరు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం మహానాడు ప్రాంగణంలో జరిగిన రక్తదాన శిబిరంలో పాల్గొని, గరిమిడి జగన్మోహనరావు, యరపనేని ప్రశాంత్కుమార్లు, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారిని పలువురు అభినందించి, రక్తదానం చేసినట్లు శిబిర నిర్వహుకులు సర్టిఫికేట్లను అందజేశారు.

# ఎన్టిఆర్కు రామకృష్ణ నివాళి

### - మహానాడులో 30వ సారి రక్తదానం చేసిన నాగినేని




**అద్దంకి ,మే 28, ప్రభాతవార్త**
నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా కడపలో జరుగుతున్న మహానాడులో అద్దంకి నియోజకవర్గంలోని ధేనువకొండ కు చెందినవాగినేని రామకృష్ణ ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన రక్తదానం శిబిరంలో పాల్గొని, నాగినేని రామకృష్ణ మహానాడులో ఇప్పటి వరకు 30వ సారి రక్తదానం చేశారు. ఆయన వెంట పెంట్యాల రామాంజనేయులు, తదితరులు వున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి - ఒకరికి గాయాలు



**అద్దంకి ,మే 28, ప్రభాతవార్త**
అద్దంకి- సింగరకొండ రోడ్డులో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతిచెందగా, మరొకరికి గాయాలు అయ్యాయి. అందిన వివరాలు ప్రకారం భవానీసెంటర్లో చేపల వ్యాపారం చేస్తున్న వెంకటరావు, లక్ష్మీపతిలు సింగరకొండ వైపు నుండి ద్విచక్ర వాహనంపై అద్దంకికి వస్తుండగా, వెనుక వైపు నుండి వస్తున్న ఆటో ద్విచక్ర వాహనాన్ని వేగంగా ఢీకొట్టినట్లు సమాచారం. ఈ సంఘటనలో వెంకటరావు అక్కడిక్కడే మృతిచెందగా,లక్ష్మీపతికి గాయాలు అయ్యాయి. 108 వాహనానికి సమాచారం ఇవ్వగా, అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షించి, వెంకటరావు మృతిచెందినట్లు, గాయపడిన లక్ష్మీపతిని ప్రథమచికిత్స చేసి,వైద్య శాలకు తరలించారు.మృతుడు వెంకటరావుది కొరిసపాడు మండలం,తమ్మవరం గ్రామం. ఈయన భవానీసెంటర్లో చేపల వ్యాపారం నిర్వహిస్తున్నాడు, క్షతగాత్రుడు అద్దంకి మండలం కలవకూరు గ్రామం. ఫిషరీస్ సొసైటీలో సభ్యులు.

## ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి గొట్టిపాటి అభినందనలు



**అద్దంకి ,మే 28,ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును మరోమారు మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఆమేరకు నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర విద్యుత్శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్తోపాటు కలిసి, పలువురు మంత్రులు,పార్టీరాష్ట్రనేతలు, సత్కరించి, అభినందించి , శుభాకాంక్షలు తెలియజేశారు. గత 30ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారు. 1995లో మొట్టమొదటిసారిగా నారా చంద్రబాబు నాయుడు పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. ప్రతి రెండుఏళ్లకు ఒకసారి జరిగే అధ్యక్ష ఎన్నికలు జరుగుతాయి.

## గిద్దలూరు టిడిపి కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**గిద్దలూరు, మే 28, ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు, సామాజిక స్వేచ్ఛ, మహిళలకు ఆస్తిలో సమానత్వం, మహిళా సాధికారత, రాజకీయాల్లో బీసీలకు అవకాశాలు కల్పించి అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పించిన ఘనత ఎన్టీఆర్దే అని కొనియాడారు. వారి ఆశయ సాధనకు అహర్నిశలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంతగానో కృషిచేస్తున్నారని, వారి సారధ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానాడుకు కడప తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్ళు



**సంతమాగులూరు, మే 28, ప్రభాతవార్త**
టీడీపీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పార్టీ వార్షిక వేడుక, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ , తెలుగు దేశంపార్టీ వ్యవస్తాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి దింవంగత నందమూరి తారకరామావు జయంతిని పరస్కరించుకుని కడపలో జరుగుతున్న టీడీపీ మహనాడు పార్టీ పండుగకు సంతమాగులూరు మండలంలోని టీడీపీ నాయకులు ,కార్కర్తలు అదిక సంఖ్యలో తరలి వెళ్ళారు. కడప తరలినవారిలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటి అధ్యక్షులు తేలప్రోలు రమేష్, మండల టీడీపీ నాయకులు చేవూరి వాసురెడ్డి, మహిళా రాయకురాలు కొనికి గోవిందమ్మ, నాగబోతు సుజాత, అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దేల చిన్నగాలయ్య, మండల సర్పంచుల సంఘ అధ్యక్షులు సన్నెబొయిన గురుబ్రహ్మం,ఆలూరి శ్రీనివాసరావు, చింతారామారావు, చింతా శ్రీదర్బాబు, డీసీ అద్యక్షులు కామాను శ్రీనివాసరావు, కంచేటి మురళి, తేలప్రోలు వెంకట్రావు, మండల పార్టీ అద్యక్షులు గాడిపర్తి వెంకట్రావు, గుండపునేని సురేష్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దూపాటి ఏసోబు, మాజీ ఎంపీపీ సన్నెబొయిన ఏడుకొండలు, మోతాదు భాషా,తేలప్రోలు వెంకట్రావు, కత్తి శివారెడ్డి, అట్లా శ్రీనివాసరెడ్డి(గుంటూరు శ్రీను)అఫీజ్ , పసుపులేటి కోటేశ్వరరావు, వంకాయల పాటి హరిబాబు, ముప్పాళ్ల శ్రీనుబాబు, మర్లపాటి రాజశేఖర్ ,కందిమళ్ల శ్రీను, పెరుమాళ్ల వీరయ్య, మక్కెన జగదీష్, మక్కెన శ్రీనివాసరవు, గొట్టిపాటి చౌదరిబాబు, గంగ్రు వీరబ్రహ్మం, మాగులూరి సోమేశ్వరరావు, నిడమానూరి కోటేవ్వరరావు, చావా వెంకటేశ్వర్లు, పరిటాల వెంకయ్య, రావిరేకల కాశీవిశ్వనాదం, షేక్ బోడే, చల్లా కోటేశ్వరరావు, చల్లా వెంకట కృష్ణ, జిర్రా విజయబాబు, ప్రత్తి పాటి వీరయ్యలు ఉన్నారు.

## కుందుర్రులో ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 101 వ జయంతి వేడుకలు



**సంతమాగులూరు ,మే 28, ప్రభాతవార్త**
విశ్వ విఖ్యాత నటసార్వభౌమ , తెలుగు దేశంపార్టీ వ్యవస్తాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి దింవంగత నందమూరి తారక రామావు 101వజయంతి వేడుకలు బుధవారం సంతమాగులూరు మండలం కుందుర్రు గ్రామ టీడీపీ ఆద్వర్యంలో ఘనంగా జరిపారు. గ్రామంలోని ప్రధాన కూడలిలోని నందమూరి తారక రామారావు విగ్రహనికి పూల మాలలు వేసి నివాళులర్పించి జన్మదిన కేక్ను కట్ చేసి పంచి పెట్టారు. మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నాగబోతు సుజాత ఆద్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## మహానాడు వేడుకలో బల్లికురవ మండల నేతల సందడి





**బల్లికురవ, మే28, ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పసుపు పండుగ మహానాడు పర్వదిన వేడుకలు కడపలో ఘనంగా జరుగుతున్న సంగతి విధితమే. ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలలో భాగంగా మహానాడు మహోత్సవం పేరిట పండుగ జరుపుకోవడం కార్యకర్తలకు ప్రత్యేక, ఉత్సాహాన్ని ఇస్తూ ఉంటుంది. ఎన్టీఆర్ పుట్టిన రోజు జరుపుకునే ఈ పర్వదినానికి మండలంలోని కార్యకర్తలు అత్యధికంగా తరలి వెళ్తుంటారు. రాష్ట్రంలో ఏ మూల పసుపు పండుగ జరిగిన తాముంన్నామంటూ తరలి వెళ్తుంటారు. బల్లికురవ క్లస్టర్ ఇన్ఛార్జ్ మలినీడి గోవిందరావు,తెలుగు యువత అధ్యక్షుడు, దూళిపాళ్ల హనుమంతరావు, బొక్కలపాడు నీటి సంఘం అధ్యక్షులు దర్శి రామస్వామి, సీనియర్ నాయకులు దర్శి హనుమంతరావు, సర్పంచ్ దూళిపాళ్ల బుల్లి రామయ్య, నాగార్జున, హనుమంతరావు, పలు గ్రామాల నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు తరలివెళ్లారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత ప్రజలదే



**మార్టూరు, మే28, ప్రభాతవార్త**
గ్రామాల్లో చెత్తను రిక్షాలపై వేసి పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యం కాపాడుకోవాలని మార్టూరు మండల విస్తరణ అధికారి పి.రామాంజనేయులు అన్నారు. బుధవారం కొలలపూడి సచివాలయంలో సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అధ్యక్షతన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరిగింది. సైడు కాలువల్లో చెత్త వేయరాదని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి అంటు వ్యాధులు రాకుండా ఆరోగ్యశాఖ చూడాలని అన్నారు. గ్రామంలో చెత్త సంపద కేంద్ర ఏర్పాటుకు గ్రామస్తులు ముందుకు రావాలని తెలిపారు. గ్రామాభివృద్ధికి, పరిశుభ్రంగా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. గ్రామస్తులకు తడి చెత్త, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీడ్ అసిస్టెంట్ నాగేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, ఆశా సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.


## యోగా మీద తీర్మానం చేసి ప్రవేశపెట్టడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన సంఘటన

### - ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, మే28, ప్రభాతవార్త**
రాజకీయ సభలో యోగా మీద తీర్మానం చేసి ప్రవేశపెట్టడం దేశ రాజకీయ చరిత్రలో అరుదైన సంఘటన అని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. కడపలో రెండో రోజు నిర్వహించిన మహానాడులో ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు.తెలుగు జాతి ఉన్నతంగా ఎదగాలి, ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆరోగ్యవంతం గా ఉండాలని పరితపించే వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. యోగా అంటే తలకిందులుగా వేలాది తపస్సు చేయడమో లేకపోతే గట్టిగా ఊపిరిని బిగపట్టి ఉండడమో కాదు.. యోగా అంటే మన శరీరానికి, మన ఆత్మకు, మన మనసుకు ముడివేసే పక్రియ అని అన్నారు. జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవంగా చేయాలని మన ప్రధాని మోడీ ప్రతిపాదిస్తే.. ప్రపంచ దేశాలన్ని అందుకు అంగీకారం తెలిపాయన్నారు. ఈ ఏడాది జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విశాఖ వేదికగా నిర్వహించేందుకు నిర్ణయించారని అన్నారు. తెలుగు జాతి శక్తివంతంగా మారాలంటే యోగా ఉపయోగపడుతుందని నమ్మిన వ్యక్తి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్నారు.

# వాడవాడలా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**మార్టూరు, మే28, ప్రభాతవార్త**
మార్టూరు మండలంలోని మార్టూరుతో పాటు పలు గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు జయంతి వేడుకలను పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మార్టూరులో పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మద్దనపూడిలో పార్టీ శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా ఇసుక దర్శి గ్రామంలో పార్టీ శ్రేణులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు, అభిమానులకు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**పొన్నలూరు, మే28, ప్రభాతవార్త**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా ప్రకటించిన నేపథ్యంలో పొన్నలూరు మండల పరిషత్ కార్యాలయం, మండల రెవెన్యూ కార్యాలయంలో ఎన్టీఆర్ 102వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆయా కార్యాలయాలలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలతో ఘనంగా నివాళులర్పించారు. ఎన్టీఆర్ జయంతి కార్యక్రమంలో మండల తహశీల్దార్ పుల్లారావు, ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత, డిప్యూటీ తహశీల్దార్ స్రవంతి, డిప్యూటీ ఎంపీడీఓ డాక్టర్ కే.నాగేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి, ఏపీవో సుధాకర్, ఏపీఎం శ్రీనివాస్, ఎంఈఓలు రవిచంద్రబాబు, హరిబాబు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, ఉపాధి హామీ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఏపీడీ భాస్కరరావు



**పొన్నలూరు, మే28, ప్రభాతవార్త**
మండలంలోని బుధవారం ఏపీడీ భాస్కరరావు ఉపాధిహామీ కార్యాలయం సందర్శించి వివిధ రికార్డులనుతనిఖీ చేశారు.మండలంలోని ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించి ఫార్మా పాండ్స్, ఉపాధి కూలీల ప్రణాళిక గురించి, యోగేంద్ర, ప్లాంటేషన్, టాస్క్ అటెండెన్స్ గురించి తెలుసుకొని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో సుధాకర్, ఉపాధి సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# యోగా చేస్తే ఆరోగ్యానికి చాలా మంచిది

### - ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి



**రాచర్ల, మే 28, ప్రభాతవార్త**
యోగా చేస్తే ఆరోగ్యానికి చాలా మంచిదని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం ఆయన రాచర్ల జడ్పి ఉన్నత పాఠశాలలో పలుశాఖల అధికారులతో కలిసి యోగాసనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా, వాకింగ్ చేయడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందన్నారు. ప్రస్తుత సమాజంలో ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురికావడానికి గల కారణం ఆరోగ్యంపై నిర్లక్ష్యమే అన్నారు. ఆరోగ్యాన్ని వ్యాధుల బారిన పడకుండా కాపాడుకోవాలంటే యోగా, వాకింగ్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇవి రెండు క్రమం తప్పకుండా పాటిస్తే ఏ ఒక్కరికి కూడా వైద్యం అక్కర్లేదన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు యోగా, వాకింగ్ తప్పనిసరిగా చేయాలని జీవితంలో అది ఒక భాగంగా భావించాలని అన్నారు. యోగా, వాకింగ్ వలన శారీరక, మానసిక ఉల్లాసం ఉత్సాహం లభిస్తాయన్నారు.ఒత్తిడి లేని మనసుకు యోగా, వాకింగ్ దోహదపడతాయన్నారు. చిన్నారుల నుండి పెద్దల వరకు యోగసనాలు చేసి మంచి ఆరోగ్యాన్ని పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ఔత్సాహికులు తదితరులు పాల్గొన్నారు.


## రాజేశ్వరి మృతదేహానికి నివాళులర్పించిన సిడిపిఓ జ్యోతి



**రాచర్ల, మే 28 ,ప్రభాతవార్త**
అంగన్వాడీ కార్యకర్త రాజేశ్వరి మృతదేహానికి గిద్దలూరు సిడిపిఓ బి జ్యోతి నివాళులర్పించారు. మండలంలోని జేపి చెరువు గ్రామానికి చెందిన అంగన్ వాడీ కార్యకర్త దండు రాజేశ్వరి (47) అనారోగ్యంతో బుధవారం మృతిచెందిన విషయం తెలుసుకున్న సిడిపిఓ జ్యోతి జేపిచెరువు గ్రామానికి వెళ్ళి రాజేశ్వరి మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాజేశ్వరి అంత్యక్రియలకు సంబంధించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.15వేలను కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ గిద్దలూరు ప్రాజెక్టు ప్రతినిధులు నాగలక్ష్మీ, మున్నా, మండలంలోని వివిధ కేంద్రాలకు చెందిన అంగన్ వాడీ కార్యకర్తలు కూడా పాల్గొని రాజేశ్వరి మృతదేహానికి నివాళులర్పించారు.

# ఈ నెల 31నే సామాజిక పింఛన్లు పంపిణీ

### - ఎంపిడిఓ వెంకటరామిరెడ్డి



**రాచర్ల, మే 28, ప్రభాతవార్త**
పేద ప్రజల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్లు ఈనెల 31వ తేదీ శనివారం నాడే పంపిణీ చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపిడిఓ) ఎస్ వెంకటరామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 1వ తేదీ ఆదివారం వస్తుందని ఆదివారం సెలవుదినం కావడంతో ఆరోజు పంపిణీ చేసే అవకాశం లేనందున శనివారం 31వ తేదీ నాడే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు. మండలంలోని సామాజిక పింఛన్లు పొందే వారందరూ ఈ విషయాన్ని గమనించి శనివారం రోజే పింఛన్లు తీసుకోవాలన్నారు. ఒకవేళ శనివారం రోజు ఎవరైనా అందుబాటులో లేకపోతే వారికి జూన్ 2వ తేదీ సోమవారం అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. పింఛన్లు పొందే లబ్దిదారులందరూ శనివారం పింఛన్లు తీసుకునేందుకు సిద్దంగా ఉండాలన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**రాచర్ల, మే 28, ప్రభాతవార్త**
మంల ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికిపూలమాలవేసి ఘన నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేయడంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విస్తరణ అధికారి ఐ.వెంకటేష్, కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఓవిఎస్ కుమార్, టైపిస్ట్ మాధవిలత, కంప్యూటర్ ఆపరేటర్ రాజేంద్ర, కార్యాలయ సిబ్బంది మౌలాలి,రాజు,ఉపాధిహామీ ఏపిఓ ఆర్ మహాలక్ష్మి, టెక్నికల్ అసిస్టెంట్ ఎస్ శ్రీనివాసులు (స్వామి), బి ఎఫ్టి కోటి, ఉపాధి హామీ సిబ్బంది టి కృష్ణ దేవరాయలు, ఎం రమణ, రాచర్ల సచివాలయ కంప్యూటర్ ఆపరేటర్ గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల గ్రంధాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**రాచర్ల, మే 28 ,ప్రభాతవార్త**
మండల కేంద్రమైన రాచర్ల గ్రంధాలయంలో ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు బుధవారం జరిగాయి. గ్రంధపాలకుడు పి శ్రీధర్ రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికిపూలమాల వేసి ఘన నివాళులర్పించారు .ఈ సందర్భంగా చిన్నారులకు ఆయన స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంధ పాలకుడు పాండు,స్థానిక పెద్దలు యానాదయ్య, రామ్మోహన్ రెడ్డి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## హోప్స్ సంస్థ ఆధ్వర్యంలో అగ్రికల్చరల్ వలంటీర్లకు వర్క్షాప్



**బేస్తవారిపేట, మే 28, ప్రభాతవార్త**
మండలంలోని పివిపురం బాలకీర్తి నిలయంలో హోప్స్ స్వచ్ఛంధ సేవాసంస్థ ఆధ్వర్యంలో బేస్తవారిపేట మండలానికి చెందిన 45మంది అగ్రికల్చరల్ వలంటీర్లకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ నాయకత్వం పాలనపై వర్క్షాప్ ను బుధవారం సంస్థ ఉపాధ్యక్షులు ఓసిహెచ్ నరసింహులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ సంస్థ ప్రతినిధి శ్యామ్ కట్ట మాట్లాడుతూ పేద కుటుంబాలలో పేదరికం, ఆహార సమస్యలను నిర్మూలించడానికి మహిళా రైతులతో భాగస్వామ్యం చేస్తామని, బలమైన మార్కెట్ అనుసంధానాలతో లాభదాయకమైన, స్థిరమైన వ్యాపారాలను నిర్వహించడానికి రైతులతో కలిసి పనిచేయడంలో సహాయపడే సాధనాలు శిక్షణ మరియు వనరులను అందిసునతన్నట్లు ఆయన అన్నారు. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ మహిళా రైతులతో నిర్మాణం, పరిపాలనా విధానం, వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా చిన్న రైతులు తమ కుటుంబాలకు సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేసుకోవడానికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రైనర్స్ డాక్టర్ ఎన్విఆర్ గణేష్ మిస్టర్ బెన్హర్, సమస్త కార్యదర్శి కె వెంకటేశ్వర్లు, కొమరోలు, బేస్తవారిపేట మండలాల్లోని 300మంది మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**బల్లికురవ, మే28, ప్రభాతవార్త**
ఎన్టీఆర్ జయంతి వేడుకలు బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీకగా, తెలుగువారి ఆరాధ్య దైవంగా అన్న నందమూరి తారక రామారావు జయంతిని ఘనంగా జరుపుకోవడం కార్యకర్తలకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ సందర్భంగా మండలంలోని ఉప్పుమాగులూరు, కొప్పెరపాలెం, గొర్రెపాడు, కొమ్మినేనివారిపాలెం, బల్లికురవ,నక్కబొక్కలపాడు, అంబడిపూడి, వల్లాపల్లి తదితర గ్రామాలలో కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పలు గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి.

## గుండ్లకమ్మ కుడి కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతి




**మద్దిపాడు, మే28, ప్రభాతవార్త**
మండలంలోని మల్లవరం వద్ద నిర్మించిన గుండ్లకమ్మ రిజర్వాయర్ కుడి కాలువలో గుర్తు తెలియని వృద్ధుని మృతదేహం బుధవారం వెలుగు చూసింది. సీతారాంపురం గ్రామం సమీపంలో ఉన్న కుడి కాలువలో సుమారుగా 65 నుండి 70 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి మృతదేహాన్ని స్థానిక రైతులు గమనించి వీఆర్వోకు తెలియజేయడంతో ఆయన మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సుమారుగా రెండు రోజుల ముందు నీటిలో పడి చనిపోయినట్లుగా శరీరం అంతా ఉబ్బి చర్మం ఊడిపోయింది. పై ఫోటోలోని వ్యక్తి ఆచూకీ ఎవరికైనా లభ్యమైతే మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో తెలియజేయాలని, అదే విధంగా పరిసర గ్రామాల్లో ఎవరైనా తమకు సంబంధించిన వృద్దుడు కనిపించకుండా పోయినట్లయితే వారు మద్దిపాడు పోలీసు స్టేషన్‌ను సందర్శించి మృతదేహాన్ని గుర్తించాల్సిందిగా ఎస్సై శివరామయ్య తెలిపారు.

## మద్దిపాడు కెనరా బ్యాంకు బ్రాంచ్ పునఃప్రారంభం




**మద్దిపాడు, మే28, ప్రభాతవార్త**
మండల కేంద్రం మద్దిపాడులోని కెనరా బ్యాంకును ఆధునీకరించి బుధవారం ఆ బ్యాంకు జనరల్ మేనేజర్ పాండురంగ మితిన్ పునఃప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1977వ సంవత్సరం జులైనెలలో మద్దిపాడు బ్రాంచ్ ప్రారంభమైందని,గ్రామీణ ప్రాంతంలో కెనరా బ్యాంకు అన్ని బ్రాంచ్‌లో కన్నా అత్యధికంగా రూ.2.58 కోట్ల రూపాయల వ్యాపారంచేసిందని అన్నారు. బ్యాంకును ఆధునీకరించడానికి బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ కష్టపడ్డారని ఆయనకు అభినందనలు తెలిపారు. కెనరాబ్యాంకురైతులకు డ్వాక్రామహిళలకు అందుబాటులో ఉండి మరింత సేవలందించాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో మద్దిపాడు మాజీ గ్రామసర్పంచ్ ఉప్పుగుండూరినాగేశ్వరరావు, వెల్లంపల్లి ఎంపీటీసీ దుర్గాభవాని,ఏఎంసీ మాజీ చైర్మన్ మండల రంగారావు,రైతుసంఘాల నాయకులు నారిపెద్ద వరహాల చౌదరి,అబ్బూరి శేషగిరిరావు,బోయపాటి వెంకయ్య,లింగా సత్యనారాయణరెడ్డి, బోయపాటిసుధాకర్, రావూరి సుబ్బారావు,రత్నాచారి, పలు గ్రామాల ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర సాధన ప్రతి ఒక్కరి లక్ష్యం

**- ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు**



**హనుమంతునిపాడు, మే28, ప్రభాతవార్త**
సమాజంలో ప్రతి ఒక్కరు యోగాసనాలు అలవాటు చేసుకుని సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు అన్నారు. యోగాంధ్ర-2025 మాసోత్సవాల్లో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఎంపీడీఓ రంగ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో యోగాంధ్ర ట్రైనర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ యోగా వలన ఎటువంటి వ్యాధులు రాకుండా మంచి ఆరోగ్యం పొందవచ్చని ప్రతి ఒక్కరు దినసరి కార్యక్రమంలో యోగాసనాలు తప్పనిసరిగా చేయాలని అన్నారు. అనంతరం వివిధ రకాల యోగసనాలు చేశారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఎస్.జిలాని,ఆయుర్వేద వైద్యుడు ఎం.అవినాష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహానాడుకు తరలి వెళ్లిన తెలుగుతమ్ముళ్లు



**పొన్నలూరు, మే28, ప్రభాతవార్త**
వైఎస్సార్ కడప జిల్లాలో గత రెండు రోజులుగా జరుగుతున్న తెలుగుదేశంపార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనేందుకు మండలం నుంచి అధిక సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. రెండవ రోజైన బుధవారం నాడు మండల కేంద్రమైన పొన్నలూరు నుంచి పొన్నలూరు మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్‌తో పాటు గుంటూరు శ్రీనివాసులు, పల్లపోతు వెంకటరావు,పల్లపోతు మాధవరావు,మండవ మాధవరావు,మండవ కృష్ణారావు, మోతుకూరు మనోజ్‌కుమార్, కాటేపల్లి గణేష్, గడ్డం మురళి, కొండపి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మీడియా సెల్ కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య చౌదరి తదితరులు మహానాడు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఊరికి ఉపకారం.. యువకుడి స్పూర్తి మెరిపించింది

**- గిరిజనుల ఇళ్లల్లోకి వర్షపు నీరు**

**- 50 వేల సొంత ఖర్చుతో అసౌకర్యం తొలగించిన ఐనేని నాగమల్లిఖార్జున**




**పెద్దదోర్నాల, మే28, ప్రభాతవార్త**
మౌలిక వసతుల అభావము గిరిజనులను వేధిస్తుంది. ఇటీవల కురుస్తున్న వర్షాలతో గిరిజనుల ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. వర్షం బాధలు తెచ్చి పెట్టింది. దీంతో గిరిజనులు పడుతున్న అవస్థలు అన్ని ఇన్ని కావు. అది ఎక్కడో కాదు పెద్దదోర్నాల మండలంలోని చిన్న గుడిపాడు గ్రామ పంచాయ భ్రమరాంబ చెంచుగిరిజన కాలనీ. మా పంచాయతీ మా ఊరి ప్రగతి ఏమిటని ఆలోచించాడు చిన్న గుడిపాడు గ్రామానికి చెందిన ఐనేని నాగమల్లిఖార్జున. ఆలోచన వచ్చిందే తడవు భ్రమరాంబ చెంచు కాలనీ వర్షపు నీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్యం కళ్లలో గిర్రున తిరిగింది. భ్రమరాంబ చెంచు కాలనీ వాసుల సమస్యను కళ్లారా చూసిన ఐనేని నాగమల్లిఖార్జున హృదయం చెలించింది. స్పందించిన ఐనేని మల్లిఖార్జున ఏదో తనకున్నంత దాంట్లోనే పరోపకారం చేయాలనుకున్నాడు. ఊరికి ఉపకారం చేసి మేలని భావించాడు. ఆలోచన వచ్చిందే తడవు 50 వేల రూపాయల తన సొంత నిధులతో భ్రమరాంబ చెంచు కాలనీలో ఇళ్లలో వర్షపు నీరు చేరి ఇబ్బందులు పడుతున్న దుస్థితి నుండి కాలనీకి మట్టి తోలించి మెరక చేసి సౌకర్యం కల్పించారు. ప్రభుత్వం నుండి వచ్చేపథకాలను ఉపయోగించు కుంటూనే అవసరమైన సమయంలో ఆ పథకాలు రావడం ఆలస్యమైనప్పుడు వాటి కోసం కూడా ఎదురు చూడకుండా తనవంతుగా చిన్న గుడిపాడు పంచాయతీలో చిన్న సేవ కార్యక్రమాలు చేసి ఆదర్శంగా నిలిచాడు. ఈ సహాయక కార్యక్రమాలలో ఆ గ్రామానికి చెందిన దొడ్డ శేషాద్రి, దొడ్డ రాజబాబు, కామేపల్లి కృష్ణమూర్తి, వడ్లమూడి శ్రీను, శివ తదితరులు తమ వంతు సహకారం అందిస్తూ ఐనేని మల్లిఖార్జునకు చేదోడు వాదోడుగా నిలిచారు. యువకుడు స్పూర్తితో కూడా గ్రామ అభివృద్ధి సాధిస్తుందని ఆశిద్దాం.

## తక్కెళ్లపాడులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం టి.తక్కెళ్లపాడు గ్రామ సచివాలయంలో బుధవారం నాడు ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపాడు గ్రామ మాజీ టీడీపీ అధ్యక్షులు నలమోతు లక్ష్మీనారాయణ, టీడీపీ నాయకులు నేతి రాజేష్, టి.చిన్నమాధవరావు, జి.హరికృష్ణ, పి.లోకేష్, కే.నరసింహారావు, ఎం.సుబ్బాయమ్మ,సచివాలయం సిబ్బంది అరుణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ప్రతి రోజు యోగాతో ఆరోగ్యం




**వెలిగండ్ల, మే28, ప్రభాతవార్త**
ప్రతి రోజు యోగాతో ఆరోగ్యవంతులుగా జీవించవచ్చు అని మండల ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా బుధవారం తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా రెండో రోజు బుధవారం ఉదయం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఎంపీడీఓ షేక్ మహబూబ్‌బాషా ఆధ్వర్యంలో యోగా శిక్షణ తరగతులు నిర్వహించారు. యోగా శిక్షకులచే ఉద్యోగులకు, ప్రజలకు యోగాంధ్ర అవగాహన కార్యక్రమం జరుపబడింది. ఈ సందర్భంగా యోగా శిక్షకులు మాట్లాడుతూ సెల్ ఫోన్ వినియోగం పెరిగి ప్రతి ఒక్కరూ ఒత్తిడికి గురవుతున్నారని, అందువలన ప్రతి రోజు కొంత సేపు యోగా చేయాలన్నారు. ఎంత ఒత్తిడి ఉన్న ప్రజలు క్రమం తప్పకుండా యోగా, వాకింగ్ చేయాలన్నారు. అనంతరం వివిధ శాఖల ఉద్యోగుల చేత యోగాసనాలు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, డిప్యూటీ ఎంపీడీఓ ఒంగోలు అన్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి



**వెలిగండ్ల, మే28, ప్రభాతవార్త**
నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు మాజీ ముఖ్యమంత్రి నట సార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు కేవలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో మండల హెడ్ క్వార్టర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. వృద్దులకు, వికలాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సానా జయపాల్‌రెడ్డి, సోము సొడారెడ్డి, మరపగుంట్ల, గన్నవరం గోకులం పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, చందా కాశీరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లురెడ్డి, అనిశెట్టి సుబ్బారావు, పందు, నాయకులు కామిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, సందడి మల్లిఖార్జునరెడ్డి, తాళ్లూరి రమణయ్య, బండి శ్రీనివాసులు, తోపుదు శ్రీను, చెన్నకేశవరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు జాతి ఖ్యాతి పెంచిన నాయకుడు ఎన్టీఆర్



**మార్కాపురం, మే28, ప్రభాతవార్త**
తెలుగు జాతి ఖ్యాతిని పెంచిన నాయకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లిఖార్జునరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా దోర్నాల బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగువారి ఆత్మగౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి కేవలం 9 నెలల కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన మహానేత ఎన్టీఆర్ అని మన సేవలను కొనియాడారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు డాక్టర్ మౌలాలి మాట్లాడుతూ వాటి రోజులలోనే సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టిన ఎన్టీఆర్ వీరు తెలుగు రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని ఆయన ఆశ స్పూర్తి నేటి నాయకులకు మార్గదర్శకం కావాలని అన్నారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి కార్యకర్తలు, అభిమానులు పుట్టిన రోజు సంబరాలను నిర్వహించారు. అనంతరం కడపలో జరిగే మహానాడు రెండో రోజు కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పఠాన్ ఇబ్రహీం ఖాన్, సయ్యద్ గఫార్, సయ్యద్ వలి, లఘువరపు శ్రీనివాస్, నాగూర్ వలి, హుస్సేన్ ఖాన్, నూరుల్లా, నాలి కొండయ్య యాదవ్, లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు తిరుపతి ట్రైన్‌ను అరుణాచలం వరకు పొడిగించాలి

**- డీఆర్‌యుసీసీ సభ్యుడు గాయం వెంకటనారాయణరెడ్డి**



**మార్కాపురం, మే28, ప్రభాతవార్త**
మార్కాపురం రోడ్డు రైల్వే స్టేషన్‌లో మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని గుంటూరు డివిజన్ రైల్వే డీఆర్‌యుసీసీ సభ్యుడు గాయం వెంకట నారాయణరెడ్డి కోరారు. గుంటూరులోని డీఆర్‌ఎం కార్యాలయంలో గల కొండవీడు కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం సాయంత్రం జరిగిన డీఆర్‌యుసీసీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. గుంటూరు నుండి తిరుపతి వెళ్లే రైలును అరుణాచలం వరకు పొడిగించాలని, మార్కాపురం పట్టణంలోని ప్రయాణికుల సౌకర్యార్థం స్టేషన్ పడమర దిక్కున టికెట్ బుకింగ్ కౌంటర్‌తో పాటు పార్కింగ్ ఏరియాను ఏర్పాటు చేయాలని కోరారు. శ్రీశైలం వెళ్లే యాత్రికుల సౌకర్యార్థం ప్రస్తుతం ఉన్న పార్కింగ్ స్థలంలో జీపు కార్ స్టాండ్ ఏర్పాటు చేసి మరిన్ని కార్లకు అనుమతులు మంజూరు చేయాలని కోరారు. జోనల్ రైల్వే యూజర్స్ కన్సల్టేటివ్ కమిటీ సౌత్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ సభ్యుల ఎన్నికల గాయ వెంకట నారాయణరెడ్డి, జేఆర్‌యుసీసీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. మార్కాపురం పట్టణానికి చెందిన జీవీ నారాయణరెడ్డి డీఆర్యుసీసీ సభ్యుల ఓటింగ్ పక్రియ ద్వారా జెడ్‌ఆర్‌యుసీసీ మెంబర్‌గా ఎన్నిక అవడం పట్ల పలువురు అభినందించారు. ఈ సభ్యుని ఎన్నికతో గుంటూరు డివిజన్లోని రైల్వే ప్రయాణికుల సమస్యలను సికింద్రాబాద్‌లోని జోనల్ కార్యాలయంలో జరగబోయే సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లవచ్చని నారాయణరెడ్డి తెలిపారు.

## ఘనంగా జరుగుతున్న వేసవి శిక్షణా తరగతులు



**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**
సంతనూతలపాడు గ్రంధాలయం నందు బుధవారం నాడు 26వ రోజు వేసవి శిక్షనా తరగతులు ఘనంగా నిర్వహించారు. వేసవి శిక్షణా తరగతులలో భాగంగా విద్యార్థులతో పుస్తక కథలు చెప్పించడం, వినిపించడం, క్యారమ్, స్నేక్, లుడో ఆటలు ఆడించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ ఎ.కరుణాకరన్‌రావు గ్రంథపాలకుడు కే.సత్యనారాయణ తదితరులు మాజీముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం డాక్టర్ ఏ.కరుణాకరన్‌రావు మాట్లాడుతూ నందమూరి తారకరామారావు సినీ,రాజకీయ రంగంలో రాణించారన్నారు. ఈ కార్యక్రమాన్ని గ్రంధపాలకులు కే.సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు ఘనంగా మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు నిర్వహించారు. మండల పరిషత్ అడ్మినిస్ట్రేటీవ్ ఆఫీసర్ జి.శారద కుమారి, సంతనూతలపాడు మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ తదితరులు ఎన్టీఆర్ చిత్రపటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వాసంతి, టీడీపీ నాయకులు యల్లమంద, మండల పరిషత్, ఎన్ఆర్‌ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. అంతకు మునుపు సంతనూతలపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్ కుమార్ దీనిని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, గ్రామ టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పి.నారాయణస్వామి చౌదరి, కొప్పోలు శ్రీనివాసరావు, మార్పుడి జనార్ధన్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంతనూతలపాడులో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు ఘన నివాళులు



**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**
సంతనూతలపాడు గ్రామంలో బుధవారం నాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంతనూతలపాడు బస్టాండ్ సెంటర్ వద్ద గల ఎన్టీఆర్ చిత్రపటానికి సంతనూతలపాడు గ్రామ టీడీపీ అధ్యక్షులు బొడ్డు శంకర్‌బాబు, నీటి సంఘాల అధ్యక్షులు చెరుకూరిశ్రీనివాసరావు,మన్నం రంగనాయకమ్మలు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల టీఎన్‌టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు పావులూరి నారాయణస్వామి చౌదరి, కొప్పోలు శ్రీనివాసరావు, గుర్రంకృష్ణ, సాదినేని సుబ్బారావు, కే.ఆంజనేయులు, మట్టా పోలిశెట్టి, బి.నాగార్జున, మార్పుడి జనార్ధన్, ఆర్.జార్జి, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన నాగమల్లేశ్వరరెడ్డి



**తాళ్లూరు, మే28, ప్రభాతవార్త**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తూర్పు గంగవరం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు, అడ్వకేట్ భీమిరెడ్డి నాగమల్లేశ్వరరెడ్డి కలిశారు. తాడేపల్లిలోని కార్యాలయంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి లాయర్లు ఎదుర్కొంటున్న సమస్యలను జగన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే పలు విషయాలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర వైసీపీ లీడల్ సెల్ ప్రెసిడెంట్ మనోహరరెడ్డి, ఒంగోలు అసెంబ్లీ ఇన్‌ఛార్జీ చుండూరి రవిబాబు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నగరికంటి శ్రీనివాసరావు, ఒంగోలు అసెంబ్లీ లీగల్ సెల్ ప్రెసిడెంట్ ధర్నాసి హరిబాబు, ఒంగోలు సిటీ లీగల్ సెల్ అధ్యక్షుడు కాకుంటూరి సంపత్‌కుమార్, జిల్లా లీగల్ సెల్ సభ్యులు కత్తి కోటేశ్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## మస్తానయ్య ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**మార్కాపురం, మే28, ప్రభాతవార్త**
రాష్ట్ర బీసీ నాయకులు దూదేకుల మస్తానయ్య కార్యాలయంలో బుధవారం స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దూదేకుల మస్తానయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మ గౌరవం కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి దేశ విదేశాలలో తెలుగువారి ఖ్యాతిని పెంపొందించారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలే లక్ష్యంగా నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన కొనసాగిస్తూ ముందుకు వెళ్తున్నారని ఆయన అన్నారు. మహానాడుకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలి వెళ్లడం జరిగిందని రాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం లోకేష్ అని, అందువల్ల టీడీపీ క్యాడర్ అంతా యువనేత లోకేష్ పార్టీ పగ్గాలు చేపట్టాలని ఆశిస్తుందని టీడీపీ రాష్ట్ర నాయకులు దూదేకుల మస్తానయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో బొంబాయి వలి, పందిళ్ళ నారాయణ, గురవయ్య, హుస్సేన్, కాశీం, మీరావలి, కాశీం, సుబ్బారావు, కాశి, మల్లి, ప్రసాద్, వెంకట ప్రసాద్, విద్యా సాగర్, శివ నారాయణ, మల్లిఖార్జున, సత్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జూన్ 1న శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవం

**గిద్దలూరు, మే 28, ప్రభాతవార్త**
గిద్దలూరు మండలంలోని ముండ్లపాడు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తల్లి తిరుణాళ్ళ మహోత్సవంను జూన్ 1వ తేదీన నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుణాళ్ళ మహోత్సవం సందర్భంగా అదేరోజు మధ్యాహ్నం గిద్దలూరు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మార్తాల వెంకట సుబ్బారెడ్డి సహకారంతో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

**తిరుణాళ్ళ మహోత్సవం సందర్భంగా ఆరుపళ్ల సైజు విభాగం ఎడ్ల బండలాగుడు పోటీలు :**
మండలంలోని ముండ్లపాడు గ్రామంలో జూన్ 1వ తేదీన శ్రీశ్రీశ్రీ అంకాళమ్మ తిరుణాళ్ళ మహోత్సవం సందర్భంగా ఆరుపళ్లసైజు విభాగం ఎద్దులకు బండలాగుడు పోటీలు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.30వేలు, రెండవ బహుమతి రూ.25వేలు, మూడవ బహుమతి రూ.20వేలు, నాల్గవ బహుమతి రూ.15వేలు, ఐదవ బహుమతి రూ.10వేలు, ఆరవ బహుమతి రూ.5వేలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ తిరుణాళ్ళ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలందరు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాలను జయప్రదం చేయాలని వారు కోరారు.

## తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలలా ఇనుమడింపజేసిన శక్తి ఎన్టీఆర్



**అర్ధవీడు, మే 28, ప్రభాతవార్త**
తెలుగుజాతి కీర్తిని ప్రపంచ నలుమూలలా ఇనుమడింపజేసిన మహోన్నతమైన శక్తి స్వర్గీయ నందమూరి తారక రామారావు అని అర్ధవీడు తెలుగుదేశంపార్టీ నాయకులు గాదం సంచిరెడ్డి అన్నారు. తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన అర్ధవీడులోని బస్టాండు సెంటర్ నందు బుధవారం ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్గీయ ఎన్‌టి రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు టిడిపి నాయకులు వివి నారాయణ, బిజెపి నాయకులు జివి రమణారావు, ఎస్సై సత్తారు, పలువురు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కొండేపి, మే 28, ప్రభాతవార్త**
తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నందమూరి తారక రామారావు జయంతి వేడుకలను బుధవారం కొండేపిలోని ఎంపిడివో కార్యాలయంలో ఎండిఓ రామాంజనేయులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి చేసిన సేవలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశిల్దార్ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బంది హాజరై ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## బేస్తవారిపేటలో ఘనంగా ఎన్టీఆర్ 102వ జయంతి వేడుకలు



**బేస్తవారిపేట, మే 28, ప్రభాతవార్త**
తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకల సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాల మేరకు బేస్తవారిపేట పట్టణంలో తెలుగుదేశంపార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుదేశంపార్టీని స్థాపించారని ఆయన ఆశయ సాధనకై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ బేస్తవారిపేట పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, మండల టిడిపి అధ్యక్షులు సోరెడ్డి మోహన్‌రెడ్డి,కంభం మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**కురిచేడు, మే28, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు 102వ జయంతి వేడుకలు కురిచేడులో బుధవారం నాడు ఘనంగా జరిగాయి. మండల టీడీపీ శాఖ అధ్యక్షుడు పిడతల నెమిలయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. స్థానిక ప్రధాన సెంటర్‌లో కేక్ కట్ చేసి ఎన్టీఆర్ జోహోర్ అంటూ నినాదాలు చేశారు. ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ మొగల్ మస్తాన్‌వలి, కురిచేడు టౌన్ ప్రెసిడెంట్ మేడం నాగేశ్వరరావు, నాయకులు గొట్టిపాటి వెంకటేశ్వర్లు, పెద్దిరెడ్డి, దాసరి ఏడుకొండలు, కమతం నాగిరెడ్డి, ఆళ్ళ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీటీసీ వెంకటేశ్వరరావు తండ్రి రామాంజనేయులకు మాజీ మంత్రి నాగార్జున ఘన నివాళులు



**సంతనూతలపాడు, మే28, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం ఎండ్లూరు గ్రామంలో బుధవారం స్థానిక ఎంపీటీసీ కే.వెంకటేశ్వరరావు తండ్రి రామాంజనేయులుకు మాజీ మంత్రి మేరుగ నాగార్జున ఘన నివాళులర్పించారు. రామాంజనేయులు చిత్రపటానికి మాజీ మంత్రి నాగార్జున పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జడ్పీటీసీ దుంపా రమణమ్మ, స్థానిక ఎంపీటీసీ కే.వెంకటేశ్వరావు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న డీసీఎంఎస్ ఛైర్మన్



**వెలిగండ్ల, మే28, ప్రభాతవార్త**
టీడీపీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహార్ వివాహ కార్యక్రమానికి డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, నియోజకవర్గ టీడీపీ నాయకులు నారపరెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ భారీ వితరణ

దర్శి, మే 28, ప్రభాతవార్త




కడపలో జరుగుతున్న మహానాడు పండుగలో మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ- లలిత్ సాగర్ దంపతులు బుధవారం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి రూ.5లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ- లలిత్ సాగర్‌లను చంద్రబాబునాయుడు అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ లలిత్ సాగర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తు అయిన తెలుగుదేశం పార్టీ నిర్వహణకు తన వంతు చిన్న పాటి విరాళం అందజేసినట్లు తెలిపారు. రెండు రోజులుగా జరుగుతున్న మహానాడు తనకెంతో స్ఫూర్తినిచ్చిందని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఐటీ విద్యాశాఖ మంత్రి మాకు ఇన్స్పిరేషన్ లీడర్ నారా లోకేష్‌బాబు, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, సీనియర్ నాయకులు, శాసనసభ్యులు, మంత్రులు ప్రసంగాలు ఎంతో ఉత్సాహకరంగా సాగాయి అన్నారు. రాబోయే తరాలకు మహానాడు స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు.

## మహానాడులో బ్లడ్ డొనేషన్ క్యాంపును పర్యవేక్షించిన గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మే28, ప్రభాతవార్త



కడప మహానాడులో రెండో రోజు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ బుధవారం బ్లడ్ డొనేషన్ క్యాంపును పర్యవేక్షించారు. ఆమె వెంట దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ ఉన్నారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్‌లతో కలిసి దర్శి నియోజకవర్గ టీడీపీ నేతలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దర్శి నుండి వెళ్లిన పార్టీ నాయకులు, మహిళలతో కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. వసతులు, భోజన ఏర్పాట్లపై సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో జరుగుతున్న మహానాడు తనకెంతో స్ఫూర్తిగా ఉందని ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ దర్శి నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికిఅందరం కలిసికట్టుగా పని చేయాలని లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మార్కెడ్ యార్డు చైర్మన్ దారం నాగవేణి- సుబ్బారావు, తాళ్లూరు ఎంపీపీ తానికొండ శ్రీనివాసరావు, దర్శి మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, ముండ్లమూరు మండల టీడీపీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, నియోజకవర్గంలోని టీడీపీ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

### టిడిపి జాతీయ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా మరోసారి ఎన్నికైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి శుభాకాంక్షలు - గొట్టిపాటి లక్ష్మీ

దర్శి, మే28, ప్రభాతవార్త



1995 నుంచి 30 ఏళ్లుగా పార్టీ అధ్యక్షుడిగా అసమాన నాయకత్వంతో తెలుగుదేశం పార్టీని దేశంలోనే అగ్రగామి రాజకీయ శక్తిగా తీర్చిదిద్దిన చంద్రబాబు నాయకత్వం అనితరసాధ్యం, చంద్రబాబు నాయకత్వం, విజనరీ ఆలోచనలు, రాష్ట్రాభివృద్ధికి చేస్తున్న కృషి యావత్ తెలుగు జాతికి స్ఫూర్తిదాయకం, ఆయన నాయకత్వంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐక్యంగా పని చేస్తూ రాష్ట్ర ప్రజలకు మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను అందించేందుకు పునరంకితం అవుతామని టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు.

## కడప మహానాడులో దర్శిమండల నాయకులు

దర్శి ,మే28, ప్రభాతవార్త



కడపలో జరుగుతున్నటువంటి తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ, లలిత్ సాగర్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య. దర్శి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, నీటి సంఘం అధ్యక్షులు మానికొండ మల్లిఖార్జునరావు, కైపు నాగార్జునరెడ్డి, రాజ్‌కొండ వెంకటరావు, ఆవుల బాలకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో నారపుశెట్టి పిచ్చయ్య, కామిరెడ్డి వెలుదొండా రెడ్డి, గోవిందరెడ్డి, రమేష్, దర్శి, తాళ్లూరు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ మహానాడులో ముండ్లమూరు మండల నాయకులు

ముండ్లమూరు, మే28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కడప జిల్లాలో మూడు రోజుల పాటు జరుగుతుండగా మూడవ రోజు ముండ్లమూరు మండలం నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దర్శి టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ ఆధ్వర్యంలో ముండ్లమూరు మండల నాయకులు రక్తదానం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు, తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు బేతపూడి రామారావు, నవ్వులూరి అంజయ్య, తాతపూడి తెల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన తహశీల్దార్, ఎంపీడీఓ, ఏపీఎం, ఏపీవో

ముండ్లమూరు, మే28, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వ కార్యక్రమంగా నిర్వహించాలని జీవో విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో బుధవారం ఎన్టీఆర్ చిత్రపటానికి అధికారులు పూలమాలలు వేసి కేకులు కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సునీత, డిప్యూటీ ఎంపీడీఓ ఆర్.జనార్ధన్, సిబ్బంది, వెలుగు ఉపాధి హామీ పథకం కార్యాలయాల్లో ఏపీఎం హనుమంతరావు, ఏపీవో టి.వెంకటరావు, ఈసీ శివరామకృష్ణ, సిబ్బంది ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని సిబ్బందికి సీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతిని ప్రభుత్వ కార్యాక్రమంగా జరపాలని జీవో విడుదల చేసిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ పీఎస్ఆర్ కే.మూర్తి, వీఆర్వోలు, కార్యదర్శులు, ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ జయంతి వేడుక

చీరాల, మే28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి చీరాల బస్టాండ్ సెంటర్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్‌రావు, గుద్దంటి చంద్రమౌళి, గంజి పురుషోత్తం, శ్రీరాం రమేష్, తేలప్రోలు నాగేశ్వరరావు, గుమ్మ వెంకటేష్, నాదెండ్ల కోటేశ్వరరావు, నరాల తిరుపతి రాయుడు, సౌభాగ్యలక్ష్మీ, గోసాల శ్రీను, ఆవుల అశోక్, షేక్ రబ్బాని, విష్ణు మొలకల మధుబాబు, లావేటి తేజ తదితరులు పాల్గొన్నారు. జాండ్రపేట దేశాయిపేట, ఆనుమల్లిపేట ప్రాంతాలలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల సమర్పించి కేక్ కట్ చేశారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

- టీడీపీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తల శుభాకాంక్షల వెల్లువ

కనిగిరి, మే 28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్)జయంతిని పురస్కరించుకుని బుధవారం కనిగిరిలోని టీడీపీ కార్యాలయం అమరావతి మైదానంలో వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఎన్టీఆర్ జయంతిని జాతీయ నాయకుని జన్మదినోత్సవంగా జరుపుకున్నారు. ఈ వేడుకల్లో తెలుగు యువత కనిగిరి అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, రాష్ట్ర మైనార్టీ నేత రోషన్ సంధాని, జిల్లా మైనార్టీ నాయకులు గుడిపాటి ఖాదర్, షేక్ గయాజ్, తాతపూడి బుజ్జి, షేక్ జానీ, పచ్చవ చంద్రశేఖర్, బారే మామ్, నజీముద్దిన్, అంబటి శ్రీనివాసులు, నాగ్, ఇలియాజ్, సామల శ్రీనివాసులు, కరాటే యాసిన్, తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ఆశయాలు మార్గదర్శకాలు అని నాయకులు పేర్కొంటూ ఆయన సేవలను యువతకు చాటి చెప్పే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

### రెండవ రోజు మహానాడులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య

దర్శి ,మే28, ప్రభాతవార్త



కడప జిల్లాలో జరుగుతున్న తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహానాడు కార్యక్రమం మూడు రోజుల పాటు జరుగుతుండగా రెండవ రోజు మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, రామాంజి, కనిగిరి వైస్ ఏఎంసీ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, కనిగిరి తెలుగు యువత కార్యదర్శి తడికమల్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నతమైన వ్యక్తి ఎన్టీఆర్ - ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావు

దర్శి, మే28, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జన్మదినమును రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపధ్యంలో బుధవారం ఎన్టీ రామారావు జన్మదినం సందర్భంగా దర్శి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్సై, వారి సిబ్బంది కలిసి ఎన్టీఆర్ జన్మదినంను స్టేషన్ ఆవరణలో నిర్వహించారు.ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రఘు సత్యనారాయన, సిబ్బంది ఎస్.శ్రీనివాసులు, కాశీం పీరా, ఎన్.శ్రీనివాసులు, నాగరాజు, కే.శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిజమైన దేశభక్తులు కమ్యూనిస్టులే

- సీపీఐ జిల్లా మహాసభల లోగోను ఆవిష్కరించిన ఆహ్వాన సంఘం అధ్యక్షులు గుండారెడ్డి

దర్శి, మే28, ప్రభాతవార్త



నిజమైన దేశభక్తులు, ప్రజా సేవకులు కమ్యూనిస్టులే అని గౌతమి విద్యాసంస్థల చైర్మన్ ఆహ్వాన సంఘం అధ్యక్షులు కే.గుండారెడ్డి అన్నారు. సీపీఐ 17వ జిల్లా మహాసభల లోగోను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుండారెడ్డి మాట్లాడుతూ దర్శిలో జిల్లా మహాసభలు జరపడం శుభ పరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్‌బాబు, సీపీఐ నాయకులు కరుణానిధి, రామాంజి యాదవ్, సింగరకొండ శ్రీను, జూపల్లి కోటేశ్వరరావు, కల్లూరి పెద్ద ఆంజనేయులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దేశ ప్రపంచస్థాయిలో మొదటి స్థానంలో నిలపడమే ఎన్టీఆర్‌కు ఘననివాళి

ఒంగోలు, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశ ప్రపంచ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడమే స్వర్గీయ నందమూరి తారక రామారావుకి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురష్కరించుకుని బుధవారం ఉదయం ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్లో గల



నందమూరి తారక రామారావు విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, పీడీసీసీ బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేషు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని ఈ రోజు వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వీరి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించారన్నారు. వీరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన సేవలను, సినీ రంగ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అభివృద్ధి పథంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలపడమే వారికి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

## వెలిగండ్ల మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ వివాహ వేడుకలో పాల్గొన్న మండల నాయకులు

కనిగిరి, మే28, ప్రభాతవార్త



వెలిగండ్ల మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజహర్ వివాహ వేడుకల్లో కనిగిరి టౌన్ క్లస్టర్ ఇన్‌ఛార్జ్, తెలుగు యువత అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో అంజినాయుడు, ఇలియాజ్, జిలాని, నాగ(పాతూరు), ఖాదర్ వలి, షాహుల్, మన్సూర్ తదితరులు ఉన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలపై నిర్లక్ష్యం

- కనిగిరి ఐసీడీఎస్ కార్యాలయంలో జరగని ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కనిగిరి, మే28, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ స్థాపకులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) జయంతిని బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాల్లోనూ ఈ వేడుకలు నిర్వహించాల్సిందిగా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసినప్పటికి, కనిగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో మాత్రం ఈ ఉత్తర్వులను విస్మరించినట్లు తెలిసింది. ఈ కార్యాలయంలోని ఉన్నతాధికారులు, సిబ్బంది ఎవరు ఎన్టీఆర్ జయంతి వేడుకలను నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఏకంగా కార్యాలయ ప్రాంగణంలో ఎటువంటి ఏర్పాట్లు లేకపోవడం, జయంతి సందర్భంగా ఎలాంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం ప్రజల్లో తీవ్ర విమర్శలకు దారితీసింది. ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన అమలులో నిర్లక్ష్యం వహించడం బాధాకరమని స్థానిక ప్రజలు, తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వంటి మహానుబావుడి సేవలను గుర్తించకపోవడం, ప్రభుత్వ ఉత్తర్వులు పట్టించుకోకపోవడం ఐసీడీఎస్ అధికారులపై ఆరోపణలకు దారి తీస్తోంది. ఈ విషయంపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ప్రభుత్వ ఉత్తర్వులు ఐసీడీఎస్ కార్యాలయంలో అమలు జరిగే విధంగా చొరువ చూపాలని ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు కోరుతున్నారు.

## ఇంటింటికి రేషన్ సరఫరా వ్యవస్థను కొనసాగించాలి

- దద్దాల నారాయణయాదవ్

కనిగిరి, మే28, ప్రభాతవార్త



పేదల ఇంటి ముంగిటకు నిత్యవసర సరుకులను చేరవేస్తున్న ఎండీయు వాహనాలను రద్దు చేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయం పట్ల కనిగిరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకర్లతో మాట్లాడుతూ పేదల సంక్షేమానికి మంగళం పాడే దిశగా కూటమి అడుగులు వేస్తోంది. వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన ఇంటింటికి రేషన్ పంపిణీ విధానాన్ని దేశమంతా మెచ్చుకుంది. పంజాబ్ వంటి రాష్ట్రాలు కూడా ఈ పథకం అమలులో స్ఫూర్తి పొందాయి అని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రవేశపెట్టి ఎండీయు వాహనాల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కార్డుదారులకు ఇంటి వద్దకే రేషన్ సరుకులు అందుతున్నాయని, ఇది అదనపు ఖర్చుగా చూపడం దుర్మార్గమన్నారు. కనిగిరి నియోజకవర్గంలోనే 217 రేషన్ షాపులకు 56 ఎండీయు వాహనాలు సేవలందిస్తున్నాయని తెలిపారు. 72 నెలల అగ్రిమెంట్ ఉన్నా ఇంకా 18 నెలల కాలపరిమితి మిగిలి ఉన్నప్పటికి ప్రభుత్వం ఎండీయు ఆపరేటర్లను తొలగించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా 9,260 మంది ఆపరేటర్ల జీవనోపాధిపై ముప్పు పొంచి ఉందన్నారు. ఇంటి వద్దకే రేషన్ పంపించాలన్న ఉద్దేశం ప్రజలకు మేలు చేయడమే. కానీ మద్యం మాత్రం డోర్ డెలివరీ చేస్తున్న ప్రభుత్వానికి ఇది మిగులుతున్న భారంగా కనిపిస్తోంది. ఇది పూర్తిగా రాజకీయ కుట్ర అని దద్దాల మండిపడ్డారు. ఇంటింటికి రేషన్ పంపిణీ వ్యవస్థను కొనసాగించాల్సిందే అని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే ఉద్యమం తప్పదన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నాగులుప్పలపాడు, మే28, ప్రభాతవార్త




నాగులుప్పలపాడులో టీడీపీ పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఆ పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ మాఎళ్ళ వెంకట శేషయ్య, కార్యకర్తలతో కలిసి ఎన్టీఆర్ జయంతి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అమ్మనబ్రోలులో:**



స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అమ్మనబ్రోలు గ్రామంలో గ్రామ టీడీపీ నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్, నియోజకవర్గ రైతుల అధ్యక్షులు ఇంటూరి శ్రీనివాసరావు, గ్రామ టీడీపీ అధ్యక్షులు రాజారావు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఈదర కృష్ణారావు, మండల కోశాధికారి మెట్టు సుబ్బయ్య నాయుడు, యూనిట్ ఇన్‌ఛార్జ్ పాండురంగారావు, కోయూనిట్ ఇన్‌ఛార్జ్ ఈదర అమర్, మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌బేగ్, బాపట్ల ఎస్టీ సెల్ కార్యదర్శి మిర్యాల రమణ, ఎస్సీ నాయకులు స్వర్ణ కిషోర్‌బాబు, పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

**మద్దిరాళ్లపాడులో:**



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 102వ జయంతి వేడుకలను మద్దిరాళ్లపాడు గ్రామంలో పార్టీ శ్రేణులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి అనంతరం ఆయనకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు షేక్ ఖాజావలి, గ్రామ పార్టీ అధ్యక్షులు పెనుబోతు సునీల్, మాజీ సర్పంచ్ నెప్పల కృష్ణమూర్తి, తాళ్లూరి కృష్ణమూర్తి, యువ నాయకులు తాళ్లూరు ఆంజనేయులు, పున్నయ్య, రంగారావు, నెప్పలి శివ తదితులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయండి

దర్శి, మే 28, ప్రభాతవార్త

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంను పురష్కరించుకుని దర్శిలోని కురిచేడు రోడ్డులోగల ఎన్టీఆర్ పల్లె వనం పార్కు నందు ఈనెల 27వ తేదీ నుండి 31వ తేదీ వరకు యోగ ట్రైనర్ గొర్రెపాటి వేణు ఆధ్వర్యంలో 45 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. కావున పట్టణ పరిధిలో ఆసక్తి గల వారు యోగా కార్యక్రమం మీ దగ్గర లో గల సచివాలయం నందు లేదా పురపాలక సంఘ కార్యాలయం నందు రిజిస్టర్ చేసుకుని వచ్చే నెల 21వ తేదీ యోగ కార్యక్రమాన్ని నిర్వహించనున్నందున ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని దర్శి మున్సిపల్ కమీషనర్ మహేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

**పురపాలక సంఘము - చీరాల**

ఇ-ప్రొక్యూర్మెంటు టెండరు నోటీసు నెం.2/2025 25/ jto తేది: 27.05.2025

పనుల సంఖ్య :13 విలువ రూ.215.51 లక్షలు

1. ఇ-ప్రొక్యూర్మెంట్ మార్కెట్‌లో బిడ్ డాక్యుమెంట్లు లభ్యత ది.28-05-2025 ఉదయం గం॥ 10.30 నుండి ది.11-06-2025 ఉదయం గం॥ 11.00వరకు
2. బిడ్ డాక్యుమెంట్లు స్వీకరించు ఆఖరి తేది.11-06-2025 సాయంత్రం గం॥ 4.00 వరకు మరియు తెరచు తేది.11-06-2025 సాయంత్రం గం॥ 4.30కు

కమీషనరు, చీరాల మునిసిపాలిటి, చీరాల ఫోన్ నెంబరు: 9849906605

తదుపరి వివరముల కొరకు www.apeprocuremen.gov.in నుండి పొందగలరు.

కమీషనరు, పురపాలక సంఘము - చీరాల

29-5Pg5.qxd:29-5Pg5.qxd 01/01/01 10:39 AM Page 1



# ప్రభుత్వ ఏర్పాటుకు 44 మంది ఎమ్మెల్యేలు సిద్ధం



## గవర్నర్‌కు వినతిపత్రం

## మణిపూర్‌లో కొత్త రాజకీయం

**ఇంఫాల్, మే 28:** మణిపూర్‌లో తీవ్రతరం అవుతున్న ఆర్థిక, రాజకీయసంక్షోభం రోజుకో కొత్తమలుపు తిరుగుతోంది. మణిపూర్ ప్రభుత్వం పేరును చెరిపివేసిన భద్రతా బలగాల చర్యలతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేసారు. మరోపక్క మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ రాజీనామాతో ప్రస్తుతం రాష్ట్రపతి పాలన కొనసాగుతోంది. ఇపుడు ఒక్కసారిగా రాజకీయాలు మారిపోయాయి. 44 మంది ఎమ్మెల్యేలు మణిపూర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని రాష్ట్రగవర్నర్ అజయ్‌కుమార్ భల్లాను కలిసి వినతిపత్రం ఇచ్చారు. బిజెపిఎమ్మెల్యే థోక్‌చోమ్ రాధేశ్యాంసింగ్ తాము ప్రభుత్వం ఏర్పాటుచేస్తామని గవర్నర్‌ను కలిసి తెలిపారు. బిజెపినుంచి ఎనిమిదిమంది ఎమ్మెల్యేలు, మేఘాలయ సిఎం కోన్రాడ్ సంగ్మా ఎన్‌పిపినుంచి ఒకరు, మరొకరు స్వతంత్ర ఎమ్మెల్యేకూడా ఉన్నారు సపమ్ నిషికాంతసింగ్ స్వతంత్ర ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ పాపులర్‌ప్రభుత్వం ఏర్పాటుకోసం గవర్నర్‌ను కలిసి విజ్ఞప్తిచేసినట్లు తెలిపారు. మణిపూర్ శ్రేయస్సుకోసమే ఎమ్మెల్యేంతా కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధం అవుతున్నారని చెప్పారు. 22 మంది ఎమ్మెల్యేలు సంతకాలున్న పత్రాన్ని గవర్నర్‌కుఇచ్చామని తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీకి సైతం ఇదే పత్రం ఇచ్చామన్నారు. ఇక్కడ అందరూ లేకపోయినా అందరూ మాతోనే ఉన్నారని అందరూ తమకు మద్దతు తెలుపుతారని వీరంతా కూడా పాపులర్ ప్రభుత్వం ఏర్పాటుకావాలని, మణిపూర్‌ప్రజల శ్రేయస్సుకోసం ఈ ప్రభుత్వం ఏర్పాటుకావాలని కోరుతున్నారని స్వతంత్ర ఎమ్మెల్యే చెప్పారు. 60 మంది సభ్యులున్న అరుణాచల్ అసెంబ్లీలో 44 మంది ఎమ్మెల్యేలు ప్రభుత్వం ఏర్పాటుకు మద్దతిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బిజెపి సిఎం ఎన్ బీరేన్‌సింగ్ గవర్నర్‌ను రాజ్‌భవన్‌లో కలిసిన తర్వాత ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. సింగ్ గవర్నర్ భల్లాను కలిసి రాష్ట్రంలో కొనసాగుతున్న అశాంతిపై చర్చలుజరిపారు. రెండురోజుల ముందు మైయిటీ గ్రూప్ కోఆర్డినేటింగ్ కమిటీ ఆన్ మణిపూర్ ఇంటిగ్రిటీ కోకోమి గవర్నర్‌ను బాయ్‌కాట్‌చేయాలని పిలుపునిచ్చింది. ఈ పిలుపును అనుసరించి ప్రజలు ర్యాలీలు, కొవ్వొత్తుల ర్యాలీలు నిర్వహించారు. అలాగే కొన్ని చోట్ల బైఠాయింపు జరిపి నిరసనలు తెలిపారు. ప్రభుత్వరంగంలోని బస్సులపైపేర్లను తొలగించాలని చెప్పడంపై వీరంతా భగ్గుమంటున్నారు. రాష్ట్రప్రభుత్వం ఈసంఘటనపై దర్యాప్తునకు ఆదేశించింది. కోకోమి ఈ సంఘటన వెనుక ఉన్నట్లు గుర్తించారు. గవర్నర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని, ప్రధాన కార్యదర్శి పికెసింగ్, భద్రతా సలహాదారు కుల్‌దీప్ సింగ్, డిజిపి రాజీవ్‌సింగ్ ఈ సంఘటనలకు బాధ్యత వహించి రాజీనామాచేయాలని కోరారు. గడచిన ఫిబ్రవరి 13నుంచి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన కొనసాగుతున్న సంగతి తెలిసిందే. 2023 మే 3వ తేదీనుంచి ఉధృతంగా జరుగుతున్ననిరసనలు 250 మందివరకూ చనిపోగా 60వేలమందికిపైగా నిరాశ్రయులయ్యారు.



## 51వ రాష్ట్రంగా చేరితే

# కెనడాకు గోల్డెన్‌డోమ్ ఫ్రీ!

## ట్రంప్ భారీ ఆఫర్

**వాషింగ్టన్, మే 28:** భూమి, అంతరిక్షం నుంచి అమెరికా గగతలంపై నిఘా ఉంటేందుకు అత్యంత ఆధునిక రక్షణ కవచం గోల్డెన్ డోమ్‌ను రెడీ చేసేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే ఈ ప్రాజెక్ట్‌లో చేరేందుకు కెనడా కూడా ఆసక్తి కనబర్చింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందిస్తూ, 51వ రాష్ట్రంగా చేరితే, గోల్డెన్ డోమ్‌ను ఉచితంగా పొందొచ్చని పేర్కొన్నారు. లేదంటే 61 బిలియన్ డాలర్లు ఖర్చు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ విషయాన్ని తన సొంత సోషల్‌మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు.

మా అద్భుతమైన గోల్డెన్‌డోమ్ వ్యవస్థలో భాగం కావాలంటే కెనడాకు 61 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందని చెప్పా. కానీ, అమెరికాకు 51వ రాష్ట్రంగా మారితే దీనికి జీరో డాలర్లు ఖర్చువుతాయి. వారు ఈ ఆఫర్‌ను పరిశీలుస్తున్నారని ట్రంప్ పోస్ట్ చేశారు. ట్రంప్ వ్యాఖ్యలపై కెనడా నుంచి ఎటువంటి స్పందన రాలేదు. గోల్డెన్ డోమ్‌కు 175 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుంది. గోల్డెన్ డోమ్ వ్యవస్థ భూమి, అంతరిక్షం నుంచి అమెరికా గగనతలంపై నిఘా ఉంచుతుంది. తమ దేశం వైపు వచ్చే క్షిపణులు, ఇతర ముప్పులను ముందుగానే గుర్తిస్తుంది. చాలావరకు అవి టేకాఫ్ అవ్వక ముందే లేదా మార్గమధ్యలోనే వాటిని ధ్వంసం చేసే సత్తా గోల్డెన్ డోమ్ వ్యవస్థకు ఉంటుంది. ఈ వ్యవస్థలో అంతరిక్షం నుంచి ప్రయోగించే ఇంటర్ సెప్టర్ల నెట్‌వర్క్ అత్యంత కీలకం. వీటిల్లో లేజర్ ఆయుధాలు కూడా ఉండే అవకాశాలు ఉన్నాయి.

ఇదొక రకంగా రోనాల్డ్ రీగన్ ప్రతిపాదించిన స్టార్ వార్స్ వ్యవస్థ లాంటిదే. యూఎస్ విశాలమైన దేశం కాబట్టి అన్ని నగరాలు గోల్డెన్ డోమ్ కింద కవర్ అవ్వాలంటే అంతరిక్షంలో ఇంటర్‌సెప్టర్లతో ఓనెట్‌వర్క్‌నే సృష్టించాల్సి ఉంటుందని బ్రూకింగ్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ఫారెన్ పాలసీ ప్రోగ్రామ్ పరిశోధన విభాగం డైరెక్టర్ మిషెల్ ఓ హన్‌లోన్ వెల్లడించారు. లేజర్లను అంతరిక్షంలోకి పంపడం అంత తేలికైన విషయం కాదన్నారు. అందుకోసం భారీగా ఇంధనం, అద్దాలు, ఇతర సామగ్రిని భారీ మొత్తంలో అంతరిక్షంలోకి పంపాల్సి ఉంటుందన్నారు.

కాగా, గోల్డెన్ డోమ్‌ను చైనా, రష్యా, ఇరాన్, ఉత్తర కొరియా నుంచివచ్చే ముప్పులను ఎదుర్కోవడం కోసమే రెడీ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను చైనా, రష్యా తీవ్రంగా వ్యతిరేస్తున్నాయి. ఇవి తీవ్రస్థాయిలో అస్థిరతలను సృష్టిస్తాయని, అంతరిక్షాన్ని యుద్ధ క్షేత్రంగా మార్చేస్తుందని ఆయా దేశాలు మండిపడుతున్నాయి.

# హార్వర్డ్ వర్సిటీకి ట్రంప్ మరోషాక్

## 100 మిలియన్ డాలర్ల కాంట్రాక్టు రద్దు

**వాషింగ్టన్, మే 28:** హార్వర్డ్ యూనివర్సిటీకి డోనాల్డ్ ట్రంప్‌నేతృత్వంలో అమెరికా ప్రభుత్వం వరుస షాక్‌లు ఇస్తోంది. ఇప్పటికే వర్సిటీపై పలు ఆంక్షలు విధించిన ట్రంప్ సర్కారు తాజాగా సంచలన నిర్ణయం తీసుకుంది. హార్వర్డ్ విశ్వవిద్యాలయంతో కుదుర్చుకున్న 100 మిలియన్ డాలర్ల విలువైన కాంట్రాక్ట్‌లను రద్దు చేసుకోవాలని ట్రంప్ యంత్రాంగం ఆదేశించినట్లు ఓ సీనియర్ అధికారి తెలిపారు. కాంట్రాక్ట్‌లను సమీక్షించి ప్రత్యామ్నాయ సంస్థలను ఎంపిక చేయాలని సాధారణ పరిపాలన శాఖ ఒక ముసాయిదా లేఖను పంపిందని చెప్పారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంతో తొమ్మిది ఏజెన్సీలు 30 కాంట్రాక్ట్‌లు కుదుర్చుకున్నట్లు మరో అధికారి తెలిపారు. అందులో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోంల్యాండ్‌కు చెందిన అధికారులకు ఎగ్జిక్యూటివ్ శిక్షణ కాంట్రాక్ట్ కూడా ఉందని చెప్పారు. కాంట్రాక్ట్‌ల విలువ 100 మిలియన్ డాలర్లు వరకు ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ట్రంప్ సర్కార్ హార్వర్డ్, కొలంబియా, బ్రౌన్ సహా తొమ్మిది ప్రముఖ విశ్వవిద్యాలయాలకు 2.6 బిలియన్ డాలర్ల ఫెడరల్ గ్రాంట్లను రద్దు చేసింది.

# మోడీకి చెంచాగిరీ చేస్తున్న శశిథరూర్



## కాంగ్రెస్‌నేత ఉదిత్‌రాజ్ ధ్వజం

**న్యూఢిల్లీ, మే 28:** కాంగ్రెస్ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఇప్పుడు సొంత పార్టీ నేతల నుంచే తీవ్ర వ్యతిరేకతను ఎదుర్కొంటున్నారు. అఖిలపక్ష బృందానికి సారథి హోదాలో ఆయన ప్రస్తుతం విదేశాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటనలో భాగంగా తాజాగా పనామా సిటీలో థరూర్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత ఉదిత్ రాజ్ ఖండించారు. 26 మంది భారతీయ మహిళల సిందూరాన్ని పాక్ ఉగ్రవాదులు చెరిపేశారు. అందుకే భారత ప్రధాని మోడీ ఆపరేషన్ సిందూర్ చేపట్టారు. చెరిగిపోయిన భారతీయ మహిళల సిందూరపు రంగును హంతకులు, ఉగ్రవాదులు, కుట్రదారుల రక్తపు రంగుతో సమం చేసేందుకే ఆ ఆపరేషన్‌ను నిర్వహించారని పనామా సిటీలో శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను ఉదిత్ రాజ్ తప్పుపట్టారు. శశి థరూర్ బిజెపికి సూపర్ స్పోక్స్‌పర్సన్‌గా మారిపోయారని కాంగ్రెస్‌నేత ఉదిత్‌రాజ్ ధ్వజమెత్తారు. మోడీజీకి చంచాగిరి చేసే విషయంలో బిజెపి నాయకులను శశిథరూర్ మించిపోయారని విమర్శించారు. మిలిటరీ ఆపరేషన్లు, సర్జికల్ స్ట్రైక్‌లు చేసినప్పుడు గత కేంద్ర ప్రభుత్వాలు ఏంచేసేవో థరూర్‌కు తెలుసా, ఇప్పటి మోడీ ప్రభుత్వమైతే ఆర్మీ ఏం చేసినా తానే క్రెడిట్ తీసుకుంటోంది. దానిపై పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటోంది. బిజెపి చేస్తున్న ఈ ప్రచార విన్యాసాలకు శశిథరూర్ ప్రతినిధిగా మారిపోయారని ఉదిత్ రాజ్ అన్నారు.. ఉదిత్ రాజ్ ఒక మాజీ ఎంపీ. ఆయన గతంలో బిజెపిలోనే ఉండేవారు. మన దేశం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా ఉగ్రదాడులనుఎదుర్కొంటోంది. వాటివల్ల మనం ఎంతో బాధపడ్డాం.

ఎన్నో నష్టాలకు గురయ్యాం. వీటి గురించి అన్ని దేశాలకు చెప్పుకుంటే పెద్దగా ప్రయోజనమేం ఉండదు. భారత్‌లో ఉగ్రదాడులు చేయించేందుకు కుట్రపన్నుతున్న వాళ్లపై ప్రత్యక్ష ఒత్తిడిని పెంచాలి. ఇప్పటి వరకు జరిగిన ఉగ్రదా డుల్లో భాగస్తులైన తీవ్రవాదులను గుర్తించి శిక్ష పడేలా చేయాలని కామెంట్స్ చేశారు. భారత్‌లో ఉగ్రదాడికి పాల్పడితే వెంటనే తగిన మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని పాకిస్థాన్ ఉగ్రవాదులు గ్రహించారు.

## వర్షాకాల సమావేశాల్లోనే జస్టిస్ వర్మపై

# అభిశంసన తీర్మానం!




**న్యూఢిల్లీ, మే 28:** జడ్జి ఇంటిఆవరణలో నోట్లకట్టల కేసుకు సంబంధించి ప్రధాన బాధ్యుడిగా ముగ్గురుసభ్యుల కమిటీ నిర్ధారించిన జస్టిస్ యశ్వంత్‌వర్మపై ఎన్డీయే సర్కారు అభిశంసన తీర్మానానికి ప్రతిపాదనలు సిద్ధంచేస్తోంది. రానున్న వర్షాకాల సమావేశాల్లోనే ఈ అభిశంసనను ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. తన అధికార నివాసంలో నోట్లకట్టలు లభించాయన్న తీవ్రస్థాయి ఆరోపణలు రావడంతో ఆయనపై విచారణజరిగిన సంగతి తెలిసిందే. అలహాబాద్ హైకోర్టుకు ఆయన్ను తిరిగి పంపించడం, ఆయనకు ఎలాంటి కీలక బాధ్యతలు అప్పగించకపోవడంవంటి సంఘటనలు జరిగాయి. అంతేకాకుండా ఆయనపై విచారణకు నియమించిన ముగ్గురుసభ్యుల కమిటీ, సుప్రీంకోర్టు అప్పటి సిజెఐ సంజీవ్‌ఖన్నా సిఫారసులు కూడా కేంద్ర న్యాయశాఖకు వెళ్లాయి. అలాగే జస్టిస్ వర్మ స్పందించకపోవడాన్ని కూడా త్రీమెన్ కమిటీ పరిగణనలోనికి తీసుకుంది. వీటన్నింటిన నేపథ్యంలో ప్రభుత్వం పదవీచ్యుతికి అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెడుతోంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్, హోంమంత్రి అమిత్‌షాలు ఇటీవలే రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం అయ్యారు. దీనితో జడ్జిపై అభిశంసన తీర్మానం ప్రతిపాదిస్తున్నారన్న వార్తలు గుప్పుమన్నాయి. జస్టిస్‌వర్మకు ముగ్గురు సభ్యుల కమిటీ క్లీన్‌చిట్ ఇవ్వలేదు. ఫోటోలు, కాలిన నోట్లు ఉన్న విడియోలు జడ్జి నివాసం నుంచే స్వాధీనం చేసుకున్నారు. జస్టిస్ వర్మ రాజీనామాచేయకపోవడం, ఎఫ్ఐఆర్ ఇప్పటికీ నమోదుకాకపోవడం వంటి అంశాలు జస్టిస్ వర్మపై అభిశంసనకు మార్గం వేసాయి.

# ఎంఎన్ఎం అధినేత కమల్‌హాసన్ రాజ్యసభకు



## అధికారిక ప్రకటన చేసిన డిఎంకె పార్టీ!

**చెన్నై, మే 28:** మక్కల్ నీది మయ్యం పార్టీ అధినేత, ప్రముఖ నటుడు కమల్‌హాసన్ రాజ్యసభకు వెళ్లనున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో డిఎంకెతో కుదిరిన ఒప్పందం ప్రకారం ఎంఎన్ఎంకు ఎగువసభ స్థానం కేటాయించారు. ఈ విషయాన్ని డిఎంకె-ఎంఎన్ఎం ఖరారు చేశాయి. ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు సీట్లు వీటిల్లో ఉన్నాయి. తమిళనాడుకు చెందిన అన్బుమణి రామదాస్, ఎం.షణ్ముగం, ఎన్ చంద్ర శేఖరన్, ఎం.మహమ్మద్ అబ్దుల్లా, పి.విల్సన్, వైగో ఎగువసభ పదవీకాలం జులై 25తోముగుస్తుంది. ప్రస్తుతం ఆరాష్ట్ర అసెంబ్లీలో డిఎంకెకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. దాంతో నాలుగు స్థానాలను ఆ పార్టీనే దక్కించుకుంటుందని తెలుస్తోంది. ఇదిలా ఉంటే విపక్ష ఇండియా కూటమిలో ఎంఎన్ఎం భాగం. గతేడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తమిళనాడులో డిఎంకె, కాంగ్రెస్ కూటమికి మద్దతు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందంలో భాగంగా రాష్ట్రంలోని 39 లోక్‌సభ స్థానాలు, పుదుచ్చేరిలోని ఒకస్థానంలో ఎంఎన్ఎం ప్రచారం చేసింది. 2025 ఎగువసభ ఎన్నికల్లో ఎంఎన్ఎం పార్టీకి రాజ్యసభ స్థానం ఇచ్చేందుకు డిఎంకె నేతృత్వంలోని కూటమి అంగీకరించింది. ఆయన 2018లో ఎంఎన్ఎం పార్టీని స్థాపించారు. అవినీతి వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడేందుకు, గ్రామాల సాధికారత కోసం దీనిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అన్నాడిఎంకెకు ప్రస్తుతం తమిళనాడు అసెంబ్లీలో ఉన్న ఎమ్మెల్యేల బలంతో ఒక్క రాజ్యసభ ఎంపి గెలుస్తుంది. ఒకవేళ మరో అభ్యర్థిని కూడా గెలిపించుకోవాలని భావిస్తే అది బిజెపి, పిఎంకె ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాల్సి ఉంటుంది. బిజెపి ప్రస్తుతం అన్నాడిఎంకె పక్షానే ఉంది.



## త్రైపాక్షిక చర్చలైనాసరే

# మేం సిద్ధమే

## ట్రంప్‌తోపాటు పుతిన్‌తో కూడా చర్చలకు జెలెన్‌స్కీ రెడీ

**కీవ్, మే 28:** రష్యా ఉక్రెయిన్ మధ్య కాల్పుల విరమణకు ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో పుతిన్‌సేనలు మాత్రం ఉక్రెయిన్‌పై విరుచుకుపడుతున్నాయి. ఈదశలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తాజా ప్రతిపాదనలు చేసారు. ద్వైపాక్షిక చర్చలు పుతిన్‌కు ఇష్టం లేకపోతే త్రైపాక్షిక చర్చలైనా పర్వాలేదని, ఏ తరహా సమావేశానికి అయినా నేను సిద్ధమేనని జెలెన్‌స్కీప్రతిపాదించారు. తనతోపాటు పుతిన్ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కలిసి చర్చల్లో పాల్గొనాలనే ఉద్దేశంలో ఆయన పిలుపునిచ్చారు. అలాగే శాంతి ఒప్పందానికి రాకుండా ముందుకువెళుతున్న రష్యాపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేసారు. పుతిన్ దూకుడుపై అమెరికా అధ్యక్షుడు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నిప్పుతో చెలగాటం ఆడుతున్నారన్నారు. ఇక్కడ నేను లేకుండా ఉండి ఉంటే రష్యాకు చాలా విఘాతం కలిగి ఉండేదని, చాలా నష్టంజరిగేదని అన్నారు. ఈ విషయం పుతిన్ తెలుసుకోవడంలేదని ట్రంప్ అన్నారు. ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద వైమానిక దాడిచేసినవైనంపైనా ట్రంప్ తీవ్రస్థాయిలో స్పందించారు. పుతిన్‌తో తనకు మంచి సంబంధాలే ఉన్నాయని, కానీ కొన్నిసార్లు ఆయనకు ఏం అవుతుందో అర్థం కావడంలేదని, పూర్తిగా పిచ్చిపట్టినట్లు వ్యవహరిస్తున్నారని, అవసరం లేకపోయినా అనేకమందిని చంపేస్తున్నారన్నారు. కేవలం సైనికులగురించి మాత్రమే కాదని, కారణం లేకపోయినా ఉక్రెయిన్ నగరాలపై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడుతున్నారని ఉక్రెయిన్‌లో కొంతభూభాగం కాదు ఆ దేశం మొత్తం స్వాధీనంచేసుకోవాలని కోరుకుంటున్నాడని ధ్వజమెత్తారు. ఇది రష్యా పతనానికే దారితీస్తుందని హెచ్చరించారు. రష్యా ఉక్రెయిన్‌ల మధ్య తక్షణమే కాల్పుల విరమణ చర్చలు ప్రారంభం అవుతాయని కొన్ని రోజులక్రితమే ట్రంప్‌ప్రకటించారు. అయితే అందుకు తగినట్లుగా అడుగులు పడలేదు.

# సౌదీ పర్యటనలో గులాం నబీకి అస్వస్థత!



**రియాద్(సౌదీ)మే 28:** ఉగ్రవాదానికి వెన్నుదన్నుగా నిలుస్తున్న పాకిస్థాన్ తీరును అంతర్జాతీయ వేదికలపై ప్రపంచ దేశాలకు తెలియజేసేందుకుగాను ఎంపిల బృందాలు విదేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ కమిటీల్లో ఒకకమిటీ సౌదీ అరేబియాలో పర్యటిస్తోంది. ఎంపిల బృందంలో సీనియర్‌నేత గులాం నబీ ఆజాద్ అస్వస్థతకు గురయ్యారు. దీనితో ఆయనను రియాజ్‌లోని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఎంపి ఆజాద్‌కు అస్వస్థతపై కమిటీ సభ్యుడు పాండా మాట్లాడుతూ ఆయన ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందన్నారు. ఆయన వైద్యులపర్యవేక్షణలో ఉన్నారని వివరించారు. మరికొన్ని పరీక్షలు చేయాల్సి ఉందని వైద్యులుచెప్పారని బైజయంత్ పాండా తెలిపారు. బహ్రెయిన్, కువైట్ పర్యటనల్లో ఆయన ఎంతో కృషిచేసారని పాండా చెప్పారు. అయితే సౌదీ అలాగే అల్జీరియాల్లో నిర్వహించే సమావేశాలకు ఆజాద్ హాజరుకాలేరని ఎంపిపాండా వివరించారు. కాగా తన పర్యటనల్లో పాకిస్థాన్‌పై గులాంనబీ ఆజాద్ ఘాటైన విమర్శలుచేసారు. ప్రపంచ వ్యాప్తంగా నివసిస్తున్న ఉగ్రవాదులకంటే పాకిస్తాన్‌లో అత్యధికంగా ఉగ్రవాదులున్నారన్నారు. భారత్‌లో ఉద్రిక్తతలు, అశాంతిని రేకెత్తించేందుకు పాకిస్తాన్ ప్రయత్నాలుచేస్తోందన్నారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ తప్పుడు సమాచారంవ్యాప్తిచేస్తోందని మండిపడ్డారు. ఇదే ఆదేశం అసలు వైఖరి అన్నారు. తమ పర్యటనలవల్ల పాక్‌ప్రచారం పూర్తిగా అవాస్తవమని ప్రపంచదేశాలకు అర్థం అయిందని ఆజాద్ అన్నారు.

# ఇరాన్‌లో ముగ్గురు పంజాబీలు మిస్సింగ్!




**న్యూఢిల్లీ, మే 28:** పంజాబ్‌లోని సంగ్రూర్‌నుంచి హోషియార్‌పూర్; ఎస్‌బిఎస్‌నగర్‌లనుంచి ఇరాన్‌కువెళ్లి ముగ్గురు భారతీయుల ఆచూకీ గల్లంతయింది. టెహ్రాన్‌లోని భారత దౌత్యకార్యాలయం ఈసమాచారాన్ని ధృవీకరించింది. అత్యవసరంగా వారిని గుర్తించేందుకు గాలింపు ముమ్మరం చేసినట్లు ప్రకటించింది. హుషన్‌ప్రీత్ సింగ్, జస్‌పాల్‌సింగ్, అమృత్‌పాల్ సింగ్‌లు ఈ ముగ్గురూ కూడా పంజాబ్‌లోని సంగ్రూరు, జస్‌పాల్‌సింగ్, హోషియార్‌పూర్‌లనుంచి ఇరాన్‌కు వచ్చినట్లు తేలింది. ఈనెల ఒకటవ తేదీనుంచి కూడా వారు అదృశ్యం అయ్యారు. టెహ్రాన్‌లో వారు ల్యాండ్ అయినప్పటినుంచి కూడా కనిపించడంలేదని తేలింది. కుటుంబసభ్యులు ఎంబసీ అధికారులకు సమాచారం అందించారు. ఇరాన్‌కు వెళ్లిన తమ సభ్యులు కనిపించడంలేదని, వారి ఆచూకి వివరాలు వెంటనే చెప్పాలని కోరాయి. ఇరాన్ యంత్రాంగంతో భారత్ ఎంబసీ అధికారులు అత్యవసర సమస్యగా లేవనెత్తారు. వారికి పూర్తి భద్రత కల్పించాలనికూడా ఇరాన్‌ను కోరారు. పంజాబ్‌లో ఒక ఏజెంట్ ఈ ముగ్గురికి ఆస్ట్రేలియా పంపిస్తానని దుబాయి ఇరాన్ రూటులో వారిని ఆస్ట్రేలియం పంపిస్తానని చెప్పాడు. మార్గమధ్యంలో ఇరాన్‌లో బస చేయాల్సి ఉంటుందని చెప్పాడు. ఈనెల 1వ తేదీ ఇరాన్‌లో ల్యాండ్ అయిన వెంటనే వారు కిడ్నాప్‌కు గురయ్యారు.

వారిని కిడ్నాప్ చేసారని కోటి రూపాయలు ఇవ్వాలని బెదిరిస్తున్నారని చెప్పారు. పసుపు రంగు తాళ్లతో కట్టివేసి, వారి మోచేతులనుంచి రక్తం కారుతున్న విడియోలను చూపించారని, వారు కోరిన సొమ్ము పంపించకపోతే ముగ్గురినీ హత్యచేస్తామని బెదిరించారన్నారు.

కిడ్నాపర్ల ఫోన్లతోనే వారు కుటుంబీకులతో మాట్లాడగలుగుతున్నారు. ఈనెల 11వ తేదీ నుంచి ఈ కుటుంబాలతో మళ్లీ వారి పిల్లలు కాంటాక్టులోకి రాలేదు. వీరిని ప్రలోభపెట్టి ఆస్ట్రేలియా పంపిస్తానని చెప్పిన ఏజెంట్ కూడా పరారీలో ఉన్నట్లు తేలింది.

## చెన్నై ఎయిర్‌పోర్టులో ఎయిర్ ఇండియా

# విమానానికి తప్పిన ముప్పు

**చెన్నై, మే 28:** చెన్నై విమానాశ్రయంలో బుధవారం ఉదయం ప్రమాదం తృటిలో తప్పింది. సింగపూర్ నుంచి 180 మంది ప్రయాణికులతో వస్తున్న ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం ల్యాండింగ్ సమయంలో సమస్యలు తలెత్తడంతో ఒక్కసారిగా ఉత్కంఠ నెలకొంది. అయితే, పైలట్ల సమయస్ఫూర్తితో విమానం సురక్షితంగా ల్యాండ్ అవ్వడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సింగపూర్ నుంచి బయలుదేరిన ఎయిర్‌బస్ విమానం బుధవారం ఉదయం 10:15 గంటలకు చెన్నై విమానాశ్రయంలో ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే, ల్యాండింగ్‌కు సిద్ధమవుతున్న సమయంలో విమానం వేగంగా కిందికి దిగడం, అదే సమయంలో ప్రతికూల గాలులు బలంగా వీయడంతో పరిస్థితి అదుపు తప్పుతున్నట్లు పైలట్లు గుర్తించారు.

రన్‌వేకు కేవలం 200 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడు, ప్రమాదాన్ని పసిగట్టిన పైలట్లు వెంటనే ల్యాండింగ్‌ను రద్దు చేసుకుని గో అరౌండ్‌ప్రక్రియను చేపట్టారు. దీంతో విమానం తిరిగి గాల్లోకి లేచి, విమానాశ్రయం చుట్టూ చక్కర్లు కొట్టింది. సుమారు 30 నిమిషాల తర్వాత రెండో ప్రయత్నంలో విమానం సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ ఘటనతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. విమానం ల్యాండింగ్‌ను రద్దు చేసుకున్న విషయాన్ని ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ధృవీకరించారు. రన్‌వేలోని సెయింట్ థామస్ మౌంట్ వైపు ల్యాండింగ్ సమయంలో విమానం అస్థిరంగా ఉందని తెలిపారు.

సురక్షితమైన ల్యాండింగ్ కోసం విమానం కిందికి దిగే వేగం నియంత్రణలో ఉండాలి, సరైన వేగంతో పాటు రన్‌వేకు అనుగుణంగా ఉండాలి. ఈ సందర్భంలో, విమానం చాలా వేగంగా కిందికి దిగింది, అదే సమయంలో గాలుల వేగంలో ఆకస్మిక మార్పు వచ్చిందని ఓ అధికారి తెలిపారు.

ఈ ఘటన చెన్నై విమానాశ్రయంలో ఇటీవలి ల్యాండింగ్ సంబంధిత సమస్యలపై మరోసారి ఆందోళనలను రేకెత్తించింది. గత ఏడాది అక్టోబర్‌లో జైపూర్ నుంచి వచ్చిన ఇండిగో విమానం కూడా ఇలాంటి కారణాలతోనే టచ్ అండ్ గో చేయాల్సి వచ్చింది. అలాగే, ఈ ఏడాది మార్చిలో ముంబై చెన్నై విమానం ల్యాండింగ్ సమయంలో తోక భాగానికి నష్టం వాటిల్లింది.

# సెప్టిక్‌ట్యాంక్‌లో బంగారంకోసం వెళ్లి నలుగురు మృతి

## రాజస్థాన్‌లో ఘటన!

**జైపూర్, మే 28:** సెప్టిక్‌ట్యాంక్‌లో పేరుకుపోయిన బంగారం మడ్డినీ తీసుకురావడానికి అందులోకి వెళ్లి నలుగురు కూలీలు ప్రాణాలు పోగొట్టుకున్న ఘటన రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జైపుర్‌లోని ఒక జ్యువెలరీ షాపు యజమాని వికాస్ మెహతా బంగారం, వెండిని తమ సిబ్బంది ప్రాసెసింగ్ చేస్తున్న సమయంలో అందులో కొంత మొత్తం సెప్టిక్ ట్యాంక్‌లో పేరుకుపోయినట్లు గుర్తించారు. వాటిని బయటకు తీయాలని అతడు ఎనిమిది మంది కూలీలను అడగగా మొదట వారు నిరాకరించారు.

బంగారు రజను తీసుకువస్తే అదనంగా డబ్బులు ఇస్తామని షాపు యజమాని ఆశ చూపడంతో చివరికి అంగీకరించారు. సెప్టిక్ ట్యాంక్‌లోకి దిగేటప్పుడు ఎటువంటి భద్రతా పరికరాలు తీసుకెళ్లకపోవడంతో గాలింపు సమయంలో ఊపిరాడక ఎనిమిది మంది కార్మి కులు స్పృహ కోల్పోయారు.

వారిని బయటకు తీయగా ఉత్తరప్రదేశ్‌కు చెందిన రోహిత్ పాల్, సంజీవ్ పాల్, హిమాంగ్షుసింగ్, అర్పిత్ యాదవ్ అనే నలుగురు కూలీలు మృతి చెందినట్లు పోలీ సులు తెలిపారు. మరో నలుగురు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఎటువంటి భద్రతా చర్యలులేకుండా భూగర్భ సెప్టిక్ ట్యాంక్‌లోకి కార్మికులను పంపడంపై దర్యాప్తు చేస్తున్నామని అన్నారు. అందులో నిజంగానే బంగారు రజనుఉందా అనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆభరణాలషాపు యజమాని, కాంట్రాక్టర్లపైనా చర్యలు తీసుకుంటామన్నారు. దీనిపై మాజీ ముఖ్యమంత్రి అశోక్‌గహ్లోత్ స్పందిస్తూ సెప్టిక్ ట్యాంకులలోకిదిగి పారిశుధ్య కార్మికులు మరణిస్తున్న ఘటనలు రాష్ట్రంలో వరుసగా చోటుచేసుకుంటున్నాయని, వాటిని శుభ్రపరిచేందుకు యంత్రాలను కొనుగోలు చేస్తా మని ప్రభుత్వం ప్రకటించినా చర్యలు తీసుకో లేదని విమర్శించారు. పారిశుధ్య కార్మికుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని అన్నారు.

# టిడిపి నాయకులు చేస్తున్న పాపాలకు అంతేలేదు : మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** అధికారం అండతో టీడీపీ నాయకులు చేస్తున్న పాపాలకు అంతేలేకుండా పోతోందని మాజీ మంత్రి,వైకాంగ్రెస్‌నేత పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు,టీడీపీలో అంతర్గత కలహాలకు తమ పార్టీ నాయకులను బలిచేస్తున్నారన్నారు.ఆయన బుధవారం వైకాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కేవలం రెండు ఎకరాల ఆస్తిని మాత్రమే ఇచ్చిన తాత ఖర్జూరనాయుడు, ఆయన కుమార్తెలన్నా నారా లోకేష్‌కు చిన్నచూపేనని మాజీ మంత్రి, వైయస్‌ఆర్‌సీపీ కృష్ణాజిల్లా అధ్యక్షుడు పేర్ని వెంకట్రామయ్య (నాని) మండిపడ్డారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ చివరికి అమరావతి, కుప్పంలో చంద్రబాబు నిర్మించిన నారా మహల్స్ శంకుస్థాపన, గృహప్రవేశాలకు కూడా లోకేష్ తన సొంత మేనత్తలను ఆహ్వానించకుండా వారిని అవమానించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు తన ఆస్తులను రక్తంపంచుకు పుట్టిన చెల్లెళ్ళకు ఏ మేరకు పంపకం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కుటుంబం అంటే ఏ మాత్రం ప్రేమాభిమానాలు లేని నారా చంద్రబాబు, లోకేష్‌లు ఇతరుల కుటుంబాల గురించి పెద్దమనుషులుగా మాట్లాడటం గురివింద గింజ సామెతను తలపిస్తోందని ధ్వజమెత్తారు. మహానాడు సాక్షిగా నారా లోకేష్ మాట్లాడుతూ ఎన్టీఆర్‌గారిని తన తాత అంటు, తాను ఆయన రాజకీయ వారసుడిని అని చాటుకునే ప్రయత్నం చేస్తున్నాడు. తెలుగు సంప్రదాయంలో మన తాతగారు ఎవరు అవుతారు? మన నాన్న తండ్రి తాతగారు అవుతారు. ఈ లెక్కన లోకేష్ తాతగారు ఎవరంటే అది ఖర్జూరపు నాయుడు. ఆయన పేరు చెప్పుకుంటే తప్పేముంది. ఆయన ఫొటోకు దండేసి, పూలు జల్లితే తప్పేముంది. రెండెకరాల సామాన్యుడని ఆయనపై చిన్నచూపా? నారా లోకేష్ ఈ సమాజానికి ఏ సందేశం ఇవ్వాలనుకుంటున్నారో స్పష్టం చేశాలి. మా నాయకుడి కుటుంబం గురించి వారు మాట్లాడుతున్నారు. అసలు చంద్రబాబుగారి కుటుంబ సభ్యులు ఎక్కడున్నారు? ఆయన చెల్లెళ్లు ఎక్క? లోకేష్ తన మేనత్తల గురించి ఎప్పుడైనా పట్టించుకున్నాడా? కనీసం మొన్న అమరావతిలో నారా మహల్ నిర్మాణ శంకుస్థాపనకు పిలిచాడా? పోనీ మొన్న కుప్పంలో ఇంటికి గృహప్రవేశం పిలిచినప్పుడైనా పిలిచాడా? పోనీ లోకేష్ తన అత్తలకు, అంటే చంద్రబాబుగారు తన చెల్లెళ్లకు పంచిన ఆస్తులు ఎన్ని? అంతెందుకు తెలుగు సంప్రదాయం ప్రకారం తల్లి ఆస్తులు కూతుళ్లకు వస్తుందంటారు.., కాని తన నాయనమ్మ ఆస్తిని లోకేష్ తనపేరుమీ ఎందుకు రాయించుకున్నాడు. హైదరాబాద్‌లో ఖరీదైన మదీనాగూడ భూమి ఎలా రాయించుకున్నాడు..? సమాధానాలు చెప్పగలరా? పోనీ తన హెరిటేజ్ ఆస్తుల్లో చంద్రబాబు తన చెల్లెళ్లకు ఏదైనా ఇచ్చాడా? ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని అక్రమంగా లాక్కొని, ఆయన మరణానికి కారకుడైన చంద్రబాబు గుప్పిట్లో టీడీపీ ఉందన్న సంగతి రాష్ట్రంలో చిన్న పిల్లాడిని అడిగినా చెబుతారు.కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్టీఆర్ కాళ్ల దగ్గరకి చేరిన పెద్ద కోవర్టు చంద్రబాబే. ఆ లక్షణాలనే పుణికి పుచ్చుకున్న నారా లోకేష్ ఇప్పుడు చంద్రబాబుని పార్టీ అధ్యక్ష పీఠం నుంచి లాగబోతున్నాడు. చంద్రబాబునే వెన్నుపోటు పొడిచి రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి కుర్చీ నుంచి లాగి పడేస్తాడు. ఇందతా పైనుంచి చూసి ఎన్టీఆర్ సంబరపడతారు. రాజకీయాల కోసం ప్రత్యర్థుల కుటుంబ సభ్యులపై నీచ వ్యాఖ్యలు చేయడం మానుకోవాలి.

## ఛత్తీస్‌గఢ్ సిఎస్, డిజిపి, ఐజిలపై ఎపి హైకోర్టులో న్యాయస్థాన ధిక్కారకేసు

**విజయవాడ,మే28,ప్రభాత వార్తప్రతినిధి:** మావోయిస్టు పార్టీ నేతలు నంబాల కేశవరావు, సజ్జా నాగేశ్వరరావు మృతదేహాలను బంధువులకు అప్పగిస్తామని ఛత్తీస్‌గఢ్ ఎజి రాష్ట్ర హైకోర్టు బెంచ్ ఎదుట హామీ ఇచ్చి ఆ తర్వాత ఇవ్వడానికి నిరాకరించారని హైకోర్టులో కోర్టు ధిక్కార కేసు నమోదైంది. ఈ మేరకు కేశవరావు తల్లి భారతమ్మ, అన్నయ్య ఢిల్లీశ్వరరావు తరఫున పౌరహక్కుల సంఘం పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్ గురువారం విచారణకు రానుంది. ప్రతివాదులుగా ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అమితాబ్ జైన్, ఆ రాష్ట్ర డిజిపి అరుణ దేవ్ గౌతమ్, బస్తర్ రేంజ్ ఐజి సుందర్‌రాజ్‌ను చేర్చారు.

## దక్షిణ కాలువలో చిరుత మృతదేహం

**కలువాయి (నెల్లూరు), మే 28, ప్రభాతవార్త :** కలువాయి దక్షణకాలువ నుండి ప్రవహిస్తున్న నీటిలో చింతలాత్మకూరు సమీపంలో చిరుతపులి మృతదేహాన్ని గ్రామస్తులు గుర్తించారు. చిరుత మృతదేహాన్ని గ్రామస్తులు వెలికి తీసి అటవి శాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫారెస్టు బీటు ఆఫీసర్ జనార్ధన్ పరిశీలించారు మండలంలోని చిరుతపులి మృతదేహం చూసిన గ్రామస్తులు భయాందోళనకు గురైయ్యారు.

# తిరుమల సమాచారం

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం అభివృద్ధిపై పనులు వేగవంతం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో పలు అభివృద్ధిపనులు వేగవంతంచేయాలని, నిర్మాణంలోని భవనాలు, మౌళిక సదుపాయాలు ,పరికరాల వివరాలు సమగ్రనివేదిక అందించాలని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అధికారులను ఆదేశించారు. ఇక్క చిన్నపిల్లల గుండె శస్త్రచికిత్సలు ,గుండె మార్పిడి తదితర వార్డులను ఆయన పరిశీలించారు. బుధవారం మధ్యాహ్నం ఇఒ శ్యామలరావు,జెఈఒ వీరబ్రహ్మం, సిఇ సత్యనారాయణతో కలసి తనిఖీ చేశారు. పద్మావతి చిన్నపిల్లల సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిని మరింతగా అన్ని రకాల వైద్యసేవలందించేదిశగా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన సూచించారు.

## గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాలకు టిటిడి ఛైర్మన్ నాయుడుకు ఆహ్వానం



**తిరుమల,మే 28ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతి గోవిందరాజస్వామి ఆలయంలో జరగనున్న వార్షిక బ్రహ్మోత్స వాలకు విచ్చేయాలని ఆలయ అర్చకులు ఆహ్వానించారు. బుధవారం ఉదయం తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయంలో ఛైర్మన్ బిఆర్‌నాయుడును గోవిందరాజస్వామి ఆలయ ఇఒ విఆర్‌శాంతి, అర్చకులు ఆహ్వానపత్రిక అందజేశారు. అనంతరం వేదాశీర్వచనం చేశారు. స్వామివారి బ్రహ్మోత్స వాలను వైభవంగా నిర్వహించాలని అధికారులకు నాయడు సూచించారు.

## రాజ్యసభ సభ్యునిగా పాకా వెంకట సత్యనారాయణ ఢిల్లీలో ప్రమాణ స్వీకారం

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజ్యసభ సభ్యునిగా పాకా వెంకట సత్యనారాయణ ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ పాకా సత్యనారాయణతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ నుంచి ఖాళీ ఏర్పడిన ఒక రాజ్యసభ స్థానానికి పాకా సత్యనారాయణ ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో కూటమి అభ్యర్థిగా పాకా సత్యనారాయణ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో రాజ్యసభలో పాకా సత్యనారాయణ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్ కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తదితరులు హాజరయ్యారు. వెనుకబడిన వర్గాలకు చెందిన పాకా వెంకటసత్యనారాయణ స్వస్థలం భీమవరం. న్యాయవాద వృత్తిలో కొంతకాలం కొనసాగారు. 1976 లో ఆర్‌ఎస్‌ఎస్ లో చేరి క్రియాశీలకంగా వ్యవహరించారు. 1978లో భీమవరం డీఎన్‌ఆర్ కళాశాల ఏబీవీపీ కాంపస్ ఇన్‌ఛార్జ్‌గా సేవలందించి 1980లో బీజేపీలో చేరారు. అప్పటినుంచి పార్టీలో చురుగ్గా పనిచేస్తూ వస్తున్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా, బీజేపీ మేనిఫెస్టో కమిటీ సభ్యునిగా, బీజేపీ ఉపాధ్యక్షునిగా, పార్టీ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్‌గా వివిధ హోదాల్లో పనిచేసిన పాకా వెంకటసత్యనారాయణ ఇటీవల జరిగిన పార్టీ సంస్థాగత ఎన్నికల అధికారిగా వ్యవహరించారు.

# యోగాంధ్రకు మంచి స్పందన

**- వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముద్వా తిరుమల కృష్ణబాబు**

**- 12 జిల్లాల్లో లక్ష్యానికి మించి నమోదు, లక్ష్యానికి చేరువగా మరో 8 జిల్లాలు**

**విజయవాడ,మే28,ప్రభాతవార్తప్రతినిధి:** యోగాంధ్ర మొదటి వారంలోనే వచ్చిన ప్రజాస్పందన ఎంతో ఆశా జనకంగా ఉందని ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముద్వా తిరుమల.కృష్ణబాబు తెలిపారు. మొదటి వారం ప్రగతిపై శ్రీ ఎం.టి.కృష్ణబాబు నివేదికను బుధవారం విడుదల చేస్తూ నెల రోజుల పాటు సాగే యోగాంధ్రాలో మొత్తం 2 కోట్ల మంది నమోదు లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్ధారణ చేసిందన్నారు. ఇందులో మొదటి వారంలో 26,66,666 రిజిస్ట్రేషన్ల టార్గెట్లుగా పెట్టుకోగా ఈ నెల 27నాటికి అనుకున్న లక్ష్యానికి మించి 28,55,048 మంది పేర్లు నమోదు చేసుకున్నారన్నారు.అంటే 107 శాతం మేర రిజిస్ట్రేషన్లు జరిగినట్లు వివరించారు. మొదటి వారంలో 2,600 మంది మాస్టర్ ట్రైనర్ల నమోదు లక్ష్యమనుకుంటే 10,609 మాస్టర్ ట్రైనర్లు(408 శాతం) నమోదైనట్లు తెలిపారు. వంద శాతం మేర 1,25,000 మంది ట్రైనర్ల నమోదయ్యారన్నారు.

మొత్తం 2,600 మాస్టర్ ట్రైనర్ల శిక్షణ లక్ష్యం నిర్దేశించుకోగా, 5,353 మంది మాస్టర్ ట్రైనర్ల(206 శాతం) శిక్షణ పూర్తి అయిందన్నారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా మొత్తం 26 జిల్లాల్లో నెల రోజుల పాటు కార్యక్రమాలు 9 పర్యాటక కేంద్రాల్లో యోగా కార్యక్రమాలు చేపట్టాల్సి ఉండగా 8 చోట్ల నిర్వహణ జరుగుతుందన్నారు.

## పంపానదిలో మునిగి యువకుడు మృతి

**మే 28 ప్రభాతవార్త** అన్నవరం పంపా నదిలో స్నానానికి దిగి యువకుడు మృతి చెందాడు. దీనికి సంబంధించి అన్నవరం ఎస్సై, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామానికి చెందిన వాసంశెట్టి వెంకటరమణ కుటుంబ సభ్యులతో తన సోదరి తుట్ట దేవి కుమారుడి పుట్టింటికిలు తీయించేందుకు అందరూ కలిసి అన్నవరం సత్యదేవుని దర్శనానికి విచ్చేశారు. ముందుగా పంపానదిలో స్నానం చేసేందుకు వెంకటరమణ కుమారులు శివ, చరణ్ తేజ్, సోదరి కుమారుడు రవితేజ నదిలో దిగారు. ఊపిరి ఆడక మునిగిపోతున్నట్టు గుర్తించిన తాత రామారావు శివ రవితేజలకు చేయి అందించి ఒడ్డుకు చేర్చాడు, చరణ్ తేజ ఊపిరి ఆడక మృతి చెందాడు. గజతగాళ్ళు మృతదేహాన్ని వెలికి తీశారు .అన్నవరం ఎస్సై శ్రీ హరి బాబు సంఘటన ప్రాంతానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గంగమ్మ తల్లి ఆగ్రహించిందా అన్నట్టు వరుస ప్రమాదాలు యువకులు మృతితో ప్రజల ఆందోళన చెందుతున్నారు. వేసవి సెలవులు కావడంతో తల్లిదండ్రులు పిల్లల్ని నదులు కాలువల్లోకి పంపవద్దని ఎస్సై కోరారు .

# ఆన్‌లైన్ లావాదేవీలపై సైబర్ నేరగాళ్ల నజర్

**ఏమరపాటుగా ఉంటే డబ్బులు హాంఫట్**

**జాగ్రత్తలు పాటించాలంటున్న సైబర్ నిపుణులు**

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్, వాట్సా ప్‌లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలు ఇస్తూ అమాయకులను టోకరా వేస్తున్న సైబర్ నేర గాళ్ల నేరాలు ఇటీవల పెరిగాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు ఎక్కు వగా నిర్వహించే వ్యక్తులను సైబర్ నేరగాళ్ల టార్గెట్ చేసుకుని ఈ తరహా మోసాలకు పాల్పడుతున్నట్లు సైబర్ క్రైంపోలీసుల పరిశీనలో తేలింది. ఈ తరహా మోసాలపై అందరు జాగ్రత్తగా వుండాలని సైబర్‌నిపుణులు కోరుతున్నారు.

సైబర్ నేరగాళ్ల దోపిడీలు కొత్త పంథాకు మారాయి. ఇప్పటి వరకు అనేకరకాలుగా అమాయకులను టార్గెట్ చేసిన సైబర్ నేరగాళ్ల ఇప్పుడు ఆన్‌లైన్‌లో లావా దేవీలు సాగించే వారిని టార్గెట్ చేసుకోసాగారు. ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ వాడకం పెరిగిపోవడంతో 90శాతం మంది నగదు లావాదేవీలకు బదు లు ఆన్‌లైన్ చెల్లింపుల వైపు మళ్లడంతో సరిగ్గా ఇదే అదనుగా సైబర్ నేరగాళ్ల ఈతరహా లావాదేవీలు సాగించే వారి వివరాలు తెలుసుకునివారి సెల్‌ఫోన్లకు అనేక రకాలుగా మెసేజ్‌లు పంపు తున్నారు. ముఖ్యంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సా ప్‌లకు వస్తున్న మెసేజ్‌లు ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగించే వారిని ఆకట్టుకుంటున్నాయి. ఆన్‌లైన్‌లో లావాదేవీలు సాగిస్తున్న మీరు మా కంపెనీ వస్తువులు తక్కువ ధరకు కొనండి, వీటిని మార్కెట్లో ఎక్కువ ధరకు అమ్మించే పూచీ మాది అంటూ సైబర్ నేరగాళ్ల తరఫున ప్రకటనలు వస్తున్నాయి. వీటిని ఎవరైనా నమ్మి క్లిక్ చేస్తే మొదట వెయ్యి రూపాయల వరకు వస్తువులకు ఆర్డర్ చేయమని సైబర్ నేరగాళ్ల అడుగుతారు. ఇందుకు అమాయకులు సరే అని వెయ్యి రూపాయలు పంపగా 1300 రూపాయల విలువ చేసే వస్తువులు ఇంటికి వస్తాయి. ఇలా రెండు మూ డు దఫాలు రెండేసి, మూడేసి వందల లాభాలు చూపుతారు. ఆ తరువాత లక్ష రూపాయల వస్తువులకు ఆర్డర్ చేయమంటారు. నేరగాళ్ల చెప్పినట్లు చేయగానే అవతలి వ్యక్తుల ఫోన్‌లు స్విచాఫ్ అవుతాయి. ఈ తరహా మోసాలు దేశ వ్యాప్తంగా గడచిన కొన్ని నెలల కాలంలో వేల సంఖ్యలో జరిగినట్లు సైబర్ క్రైం పోర్ట ల్‌లో వున్న గణాంకాలు చెబుతున్నాయి. తెలంగాణ వర కు వస్తే పది వరకు జరిగాయని తేలింది. ఈ తరహా మోసాలు పల్లెల నుంచి పట్టణాల వరకు అంత టా సాగుతుండడం గమనార్హం. ఆన్‌లైన్ లావాదేవీలతో పాటు లోన్ యాప్‌ల పేరిట కూడా సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారు. రుణం కోసం లోన్ యాప్ డౌన్‌లోడ్ చేసుకుంటే పలురకాల ఫీజుల పేరిట లక్ష రూపాయల వరకు వసూలు చేసి ఆ తరువాత సెల్ ఫోన్లు స్విచాఫ్ చేస్తున్నారు.

**సైబర్ నిపుణుల సూచనలు:** ఆన్‌లైన్‌లో వ్యాపారం పేరిట వచ్చే ప్రకటనలను ఎవరూ గుడ్డిగా నమ్మవద్దని సైబర్ నిపుణులు కోరుతున్నారు. ముఖ్యంగా ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లలో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ లాభాలు వస్తాయని ప్రకటనలను అసలు నమ్మవద్దని వారు కోరుతున్నారు. సైబర్ నేరగాళ్ల ఓఎల్‌ఎక్స్, స్నాప్ డీల్ ద్వా రా ఈ తరహా నేరాలకు పాల్పడుతున్నట్లు నిపుణులు చెబుతున్నారు. తమకు తెలియని వైఫైల ద్వారా ఆన్‌లైన్‌లో ఎలాంటి నగదు బదిలీలు చేయకూడదని వారు చెబుతున్నారు. వ్యక్తిగత రుణాలు, ఉద్యో గాలు కల్పిస్తామని వచ్చే ఫోన్లు, లింకులకు స్పందించ వద్దని వారు కోరుతున్నారు. డెబిట్ కార్డు, ఫోన్ హ్యాక్ అయిందనే అనుమానం వచ్చిన వెంటనే ఆన్‌లైన్ కొనుగోళ్లను ఆపివేయాలని వారంటున్నారు. గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ పే లేదా గూగుల్ పే ద్వారా నగదు పంపడం లేదా తీసుకోవడం చేయ వద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంలో ఏమాత్రం అనుమానం వచ్చినా, ఎవరైనా మోసపోయినా వెంటనే టోల్ ఫ్రీ 1930 లేదా సమీప పోలీసు స్టేషన్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని నిపుణులు కోరుతున్నారు.

## పాత రైల్వే స్టేషన్ భవనంలో డిఆర్ఎం తనిఖీలు

**గుంతకల్లు రైల్వే,మే 28,ప్రభాతవార్త** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు పాత రైల్వే స్టేషన్ భవనాన్ని డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా తనిఖీలు నిర్వహించారు. రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రమైన గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో ఇటీవల జరిగిన దురదృష్టకర సంఘటనలో కర్నూలుకు చెందిన మణికంఠ అనే బాలుడు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో డివిజన్‌కే ప్రధాన పరిపాలన అధికారి అయిన డిఆర్ఎం గుప్తా సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి స్టేషన్‌లోని పాత భవనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణికుల భద్రతలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సంబంధిత విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు, సీనియర్ సబార్డినేట్లు తదితరులు పాల్గొన్నారు.



గుంతకల్లు పాత రైల్వే స్టేషన్ భవనాన్ని తనిఖీలు చేస్తున్న డిఆర్ఎం గుప్తా

# యాదాద్రి దేవస్థానంలో చింతపండు దొంగలు

**రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న పోలీసులు**

**అక్రమానికి పాల్పడిన ఇంటి దొంగలు**

**ప్రసాదాల తయారీ కేంద్ర ఇన్‌చార్జ్‌కి షోకాజ్ నోటీసులు జారీ**

**కేసు నమోదు చేసిన పోలీసులు**



**ప్రభాతవార్త - భువనగిరి:** దేవుడికే శఠగోపం పెట్టారు దేవస్థాన ఉద్యోగులు. ప్రసాదాల తయారీ కోసం ఉపయోగించే చిం తపండు దొంగిలించి గుట్టు చప్పుడు కాకుండా కారులో వేసు కుని వెళ్తున్న సదరు దేవస్థాన ఉద్యోగులను పోలీసులు రెడ్ హాం డెడ్‌గా పట్టుకున్న సంఘటన తెలంగాణ తిరుపతిగా విరా జిల్లుతున్న యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ప్రపంచ ప్రఖ్యాత దేవస్థానంగా రూపుదిద్దుకుంటున్న యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో బుధవారం దొంగతనం సంఘటన వెలుగుచూసింది. భక్తులు ముక్కున వేలువేసుకునేలా కంచే చేను మేసిందన్న చందంగా చోటు చేసుకున్న సంఘటన విస్మ యపర్చింది. ప్రసాదాల తయారీలో ఉపయోగించే ముడి సరుకుల్లో ఒకటైన చింతపండును చోరీ చేస్తూ ఉద్యోగులు పోలీసులకు రెడ్ హాండెడ్‌గా పట్టుబడిన వైనం దేవస్థానంలో భద్రతా డొల్లతనం బట్టబయలైనట్లు అయ్యింది. ఈ సంఘటన అధికారుల పర్యవేక్షణ లోపాన్ని కొట్టోచ్చినట్లు ఎత్తిచూపుతుంది. ప్రసాదాల విక్రయ శాలలో పనిచేస్తున్నటువంటి ఔట్ సోర్సింగ్ సిబ్బంది మధు, గణేష్ అనే ఇద్దరు పది బస్తాల చింతపండును కారులో వేసుకుని తరలిస్తుండగా ఎస్‌పిఎం సిబ్బంది కంట పడ్డారు. ఈసమాచారాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అం దించగా హుటాహుటీగా సంఘటన స్థలికి చేరుకుని దొంగత నానికి పాల్పడిన వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా కారులో తరలిస్తున్న చింతపండు బస్తాల గుట్టు విప్పారు. ఎపి9ఎడబ్ల్యు 3254 నెంబర్ గల కారు నుంచి ఆరు బస్తాలు, కన్వేర్ బెల్టుపై 3 బస్తాలు స్వాదీనం చేసుకోవడం జరిగిందని, ఈ సంఘటనకు బాధ్యులైన ఔట్ సోర్సింగ్ సిబ్బంది సిహెచ్.గణేష్, పులిహోర మిషన్ ఆపరేటర్ పి.మధు, క్లీనింగ్ స్టాప్‌వారులుగా గుర్తించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఈ సంఘటనపై ప్రసాదాయాల తయారీ గుమ్మస్తాల నిర్లక్ష్యం కొట్టోచ్చినట్లు కన్పించిందని షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు ఉప కార్యనిర్వాహణ అధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

**అందరి చూపు ఆ అధికారిపైనే:** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో నాలుగు విభాగాలను పర్యవేక్షించే ఒక అధికారి అంతా తానై సిబ్బందిని ఇష్టానుసారంగా తన దందాకు వాడుకుంటున్నట్లు గుసగుసలు గుప్పుమంటున్నాయి. ఈ దొంగతనం సంఘట నలో అతడి పాత్రపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని స్వామి వారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోనే ప్రసిద్ధి గాంచిన యాదగిరిగుట్ట లక్ష్మీనర్సింహస్వామి దేవాలయ సన్నిదిలోనే దేవస్థాన ఉద్యోగులే దొంగతనానికి పాల్పడిన సం ఘటన.

## ఎసిబి అదుపులో ఇబ్రహీంపట్నం ఆర్ఐ లక్షలలో లంచంకేసు..

**ఇబ్రహీంపట్నం, మే 28, ప్రభాతవార్త :**రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం తహసిల్దార్ కార్యాలయంలో ఏసీబీ అధి కారులుదాడులు నిర్వహించారు. మండల పరిధిలోని ఆది భట్ల రెవెన్యూ లోని సర్వేనెంబర్. 355 ఏడుగుంటల భూమి ఆన్‌లైన్‌లో నమోదు కాలేదు. ఆ భూమినీ నమోదు చేసేందుకు సంబంధిత రైతు ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణను ఆశ్రయించగా డబ్బులుముట్ట చెప్పాల్సి వస్తుందని అందుకు రూ.12లక్షలు ఖర్చవుతుందని రైతును డిమాండ్‌చేశాడు. కాగా సంబంధిత రైతు తాను అంత డబ్బు ఇచ్చుకో లేనని తెలుపడంతో రూ.9లక్షలకు బేరం కుదిరించుకున్నారు. ముందుగా రూ.4.5లక్షలు ఇవ్వాలని పని పూర్తయ్యాక మిగతా డబ్బు అందజేయాలని ఇరువురి మధ్య ఒప్పందం కుదుర్చుకున్నారు.దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఇబ్రహీం పట్నం ఆర్ఐ కృష్ణను బుధవారం ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాల యంలో అదుపులోకి తీసుకొని మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమైన విచారణ రాత్రి 8గంటల వరకుకొనసాగింది. అయితే డబ్బులు డిమాండ్ చేసిన వారిలో ఉన్నతాధికారులు అన్న ప్రస్తావన రావడంతో స్థానిక ఆర్డిఓ, ఎమ్మా ర్వో, డిప్యూటీ తహసిల్దార్లను సైతం విచారించినట్లు తెలుస్తుంది. కాగా విచా రణ సమయంలో ఆర్డీవో అనంతరెడ్డి, తహసీల్దారు అనిత ఉన్నారు. ఈ మేరకు ఆర్. కృష్ణను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని తదుపరి ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏసీబీ డీఎస్పి తెలిపారు.

# కమాండ్ కంట్రోల్ వ్యవస్థతో ఆర్టీఎ డేటాబేస్ అనుసంధానం


**ఆర్టీఎ కమిషనర్‌తో టిజిఐసిసిసి డైరెక్టర్ భేటీ**

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** రోడ్డు రవాణా అథారిటీకి సంబంధించిన డేటాబేస్‌ను తెలంగాణ సమీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్ (టిజిఐసిసిసి)తో అ నుసంధానించ నున్నారు. దీనికి సంబంధించి రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, టిజిఐసిసిసి డైరక్టర్ కమలాసన్ రెడ్డిల మధ్య బుధవారం నాడు బంజా రాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్‌లో ఓ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిజిఐసిసిసి అధికారులతో పాటు రవాణా శాఖ అధికారులు కూడా పాల్గొన్నారు. వాహనదారులు తప్పిదాలకు పాల్పడినపుడు పోలీసులు చలాన్లు విధించే సమయంలో కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్, బీమా, వాహనాల రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు రవాణా శాఖలో వాహనాలకు సంబంధించి వుండే అన్ని వివరాలు దీనివల్ల తెలుసుకునే వీలుంటుందని ఈ సందర్భంగా టిజిఐసిసిసి డైరక్టర్ కమలాసన్ రెడ్డి తెలిపారు. ఈ వివరాలు అందుబాటులో వుండడం వల్ల ట్రాఫిక్ పోలీసుల విధుల నిర్వహణ మరింత సులభతరం అవుతుందని ఆయన వెల్లడించారు. అ న్ని వాహనాలకు సంబంధించిన పూర్తి సమాచారం పోలీసుల వద్ద వుండే సింప్యూటర్స్‌లో వుంటే తప్పిదాలకు పాల్పడే వాహనదారులపై గతంలో వున్న చలాన్ల వివరాలు వెంటనే తెలుసుకునే వీలుంటుందని, వాహనాల పత్రాలలో ఏవైనా సవ్యంగా లేకుంటే వెంటనే తెలుసుకుని జరిమానా విధించే వీలుంటుందని ఆయన అన్నారు. రవాణా శాఖ వద్ద వున్న డేటాబేస్‌ను టిజిఐసిసిసితో అనుసంధానం చేయడానికి సంబంధించి ఒక ప్రత్యేక సాంకేతిక బృందాన్ని నియమిస్తున్నామని ర వాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ ఈ సందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఈ ఏర్పాట్లు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

దీంతో పాటు ఇంటిగ్రేటెడ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టం కింద వున్న పనుల గురించి కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఇందులో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రి కగ్నేషన్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం,

డిస్‌ప్లే బోర్డుల ఏర్పాటు గురించి కూడా చర్చించారు. దీంతో పాటు టిజిఐసిసిసి వినియోగిస్తున్న సిసి కెమెరాల పనితీరును కూ డా ఈ సమావేశంలో పరిశీలించారు. ఈ సమావేశంలో రవాణా శాఖ జాయింట్ కమిషనర్లు శివ లింగయ్య, చంద్ర శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 8,9 తేదీలలో చేప ప్రసాదం పంపిణి




బుధవారం మీడియా మావేశంలో మాట్లాడుతున్న అమర్నాధ్‌గౌడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 28 ప్రభాతవార్త:** రెండు శతాబ్దాలుగా ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివా రణకు మృగశీర కార్తె ప్రవేశించిన ఘడియాల్లో జూన్ 8వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు ప్రసాదం పంపిణీ చేస్తున్నామని బత్తిని గౌడ్స్ కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్గీయ బత్తిని హరినాథ్‌గౌడ్ తనయుడు అమర్నాథ్‌గౌడ్, ఇతర కుటుంబ సభ్యులు శివశంకర్ గౌడ్, గౌరీశంకర్‌గౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, సంతోష్‌గౌడ్, శివగౌడ్ మాట్లాడుతూ ఈ చేప ప్రసాదం కోసం దేశ, విదేశాల నుంచి లక్షలాది మంది వస్తుంటారని ఇందు కోసం ఎవరికి అసౌకర్యం కలగకుండా సిఎం రేవం త్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ పర్యవేక్షణంలో పూర్తి సహకా రాన్ని సంబంధిత శాఖలు అందిస్తున్నాయని, అందరి సహకారంతో ఏర్పాట్లు కొనసాగుతున్నాయని,

ప్రతి ఏడాదిలో వలే ఈ ఏడాది కూడా జిహెచ్‌ఎంసి, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, మున్సిపాలిటి, పోలీస్, విద్యుత్ శాఖతోపాటు మత్స్యశాఖ కూడా కావాల్సినన్ని చేపలను సిద్ధం చేస్తున్నదన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సహాయ కేంద్రం ఏర్పాటు

**హైదరాబాద్,మే 28,ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పని లేక ఇంటి వద్ద ఉంటున్న వారి కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. రోజువారీ కూలీ రూ. 307గా నిర్ణయించినప్పటికీ కార్మికులకు తక్కువ మొత్తం అందుతోందనే ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. కార్మికులు అనారోగ్యానికి గురైనా లేదా ప్రమాదానికి గురైనా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని అధికారులు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఒక సహాయ కేంద్రం ఏర్పాటు చేసింది. కూలీ డబ్బులు రూ. 307 అని చెబుతున్నా, కనీసం రూ. 200 కూడా ఇవ్వడం లేదని తెలంగాణలో ఉపాధి హామీ కార్మికులు వాపోతున్నారు.

దీనిపై అధికారులు స్పందిస్తూ, పనిని బట్టి కూలీ చెల్లిస్తామని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఉపాధి హామీ పథకం కార్మికులకు పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కార్మికులురోజుకు నిర్ణీత పరి మాణంలో పనిచేస్తే కేంద్రం నిర్ణయించిన రూ. 307కూలి చెల్లించాలని సూచించారు. ఈ పథకం అమలులో సమస్యలను తెలియజేయడానికి ప్రభుత్వం హైదరాబాద్‌లో ఒక సహాయ కేంద్రం ఏర్పాటు చేసింది.

# రాష్ట్ర ఆవిర్భావం రోజున ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ

## సన్నాహాలు చేస్తున్న రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు

**హైదరాబాద్,మే 28,ప్రభాతవార్త:** పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పరుగులు తీస్తోంది. జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజు కొన్ని ఇళ్లను ప్రారంభించేందుకు రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. లబ్ధిదారుల్లో కొందరు ఖాళీ స్థలంలో ఇళ్లు కట్టుకుంటుండగా, మరికొందరు తాత్కాలిక నిర్మాణాలను తొలగించి నిర్మాణం చేపడుతున్నారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని జీహెచ్ఎంసీ పరిధిలోకి వెళ్లే నియోజకవర్గాలు, డివిజన్లను మినహాయించి మిగిలిన ప్రాంతాల్లోని లబ్ధిదారులను అధికారులు ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లాలో ఎల్బీనగర్, శేరిలింగంపల్లి నియో జకవర్గాలు, రాజేంద్రనగర్, మహేశ్వరం నియోజకవర్గాల్లో రెండు మండలాలు, మేడ్చల్ జిల్లాలో కుత్బుల్లాపూర్, మల్కాజిగిరి, ఉప్పల్, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గాలు ఇందులో ఉన్నాయి. రంగారెడ్డి జిల్లాలో ఇళ్ల నిర్మాణం తొలుత మందకొడిగా ప్రారంభమైనా ఏప్రిల్ చివరి వారం నుంచి వేగంగా పనులు జరుగుతున్నాయి. మేడ్చల్ నియోజకవర్గంలో తొలుత 4,800 ఇళ్లు నిర్మించా లని భావించగా, 3500 ఇళ్లకు ప్రణాళికలు రూపొందించారు. ముందుకు వచ్చిన 1028 మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం మొదలుపెట్టారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 400 చదరపు అడుగుల్లో మాత్రమే ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం మొదటగా ఆదేశాలు జారీ చేసింది. నమూనా ఇంటిని పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇల్లు మరింత విశాలంగా ఉండేలా చూడాలంటూ ఆదేశించారు. దీంతో 600 చదరపు అడుగుల్లో ఇల్లు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించారు.

# ఆర్జీయుకెటిలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే28:** బాసర ఆర్జీయూకేటీలో ప్రవేశాల కోసం 2025-26 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్‌ను బుధవారం వైస్ చాన్సలర్ గోవర్ధన్ విడుదల చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ మాట్లాడుతూ బాసర సెంటర్‌లో 1500ల సీట్లు, మహబూబ్‌నగర్ సెంటర్‌లో 180 సీట్లకు ఆరేండ్ల సమీకృత విద్యావిధానంలో ఇంజినీరింగ్ విద్యను అభ్యసించడానికి అడ్మిషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేశామన్నారు. ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పటైందని, ఇంజినీరింగ్ విద్యను అందిస్తున్నామని తెలిపారు. దీంతో ఉపాధి, ఉద్యోగావకాశాలు పేద విద్యార్థులు పొంతున్నారని అన్నారు. నోటిఫి కేషన్ పూర్తి వివరాలను ట్రిపుల్ ఐటీ వెబ్‌సైట్‌లో ఉంచామని తెలియజేశారు. ఈ నెల 31 నుంచి జూన్ 21 వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నామన్నారు. పదో తరగతి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, మహబూబ్‌నగర్‌లో కొత్త ఆర్జియుకెటి ఐఐటి క్యాంపస్‌కు అనుమతి లభించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి అక్కడ క్లాసులు ప్రారంభం కానున్నాయి. కొత్త క్యాంపస్‌లో మూడు కొత్త కోర్సులు అందుబాటులోకి తీసుకురానున్నారు. సిఎస్ఈ, ఎఐ అండ్ ఎంఎల్, డేటా సైన్స్ కోర్సులు ప్రారంభించ నున్నట్లు తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్జియుకెటి బాసర ఆధ్వర్యంలోనే మహబూబ్‌నగర్ క్యాంపస్ నడవనుంది. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ మురళీదర్శన్, కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్, కోకన్వీనర్ డాక్టర్ దేవరాజ్, అసోసియేట్ డీన్ డాక్టర్ విఠల్ పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న బీజేపీ సీనియర్ నేత పేరాల చంద్రశేఖర్‌రావు

# అక్రమ చొరబాటు దారులను తరిమివేయాలి

## భారత్ నేషనలిస్ట్ ఫోరం, జాతీయ వాదుల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పలువురు నేతల డిమాండ్

**హైదరాబాద్ (ధర్నాచౌక్), మే 28, ప్రభాతవార్త:** భారతదేశంలో అక్రమంగా ప్రవేశించి, నివాసం ఉంటున్న చొరబాటుదారులను తక్షణమే దేశం నుండి తరిమివేయాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. బుధవారం భారత్ నేషనలిస్ట్ ఫోరం, జాతీయ వాదుల సంయుక్త ఆధ్వర్యంలో అక్రమవలస దారులను దేశం నుండి బహిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు బీజేపీ సీనియర్ నేత పేరాల చంద్రశేఖర్‌రావు, నటుడు వైభవ్ సూర్య, సరూర్‌నగర్ కార్పోరేటర్ ఆకుల శ్రీవాణి, సినీనటి కరాటే కళ్యాణి, యమునా పాటక్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముస్లిం దేశాల నుండి భారత్‌లోకి ఎక్కువ సంఖ్యలో వలసదారులు, రోహింగ్యాలు వస్తున్నారని, వారి వల్ల దేశ భద్రతకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వలసదారుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు జి. భరత్‌గౌడ్, నిర్వాహకులు సామ కృష్ణారెడ్డి, రాంబాబు, కొత్త కొండ రాజు మరియు హిందూ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న జి.చెన్నయ్య

# మాలలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ: చెన్నయ్య

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 28 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మాలలంతా గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ఓట్లు వేసి అధికారంలోకి తీసుకువస్తే అధికారంలోకి వచ్చిన తరువాత మాలలకు తీరని అన్యాయం చేస్తున్నదని మాల మహానాడు జాతీయ కమిటీ ఆరోపించింది. కనీసం ఇప్పటి వరకు మాలలకు మంత్రి వర్గంలో చోటు దక్కలేదని, త్వరలో చేపట్టబోయే మంత్రి వర్గ విస్తరణలో మాలలకు మంత్రి పదవి ఇవ్వాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య డిమాండ్ చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేటెడ్ పదవుల్లో కూడా మాలలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. షెడ్యూల్డ్ కులాలరెసిడెన్షియల్ కళాశాలలను మూసివేసే ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని లేకుంటే ప్రభుత్వంపై మాలల పోరాటం తప్పదని హెచ్చరించారు. చేవేళ్ళ డిక్లరేషన్‌ను అమలు చేయాలని, అంబేద్కర్ అభయ హస్తం కార్యక్రమాన్ని వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. మాలల్లో అనైక్యతను అసరాగా తీసుకుని సబ్‌ప్లాన్ నిధులను ఖర్చు చేయకుండా దళిత సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. జూన్7వ తేదీన మాల మహానాడు రాష్ట్ర ముఖ్యనాయకులు సమావేశాన్ని నిర్వహిస్తున్నామని, ఈ సమావేశంలో మాలల భవిష్యత్ కార్యాచరణను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుల వెంకటేశ్వర్లు, నాయకులు కడారంవినయ్‌కుమార్, పుణ్య భానుప్రకాష్, ఎం.సరళ తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట చరిత్రకారుడు, సంఘసంస్కర్త సురవరం ప్రతాపరెడ్డి

## తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి

## వైభవంగా సురవరం ప్రతాపరెడ్డి 129వ జయంతి

## నూతన అధికారిక లోగో ఆవిష్కరణ

## 10కోట్ల నికర నిధులతో రాష్ట్రప్రభుత్వం ప్రతాపరెడ్డి పేరిట తెలుగు వర్సిటీ పీఠాన్ని ఏర్పాటు చేయాలి : డా. సంగిశెట్టి శ్రీనివాస్



సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం అధికారిక లోగోను ఆవిష్కరిస్తున్న చిన్నారెడ్డి, బాలకృష్ణారెడ్డి, శివారెడ్డి, శ్రీనివాస్ తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), మే 28 ప్రభాతవార్త :** తెలంగాణ ప్రజల్లో సాంస్కృతిక చైతన్యాన్ని నింపిన సామాజిక సాహిత్యకారుడు, విశిష్ట చరిత్రకారుడు, గొప్ప సంఘసంస్కర్త, తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి.చిన్నారెడ్డి కొనియాడారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా పేరుతో ఉన్న ఈ విశ్వవిద్యాలయానికి రాష్ట్రప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంగా మార్చినందున సురవరం 129వ జయంతిని పురస్కరించుకొని నాంపల్లి తెలుగు విశ్వవిద్యాల యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జి.చిన్నారెడ్డి విశిష్ట అతిథులు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఆచార్య వి.బాలకృష్ణారెడ్డి, తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాల యం పూర్వ ఉపాధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి, ప్రతాపరెడ్డి కుమారుడు డా. సురవరం కృష్ణవర్ధన్‌రెడ్డి, తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నిత్యానందరావు, ప్రముఖ రచయిత, చరిత్రకారుడు డా. సంగిశెట్టి శ్రీనివాస్, విశ్వవిద్యాలయ విస్తరణ సేవావిభాగం సహసంచాలకుడు రింగురామమూర్తి తదితరులతో కలిసి విశ్వవిద్యాలయ అధికారిక నూతన లోగోను ఆవిష్కరించి ప్రసంగించారు. తెలుగు విశ్వవిద్యాలయానికి సురవరం ప్రతాపరెడ్డి పేరు ఎంతో సబబు అని రాష్ట్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. వెయ్యి వసంతాల ఆంధ్రుల చరిత్రను పరిశీలించి రచన చేసిన గ్రంథానికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్న సాహితీమూర్తి ప్రతాపరెడ్డి అని గుర్తుచేశారు. గోల్కొండ పత్రిక ద్వారా ప్రజల్లో చైతన్యం నింపారని ప్రశంసించారు. నిత్యానందరావు అధ్యక్షోపన్యాసంలో తెలంగాణ అస్థిత్వ ప్రతీకగా సురవరం ప్రతాపరెడ్డి పేరును తెలుగు విశ్వవిద్యాలయానికి పెట్టడం హర్షదాయకమన్నారు. బాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉన్నత విద్యావ్యవస్థను సంస్కరించే విధంగా విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో కృషిచేస్తున్నామన్నారు. శివారెడ్డి ఆంధ్ర, తెలంగాణ సంస్కృతి గురించి విషయ పరిజ్ఞానాన్ని తన రచనల ద్వారా ఆందించి తెలుగుజాతికి చైతన్యమూర్తిగా నిలిచిన గొప్పవ్యక్తి అన్నారు. ప్రధాన వక్తగా డా. సంగిశెట్టి శ్రీనివాస్ ప్రతాపరెడ్డి గురించి మాట్లాడడమంటే తెలంగాణ సోయి, చైతన్యం గురించి మాట్లాడినట్లేనని కొనియాడారు.

8భాషల్లో ప్రావీణ్యతను పొంది వేలకొద్దీ వ్యాసాల ద్వారా ప్రజల్లో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని తీసుకొచ్చి తెలంగాణలో 180 గ్రంథాలయాల ఏర్పాటుచే కృషిచేసిన బహుభాషావేత్తని గుర్తుచేశారు. సురవరం అముద్రిత రచనలను విశ్వవిద్యాలయం ముద్రించాలని సంగిశెట్టి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి పేరున ప్రత్యేక పురస్కారాన్ని ఏర్పాటుచేసి ప్రతీయేటా ఆయన జయంతి రోజున ప్రదానం చేయాలని, 10కోట్ల నికర నిధులతో సురవరం ప్రతాపరెడ్డి పేరిట తెలుగు విశ్వవిద్యాలయ పీఠాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. రింగు రామమూర్తి కార్యక్రమ సమన్వకర్తగా వ్యవహరించారు.

# సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులను చెల్లించండి

## మీనాక్షి నటరాజన్‌ను కలిసి విజ్ఞప్తి చేసిన సర్పంచ్‌ల జెఎసి

**హైదరాబాద్,మే 28,ప్రభాతవార్త:** సుమారు గత రెండు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సర్పంచ్‌ల బిల్లును ఇప్పించాలని కోరుతూ తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్యగౌడ్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యహరాలు ఇన్‌చార్జ్‌కు మీనాక్షి నటరాజన్‌కు విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం ఈ మేరకు ఆమెను హైదర్‌గూడలోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కలిసి వినతి పత్రం అందచేశారు. సర్పంచ్‌ల పెండింగ్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. అనేక మార్లుకు సర్పంచ్‌లు బిల్లుల చెల్లించాలని ప్రభుత్వం పెద్దలకు విజ్ఞప్తి చేసిన ఇంత వరకు ఎటువంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల బాధలతో అనేక మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్నారని, వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. సర్పంచ్‌ల బిల్లులు పూర్తి స్థాయిలో చెల్లించిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని ఆమెకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. మీనాక్షి నటరాజన్‌ను కలిసివారిలో సర్పంచ్‌ల సంఘం నాయకులు రాంపాక నాగయ్య తదితరులు ఉన్నారు.

# తెలంగాణ కాంగ్రెస్‌పై మీనాక్షి నటరాజన్ దృష్టి

## వరుస సమీక్షలు,కార్యాచరణపై వివరాల సేకరణ



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే28:** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ దృష్టి సారించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో పార్టీ నేతలతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ బలోపేతం, పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా పనితీరుపై ఆమె సమీక్షలు జరుపుతున్నారు. బుధవారం నాడు మీనాక్షి నటరాజన్ వివిధ లోక్‌సభ నియోజకవర్గాల నేతలతో సమావేశమయ్యారు. హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయం ఈ సమీక్షలకు వేదికైంది. పార్లమెంట్ నియోజకవర్గాల ప్రాతిపదికన జరుగుతున్న ఈ భేటీలలో మంత్రులు, శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులతో ఆమె చర్చలు జరుపుతున్నారు. పార్టీ కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యలపై స్పందన వంటి అంశాలపై ప్రధానంగా చర్చిస్తున్నట్లు సమా చారం. ఇందులో భాగంగా ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరా బాద్, మెదక్, మల్కాజ్‌గిరి స్థానాలపై దృష్టి సారించారు. ఈ సమావేశాలలో ఆయా నియోజ కవర్గాల పరిధిలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యకర్తల అభిప్రాయాలు, భవిష్యత్ కార్యాచరణపై నేతల నుంచి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో పాటు, గత ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులతో కూడా మీనాక్షి నటరాజన్ విడివిడిగా సమావేశమై చర్చించనున్నారు. ఈ విస్తృత స్థాయి సమీక్షల ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితిని అంచనా వేసి, తదుపరి చర్యలకు రూపకల్పన చేయ నున్నట్లు తెలుస్తోంది. పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎంపీతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ భేటీ అయ్యారు. నియోజకవర్గ సమస్యలు, స్థానిక ఎన్నికల్లో బలాలు, బలహీనతలు, కమిటీ లపై ప్రకటనపై చర్చ జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి తదితరులు హాజరయ్యారు. సమావేశం అనంతరం ఆదిలాబాద్ పార్లమెంటరీ నియో జకవర్గ నేతలతో మీనాక్షి సమావేశం నిర్వహించారు.


ఎసిబి అధికారులకు చిక్కిన ఆర్ఐ మహేష్

# లంచం తీసుకుంటూ పట్టుబడ్డ ముషీరాబాద్ ఆర్ఐ

## ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం లక్షాపదివేల రూపాయలు డిమాండ్

**హైదరాబాద్ (ముషీరాబాద్), మే 28, ప్రభాతవార్త:** ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ కోసం లక్ష రూపాయల లంచం డిమాండ్ చేసి, లంచం తీసుకుంటూ ఉండగా ప్రభుత్వ అధికారి పట్టుబడిన సంఘటన ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో మహేష్ ఆర్ఐగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో జి.రామకృష్ణ అనే వ్యక్తి ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం కార్యాలయంకు వచ్చి మహేష్‌ను సంప్రదించగా తనకు లక్షా పదివేల రూపాయలు ఇస్తేనే సర్టిఫికెట్ వస్తుందని చెప్పాడు. దిక్కుతోచని రామకృష్ణ అవినీతి నిరోధఖ శాఖ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనల ప్రకారం లంచం ఇచ్చేందుకు ఒప్పుకుని, ముందుగా 25 వేల రూపాయలు మహేష్‌కు ఇచ్చాడు. లంచం తీసుకున్న వెంటనే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు మహేష్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకుని, లంచం డబ్బును స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీనెంబర్ 1064కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయవచ్చునని, వాట్సాప్ నెంబర్ 9440446106 కూడా ప్రజలకు అందుబాటులో ఉంటుందని అధికారులు తెలిపారు. ఎవరు ఫిర్యాదు చేసినా వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని, లంచం ఎవరు డిమాండ్ చేసినా నిర్భయంగా తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు. రైడ్స్‌లో సీఐలు గౌస్ అజాద్, జగన్మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డితో పాటు 15 మంది సిబ్బంది పాల్గొన్నారు.

# మే నెలలో సున్నా స్థాయికి పడిపోయిన యూనిట్ విద్యుత్ ధరలు

## సామాన్యులపై బిల్ భారాన్ని తగ్గించాలంటున్న విద్యుత్ రంగ నిపుణులు

**హైదరాబాద్, మే 28, ప్రభాతవార్త:** ప్రతీ ఏడాది వేసవి కాలంలో విద్యుత్ వినియోగం భారీగా వుండడం తెలిసిందే. ముఖ్యంగా మే నెలలో ఏసిలతో పాటు కూలర్లు, ఫ్యాన్లు, ఫ్రిజ్‌ల వినియోగం ఎక్కువగా వుండడం వల్ల విద్యుత్ వినియోగం ఎక్కువగా వుంటుంది. చాలాసార్లు ట్రాన్స్‌కో అధికారులు డిమాండ్‌కు తగి నంత సరఫరా చేయలేక కొన్నిచోట్ల కోతలు విధిస్తుండడం పరిపాటి. ఈ కోతలు గ్రామాల్లో ఎక్కువగా వుంటాయి. పట్టణాలలో సబ్ స్టేషన్ల నిర్వహణ, అత్యవ సర నిర్వహణ పేరిట పలు సందర్భాలలో కోతలు విధించిన ఉదంతాలూ వున్నాయి. అయితే ఈ ఏడాది మే నెల ఇందుకు పూర్తిగా భిన్నంగా వుందని చెప్పాలి. వాతావరణంలో అనూహ్య మార్పులతో పాటు బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడం, రుతుపవనాలు పది రోజుల ముందుగానే రావడంతో దేశ వా ్యప్తంగా ముందుగానే వర్షాలు కురవసాగాయి. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో విద్యుత్ డిమాండ్ మే నెలలో తొలిసారిగా అనూహ్యంగా పడి పో యింది. ఈ కారణంగా స్పాట్ మార్కెట్ ఇండియన్ పవర్ ఎక్స్ఛేంజిలో విద్యుత్ ధరలు యూనిట్‌కి మార్చి నెలలో వుండాల్సిన దానికంటే సగటున 25 శాతం పడిపోయాయి. ఒక రకంగా చెప్పాలంటే యూనిట్ ధరలు దాదాపు సున్నాకు దగ్గరగా చేరుకున్నాయని విద్యుత్ రంగ నిపుణులు చెబుతున్నారు. ఏసిలు, కూలర్ల వాడకం తగ్గడం, ఈ కాలంలో వీటి అమ్మకాలకు వుండే డిమాండ్ బారీగా తగ్గడం వల్ల దీని ప్రభావం విద్యుత్ వినియోగంపై పడిందని విద్యుత్ రంగ నిపుణులు అంటున్నారు. దీని కారణంగా ధరల పతనం అయ్యిందని వారంటున్నారు. వాస్తవానికి ఈ ఏడాది వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ మే నెల మూడవ వారం చివరకు 266 గిగావాట్లకు చేరుకుంటుందని కేంద్ర విద్యుత్ అధికారులు అంచనా వేశారు. ఇందుకు తగినట్లుగా పవర్ జనరేషన్ కంపెనీలతో పాటు ఆయా రా ష్ట్రాల ప్రభుత్వాలు ఏర్పాట్లు చేసుకున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ ఏర్పాట్లు భారీగానే జరిగాయి. కానీ అనూహ్యంగా వర్షాలు పడడంతో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు సంభవించి విద్యుత్ డిమాండ్ తగ్గిపోయింది. దీనివల్ల విద్యుత్ వినియోగం మే నెల మూడవ వారంలో 231 గిగావాట్ల వరకే పరిమితమ య్యింది. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది మే నెలలో దేశ వ్యాప్తంగా విద్యుత్ డిమాండ్ నాలుగు శాతం తగ్గింది. ప్రస్తుతం విద్యుత్ డిమాండ్ కంటే ఉత్పత్తి అధికంగా వుండడంతో ఎక్స్ఛేంజీల్లో పవర్ ధరలు పడిపోయాయని ఐఈఎక్స్ నిర్వా హకులు చెబుతున్నారు. వాస్తవానికి అవసరానికి మించి విద్యుత్ ఉత్పత్తి జరగడం దేశంలో చాలా తక్కువ సందర్భాలలోనే జరుగుతుందని ఐఈఎక్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ నెలలో ఐఈఎక్స్‌లో సగటు పగటి పూట యూనిట్ విద్యు త్ ధర 56 పైసలుగా నమోదవడం గమనార్హం. మే నెల 25వ తేదీన ఉదయం నుంచి మధ్యాహ్నం సమయంలో అనేకసార్లు యూనిట్ ధర సున్నాకు దగ్గరగా పడిపోవడం విశేషం. మొత్తం మీద మే 25వ తేదీన సగటు విద్యుత్ రోజువారి ధర రూపాయి 53 పైసలుగా వుంది. ఈ క్రమంలో దేశంలో విద్యుత్ పంపిణీ డిస్కంలు బొగ్గుతో నడిచే థర్మల్ ప్రాజెక్టుల వద్ద కాకుండా తక్కువ ధరకు లభించే పునరుత్పత్తి విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి ఇష్టపడ్డాయి. నీటివనరులు అధికంగా అందుబాటులోకి రావడం ఇందుకు ఒక కారణంగా నిపుణులు చెబుతున్నారు. అయితే తగ్గిన విద్యుత్ యూనిట్ ధరలు సామాన్యులకు బదిలీ చేయాలని నిపుణులు అంటున్నారు. కొన్ని విదేశాల్లో ఇలాంటి పద్ధతులు అమలవుతున్నా యని వారంటున్నారు. అయితే ఇలాంటి పరిస్థి తులవల్ల థర్మల్ పవర్ ప్రాజెక్టులకు నష్టం వాటిల్లే ప్రమాదం వుందని ఐఈఎక్స్ నిర్వాహకులు చెబుతున్నారు.

# పిల్లల అక్రమ రవాణా ముఠా అరెస్టు

## 13 మందిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

## 28 మంది పిల్లలను అక్రమ రవాణా చేసినట్లు గుర్తింపు

## కేసు వివరాలు వెల్లడించిన ఎస్పీ నరసింహ



బుధవారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట):** పిల్లల అక్రమ రవాణా ముఠా ను సూర్యపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బుధవారం సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ కేసు వివరాలు వెల్లడిం చారు. బుధవారం ఉదయం 10 గంటలకు అక్రమ దత్తతలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారం మేరకు అక్రమంగా దత్తత తీసుకున్న వారిని అరెస్టు చేసి వారి ఒప్పుకోలు ఆధారంగా నిందితులు ఏ1, ఏ2 లను అరెస్టు చేశారు. అదే విధంగా అక్రమ దత్తత గురించి చర్చించడానికి శిశువుల అక్రమ రవాణా ముఠా బృందం సూర్యాపేటకు వచ్చారని, వారు ఇప్పుడు సూర్యాపేటలోని హైటెక్ బస్ స్టాండ్లో అందుబాటులో ఉన్నారని తెలిసిన వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు నిందితులు ఏ3 నుండి ఏ13 వరకు అరెస్ట చేయడం చేశారు. వారి తల్లిదండ్రులను కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిపారు. 13 మంది సభ్యులు కలిగిన పిల్లల అక్రమ రవాణా ముఠాను అరెస్టు చేశారు. సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు చెందిన వివిధ గ్రామాల నుండి 07 మంది మగ శిశువులు, 03 మంది ఆడ శిశువులు, టేకుమట్ల 09 బాలురు శిశువులు, సూర్యాపేట పట్టణం 02 బాలికల శిశువులు, పెన్ పహాడ్ 01 బాలుర శిశువులు, సూర్యాపేట జిల్లా ఉప్పలపహాడ్ 02 బాలుర శిశువులు, నల్గొండ జిల్లాకు చెందిన చిన్న సూరారం 01 బాలిక శిశువు ,హైదరాబాద్ 01 బాలుర శిశువులను రక్షి ంచి పిల్లలందరినీ నల్గొండలోని బాలల సంక్షేమ కేంద్రానికి అప్పగించారు. సూర్యాపేట పట్టణంలోని యాదగిరి, ఉమారాణి అనే ఒక వ్యక్తులు గుడ్ల పంపిణీ వృత్తిని చేస్తూ పిల్లలు లేని తల్లిదండ్రుల గురించి తెలుసుకొని ఆడ,మగ శిశువులను బట్టి వారి కమీషన్ 10 వేల నుండి 2 లక్షల వరకు కలిపి మొత్తం 5 నుండి 10 లక్షల వరకు బేరం కుదుర్చుకొని అక్రమంగా దత్తత తీసుకున్న పిల్లలను వారికి అందించేవారు.

పైన పేర్కొన్న గ్రామాలను సందర్శించి, ఏ3 నుండి ఏ12 ల ద్వారా మధ్యవర్తిత్వం ద్వారా శిశువులను క్రింద పేర్కొన్న తల్లిదండ్రులకు పిల్లలను అక్రమంగా దత్తత ఇచ్చేవారు. ఏ13 కారు డ్రైవరు అతనికి కూడా పై విషయాలు అన్నీ తెలుసన్నారు. తదుపరి నేరస్థులను సూర్యాపేట కోర్టు ముందు హాజరు పరుచడం జరుగుతుందన్నారు. పిల్లల అక్రమ రవాణా కేసులో నిందితుల వివరాలను ఎస్పీ ప్రకటించారు. నక్క యాదగిరి , నక్క ఉమారాణి, కోరు నాగేంద్ర కుమార్, రామలక్ష్మి శ్రీ, పావని, విజయలక్ష్మి శ్రీ, సత్యమని, రాజు, శోభారాణి, ఖాన్ షాహినా, ఎండి షాహినా, శ్రీనివాస్, సునీత పిల్లలను అక్రమ రవాణా కేసులో ఉన్నట్లు గతంలో అ నిందితులపై పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైనట్లు పేర్కొన్నారు.

పిల్లలను అక్రమంగా దత్తత తీసుకోవడం నేరమని ఎస్పీ తెలిపారు. పిల్లలు లేనివారు దత్తత తీసుకోవడానికి చట్ట ప్రకారము ముందుకెళ్లాలన్నారు. పిల్లలు లేని తల్లిదండ్రులు అడాప్షన్ రిసోర్స్ అథారిటీకి దరఖాస్తులు చేసుకోవాలని ఆ తర్వాత వారు విచారణ చేసి దత్తత తీసుకోవడానికి అన్ని అవకాశాలు ఉంటే తల్లిదండ్రులు చట్ట ప్రకారము దత్తత తీసుకోవచ్చని ఎస్పీ తెలిపారు. సూర్యాపేట డిఎస్పీ నేతృత్వంలో నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపర్చిన సిసియస్ సూర్యాప్‌ట పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎం.శివ కుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.రాజశేఖర్, సూర్యాపేట పెన్ పహాడ్ పోలీస్ ఇన్స్పెక్టర్ పి.హరి కృష్ణ, సూర్యా పేట రూరల్ సిసియస్ ఎస్ ఐ హరి కృష్ణ, పెన్ పహాడ్ పోలీస్ ఎస్ఐ కె.గోపి కృష్ణ, చివ్వెంల ఎస్ఐ వి.మహేష్, సూర్యాపేట రూరల్ ఎస్ఐ బాలు నాయక్, సిసియస్ సిబ్బందిలను ఎస్పి అభినందించారు.

29-5pg10.qxd:29-5pg10.qxd 01/01/01 10:32 AM Page 1








# నేటి నుండి ప్లేఆఫ్

## పంజాబ్‌తో బెంగళూరు ఢీ

### ఫైనల్ ఆడకుండానే రెండు జట్లు ఔట్

**న్యూఢిల్లీ:** ఐపీఎల్2025 లీగ్‌దశ మ్యాచ్‌లు పూర్తికావడంతో ఇప్పుడు ప్లేఆఫ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు జట్ల మధ్య జరగనున్న ఈ ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఈ నెల 29 నుండి ప్రారంభమవుతున్నాయి. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శన తర్వాత, పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టాప్2లో చోటు దక్కించుకోగా, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ మూడు, నాలుగు స్థానాల్లో నిలిచి ప్లేఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ఇప్పుడు టైటిల్ రేసులో నాలుగు జట్లు మిగిలి ఉన్నాయి. రాబోయే రోజుల్లో జరగబోయే మ్యాచ్‌లు చాలా ఉత్కంఠభరితంగా ఉండబోతున్నాయి. లీగ్ దశ తర్వాత, పంజాబ్ కింగ్స్ 19 పాయింట్లు, 0.372 నెట్ రన్ రేట్‌తో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కూడా 19 పాయింట్లు సాధించింది. కానీ, 0.301 నికర రన్ రేట్ తో రెండవ స్థానంలో నిలిచింది. రెండు జట్లు 14 మ్యాచ్‌ల్లో 9 గెలిచాయి, 4 ఓడిపోయాయి. 1 మ్యాచ్ అసంపూర్ణంగా ముగిసింది. గుజరాత్ టైటాన్స్ 18 పాయింట్లు, 0.254 నెట్ రన్ రేట్ తో మూడో స్థానంలో నిలవగా, ముంబై ఇండియన్స్ 16 పాయింట్లు, 1.142 నెట్ రన్ రేట్ తో నాలుగో స్థానంలో నిలిచింది. తొలి ప్లేఆఫ్ మ్యాచ్ (క్వాలిఫయిర్-1) గురువారం పంజాబ్ కింగ్స్‌కు, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుకు మధ్య జరగనుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఓడిపోయిన జట్టుకు క్వాలిఫైయర్ 2లో మరో అవకాశం లభిస్తుంది. ఈ నెల 30న జరిగే ఎలిమినేటర్ మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్-గుజరాత్ టైటాన్స్ మూడు, నాల్గవ స్థానంలో నిలిచిన జట్లు డూ ఆర్ డై మ్యాచ్‌లో ఒకదానితో ఒకటి తలపడతాయి. ఓడిన జట్టు టోర్నమెంట్ నుంచి నిష్క్రమిస్తుంది, గెలిచిన జట్టు క్వాలిఫయర్2కి చేరుకుంటుంది. ఈ ఎలిమినేటర్‌లో ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ తలపడతాయి. ముంబై ఇండియన్స్ నెట్ రన్ రేట్ 1.142. ఇది ముంబై దూకుడు బ్యాటింగ్, బౌలింగ్ బలాన్ని ప్రతిబింబిస్తుంది. మరోవైపు, గుజరాత్ టైటాన్స్ సీజన్ అంతటా నిలకడను ప్రదర్శించి 9 మ్యాచ్‌ల్లో గెలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. ఇది డూఆర్‌డై మ్యాచ్ అవుతుంది. రెండు జట్లు తమ శాయశక్తులా ప్రయత్నిస్తాయి. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు సీజన్ నుంచి నేరుగా నిష్క్రమిస్తుంది. ఇక జూన్ 1న జరిగే క్వాలిఫయర్2లో క్వాలిఫయర్1లో ఓడిన జట్టుకు ఎలిమినేటర్‌లో విజేత అయిన జట్టుకు మధ్య జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు ఫైనల్‌కు చేరుకుంటుంది. ఇక జూన్ 3న ఫైనల్ మ్యాచ్ క్వాలిఫయర్1 విజేతతో క్వాలిఫయర్2 విజేత ఢీ కొట్టనుంది. ఈ మ్యాచ్ ఐపీఎల్ 2025 ట్రోఫీని ఏ జట్టు గెలుస్తుందో నిర్ణయిస్తుంది.

ఆట

### ఐసిసి మహిళల ర్యాంకింగ్స్‌లో..

## నం.1 పాక్ బౌలర్ సదియా

### రెండో ప్లేస్‌కు భారత్ స్టార్ దీప్తి




**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ 20 ర్యాంకింగ్స్‌లో పాకిస్థాన్ బౌలర్ సదియా ఇక్బాల్ అగ్రస్థానానికి ఎగబాకింది. ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్లేస్టోన్‌ను కిందకుదించి టాప్ ప్లేస్‌కు చేరుకుంది. తాజాగా స్వదేశంలో వెస్టిండీస్‌తో జరిగిన సిరీస్ లో ఎక్లెస్టోన్ పాల్గొనకపోవడంతో సదియా అగ్రపీఠాన్ని దక్కించుకుంది. సదియా ఖాతాలో 746 రేటింగ్ పాయింట్లు ఉండగా, ఎక్లేస్టోన్‌కు 734 పాయింట్లు ఉన్నాయి. దీంతో ఎక్లెస్టోన్ మూడు స్థానాలు కోల్పోయి నాల్గవ ప్లేస్ పడిపోయింది. ఇక భారత్ స్టార్ స్పిన్నర్ దీప్తి శర్మ 737 పాయింట్లతో రెండో స్థానానికి ఎగబాకగా, ఆసిస్ బౌలర్ అన్నాబెల్ సదర్‌ల్యాండ్ ఒక స్థానం మెరుగుపరచుకుని 3వ ప్లేస్‌కు చేరింది. భారత్ పేసర్ రేణుక సింగ్‌ఠాకూర్ 5వ స్థానాన్ని నిలబెట్టుకుంది. ఇంగ్లండ్ బౌలర్ లారెన్ బెల్ 6వ ప్లేస్‌కు చేరింది. మరో ఇంగ్లండ్ బౌలర్ చార్లీ డీన్, పాక్ బౌలర్ సదా సంధు, ఆస్ట్రేలియా బౌలర్ జార్జియా వేర్హమ్ 7 నుండి 9 స్థానాల్లో ఉన్నారు. ఇంగ్లండ్ బౌలర్ 10వ ప్లేస్‌కు పడిపోయింది. భారత్ బౌలర్లలో రాధా యాదవ్ 16, శ్రేయాంక పాటిల్ 21, పూజా వస్త్రాకర్ 33 స్థానాల్లో ఉన్నారు.




### సింగపూర్ ఓపెన్‌లో గాయంతో

## లక్ష్య సేన్ నిష్క్రమణ

### డబుల్స్ సాత్విక్-చిరాగ్ జోడీ గెలుపు

**న్యూఢిల్లీ:** సింగపూర్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో తన ప్రారంభ రౌండ్ మధ్యలో భారత నంబర్ వన్ లక్ష య సేన్‌కు గాయం కావడంతో టోర్నీ నుండి నిష్క్రమించాడు. అయితే భారతదేశపు అగ్రశ్రేణి పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్-చిరాగ్ శెట్టి, మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్-గద్దె రుత్విక జంట విజయంతో తిరిగి వచ్చారు. ఇక పురుషుల డబుల్స్‌లో చిరాగ్ శెట్టి, రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌తో కలసి, 32వ రౌండ్‌లో మలేషియాకు చెందిన చూంగ్ హాన్ జియాన్-ముహమ్మద్ హైకల్‌లను 21 -16, 21-13 తేడాతో ఓడించాడు. కాగా మిక్స్‌డ్ డబుల్స్‌లో రోహన్ కపూర్- గద్దె రుత్విక శివాని 35 నిమిషాల్లో అమెరికా జంట చెన్ ఝి యి-ఫ్రాన్సిస్కా కార్బెట్‌ను 21-16, 21-19 తేడాతో ఓడించి ప్రీక్వార్టర్స్‌లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్‌లో భారత్‌కు చెందిన ఆకర్షి కశ్యప్ చైనాకు చెందిన హాన్ యు చేతిలో 21-17, 13-21, 7-21 తేడాతో ఓడిపోయింది.

### నార్వే చెస్‌లో అర్జున్ చేతిలో

## గుకేష్ చిత్తు

**న్యూఢిల్లీ:** నార్వే చెస్‌లో ప్రపంచ ఛాంపియన్, భారత్‌కు చెందిన డి గుకేష్ ఓటమిని చవిచూశాడు, ఈ టీనేజర్ నార్వే చెస్‌లో వరుసగా రెండో మ్యాచ్‌లో ఓడిపోయాడు. ఈసారి తన దేశ ఆటగాడు అర్జున్ ఎరిగైసి చేతిలో ఓడిపో యాడు. దీంతో నార్వేలోని స్టావాంజర్‌లో జరిగిన ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో రెండు రౌండ్ల తర్వాత తన ఖాతా తెరవలేకపోయాడు. థ్రిల్లర్



లో మాగ్నస్ కార్ల్‌సెన్ చేతిలో ఓడిపోయిన ఒక రోజు తర్వాత, గుకేష్ ఎరిగైసి చేత తొం దరపడి ఇబ్బంది పడ్డాడు. దీంతో సమయం ముగిసే సమయానికి తప్పులు చేశాడు. ఎరిగైసి చివరకు 62 కదలికలలో గుకేష్‌ను ఓడించాడు, అతని ప్రత్యర్థి తన గుర్రంతో చెక్ ఇచ్చిన తర్వాత రాజీనామా చేయవలసి వచ్చింది. గురువారం నాటికి 19 ఏళ్లునిండనున్న గుకేష్, ఒక ప్రధాన టోర్నమెంట్‌లో ఎరిగైసి చేతిలో ఓడిపోవడం ఈ ఏడాది ఇది రెండోసారి.





### ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో..

## మిక్స్‌డ్ రిలేలో భారత్ జట్టుకు స్వర్ణం

### రూపాల్, పూజకు రజత పతకాలు.. యూనస్‌కు కాంస్య పతకం

**న్యూఢిల్లీ:** ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్-2025లో భారత్‌కు పతకాల పంట పండింది. దక్షి ణ కొరియాలోని గుమిలో జరిగిన రెండో రోజు బుధవారం నాడు జరిగిన పోటీల్లో మిశ్రమ రిలేలో బంగారు పతకాన్ని గెలుచుకుంది. రూపల్, సంతోష్ కుమార్ తమిళ రసన్, విశాల్ టికె, మరియు శుభ వెంకటేశన్‌లతో కూడిన భారత జట్టు విజయాన్ని సాధించింది. ఈ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్‌లో, భారత్ జట్టు 4400 మీటర్ల మిశ్రమ రిలేలో 3:18.12 సెకన్ల సమయంతో ముందుండి విజయం సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. రూపల్, సంతోష్ కుమార్ తమిళరసన్, విశాల్ టికె, మరియు శుభ వెంకటేశన్‌లతో కూడిన భారత జట్టు విజయాన్ని సాధించింది. ఇక చైనా 3:20.52 సెకన్లతో రజతం, శ్రీలంక 3:21.95 సెకన్లతో కాంస్య పతకాన్ని దక్కించుకుంది. పురుషుల 1500 మీటర్ల పరుగులో యూనుష్ షా కాంస్యం గెలుచుకోవడం ద్వారా రెండవ పతకాన్ని సాధించాడు. తదుపరి పూజ మహిళల 1500 మీటర్ల పరుగులో రజత పతకాన్ని సాధించింది. మహిళల 400 మీటర్ల పరుగులో, రూపాల్ 52.68 సెకన్లలో వ్యక్తిగత అత్యుత్తమ స్కోరు సాధించి రెండవ స్థానంలో నిలిచింది. ఈ రేసులో మరో భారతీయురాలు విథ్యా రామ్‌రాజ్ 53 సెకన్లతో ఐదవ స్థానంలో నిలిచింది. ఇక పురుషుల 1500 మీటర్ల రేసులో, యూనస్ ఎక్కువ భాగం ముందంజలో ఉన్నాడు కానీ చివరి దశలో 3:43.03 సమయంతో కాంస్య పతకంతో సరిపెట్టుకున్నాడు. మహిళల 1500 మీటర్ల పరుగులో పూజా తీవ్రంగా ముందుకు సాగింది కానీ 4:10.83 సమయంలో గమ్యాన్ని చేరుకుని రెండవ స్థానంలోనే సరిపెట్టుకోవలసి వచ్చింది. లిలి దాస్ 4:13.81 సమయంలో నాల్గవ స్థానంలో నిలిచింది. పురుషుల 400 మీటర్ల పరుగులో, విశాల్ టికె 45.57 సెకన్ల వ్యక్తిగత అత్యుత్తమ సమయం నమోదు చేశాడు.

# వాణిజ్యం

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 28:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాలు నప్ప టికీ, బ్లాక్‌డీల్స్, ప్రైమరీ మార్కెట్లో పెరిగిన యాక్టివిటీ మూలంగా నిధులు తరలివెళ్లాయి. దీంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాల్లో ముగిసాయి. రోజంతా ఓ మోస్తరు స్థాయిలో ట్రేడయి, చివరికి నష్టాల్లో స్థిరపడ్డాయి. ఎఫ్ఎంసిజి షేర్ల అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఉదయం సెన్సెక్స్ 81,457.61 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 81,244.02-81,613.36 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 239 పాయింట్ల నష్టంతో 81,312.32 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 73.75 పాయింట్ల నష్టంతో 24,752.45 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.85.37గా ఉంది. ఐటిసి, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లు ముఖ్యంగా నష్టపోయాయి. బజాజ్ ఫైనాన్స్, భారతీ ఎయిర్‌టెల్, ఐసిఐసిఐ బ్యాంకు, అదానీ పోర్ట్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 64.61 డాలర్ల వద్ద కొనసాగింది. ఎల్ఐసి షేర్లు బుధవారం దూసుకెళ్లాయి. మార్చితో ముగిసిన త్రైమాసికంలో రూ.19,013 కోట్ల నికర లాభాన్ని కంపెనీ నమోదు చేసిన నేపథ్యంలో కంపెనీ షేర్లు 9శాతం మేర లాభపడ్డాయి. చివరికి బిఎస్ఇలో రూ.69.30 లాభంతో 7.96శాతం రూ.940 వద్ద ముగిసాయి. ఎన్ఎస్ఇలో రూ.69.50 7.98శాతం లాభంతో రూ.940.75 వద్ద స్థిరపడ్డాయి. ఐటిసిలో బ్రిటీష్ మల్టీనేషనల్ బిఎటి పిఎల్‌సి 2.3శాతం మేర తన వాటాలను బ్లాక్ డీల్ ద్వారా విక్రయించిన నేపథ్యంలో కంపెనీ షేర్లు పతనం అయ్యాయి.



## మూడో స్థానానికి దిగివచ్చిన ఓలా

**ముంబై, మే 28:** దేశీయ విద్యుత్ ద్విచక్ర వాహన మార్కెట్‌లో ఒకప్పుడు టాప్‌లో ఉన్న ఓలా ఎలక్ట్రిక్ క్రమంగా తన స్థానాన్ని కోల్పోతూ వస్తోంది. ప్రత్యర్థి కంపెనీలైన టీవీఎస్ మోటార్, బజాజ్ ఆటో విక్రయాలు జోరందుకోవడంతో ఈ పరిస్థితి తలెత్తింది. మేలో మూడో స్థానానికి పడిపోయింది. దీంతో ఇప్పటికే నియంత్రణ సంస్థల నుంచి సమస్యలు ఎదుర్కొంటున్న ఈ సంస్థకు మరో ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ప్రభుత్వ వాహన్ పోర్టల్ డేటా ప్రకారం.. మే 1 26 మధ్య 15,221 ఓలా ఎలక్ట్రిక్ వాహన రిజిస్ట్రేషన్లు జరిగాయి. గతేడాది మేలో నమోదైన 37,388 యూనిట్లతో పోలిస్తే సుమారు 60 శాతం తక్కువ. ఈ ఏడాది ఏప్రిల్‌లో 22.1 శాతంగా ఉన్న మార్కెట్ వాటా మే నాటికి 20 శాతానికి పడిపోయింది. గతేడాది ఇదే సీజన్‌లో ఈవీ ద్విచక్ర వాహన విభాగంలో 50 శాతం వాటాతో అగ్రగామిగా నిలిచింది. 2025 మే నాటికి టీవీఎస్ మోటార్ 25 శాతంతో తొలి స్థానంలో నిలవగా.. బజాజ్ ఆటో 22.6 శాతంతో రెండో స్థానంలో ఉంది. ఇక ఏథర్ ఎనర్జీ వాటా 13.1 శాతంతో నాలుగో స్థానానికి పరిమితమైంది. కంపెనీ షేర్లు 0.95 శాతం లాభంతో రూ.53 వద్ద ట్రేడవుతున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరికి గాను




వాహన్ పోర్టల్‌లో ఓలా ఎలక్ట్రిక్ రిజిస్ట్రేషన్ల సంఖ్య 8,652గా ఉంది. కంపెనీ మాత్రం 25వేల యూనిట్లు విక్రయించినట్లు ప్రకటించింది. మార్చి 20నాటికి పోర్టల్‌లో ఈ సంఖ్య 11,781గా నమోదైంది. దీంతో ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఈ వాహన విక్రయ సంస్థ డేటాపై విచారణ చేపట్టింది. ఇప్పటికే వాహన నాణ్యత, సర్వీసుల్లో లోపాలపై సీసీపీఏ దర్యాప్తును ఎదుర్కొంటోంది.

## యూట్యూబ్ సిఇఒకు గూగుల్ ఆఫర్

**న్యూఢిల్లీ, మే 28:** దిగ్గజ సంస్థల్లో భారతీయ-అమెరికన్ల హవా కొనసాగుతోంది. మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి వాటిని ముందుండి నడిపిస్తున్న సంగతి తెలిసిందే. ఆ కోవకే చెందిన యూట్యూబ్ సీఈఓ నీల్‌మోహన్‌కు సంబంధించిన ఆసక్తికర విషయం వైరల్‌గా మారింది. జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ పాడ్‌కాస్ట్‌లో ఎంతోమంది ప్రముఖులు పాల్గొంటున్నారు. తాజాగా నీల్‌మోహన్ కూడా దానిలో మెరిశారు. ఆయనకు 2011 నాటి ప్రశ్న ఎదురైంది. ఆ సమయంలో గూగుల్ అడ్వర్టైజింగ్, యూట్యూబ్ ప్రొడక్ట్ స్ట్రాటెజీలో ఆయన కీలకంగా ఉన్నారు. మీరు వేరే సంస్థకు వెళ్లకుండా ఉండేందుకు గూగుల్ 100 మిలియన్ల ఆఫర్ చేసిందని చదివినట్లు నాకు గుర్తు. 15 ఏళ్ల క్రితం చాలా పెద్దమొత్తం కదా..? అని కామత్ అడిగారు. ఆ ప్రస్తావనను నీల్‌మోహన్ తోసిపుచ్చలేదు. 2023 నుంచి యూట్యూబ్‌కు నీల్ మోహన్ సీఈఓగా కొనసాగుతున్నారు. ఆయన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ డిగ్రీ పొందారు. అండర్సెన్ కన్సల్టింగ్ (ప్రస్తుతం యాక్సెంచర్)లో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించారు. తర్వాత నెట్‌గ్రావిటీకి మారారు. ఆ స్టార్టప్‌ను డబుల్‌క్లిక్ సంస్థ సొంతం చేసుకుంది. అక్కడే అంచెలంచెలుగా ఎదుగుతూ బిజినెస్ ఆపరేషన్స్‌లో వైస్‌ప్రెసిడెంట్ స్థాయిని అందుకున్నారు. 2007లో డబుల్ క్లిక్.. గూగుల్ పరమైంది. నాటి నుంచి దాని యాడ్ బిజినెస్‌లో కీలకంగా మారారు. గూగుల్ ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ స్ట్రాటెజీలో కీలక వ్యక్తిగా ఎదిగారు. ఆయన టాలెంట్‌ను గుర్తించిన గూగుల్ 2011లో ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్)లోకి మారకుండా 100 మిలియన్ల ఆఫర్ చేసి, అట్టిపెట్టుకుంది. అప్పటికే ఆయన మాజీ బాస్ డేవిడ్ రోజెన్‌బ్లాట్.. ట్విటర్ బోర్డులో చేరారు. చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్‌గా నీల్‌ను తీసుకోవాలని



ఆయన భావించారు. అప్పుడు రిక్రూట్‌మెంట్ డ్రైవ్ చేపట్టిన ట్విటర్ దృష్టి నీల్‌మోహన్ మీద మాత్రమే పడలేదు. ప్రస్తుత గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌ను కూడా తమ సంస్థలో చేర్చుకోవాలని భావించి ఆఫర్ ఇచ్చింది. 50 మిలియన్ డాలర్ల స్టాక్ గ్రాంట్ ఇచ్చి పిచాయ్‌ను గూగుల్ ఆపేసిందని అప్పట్లో వార్తలు వచ్చాయి. ఆ తర్వాత ఆయన ఏ స్థాయికి ఎదిగారో తెలిసిందే. 2015లో గూగుల్ సీఈఓ బాధ్యతలు స్వీకరించారు. 2019లో దాని మాతృసంస్థ ఆల్ఫాబెట్ ఇంక్ సీఈఓగా నియమితులయ్యారు.

## పెట్రోడీజిల్ అమ్మకాలకు ప్రత్యేక అవుట్‌లెట్లు

**న్యూఢిల్లీ, మే 28:** ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసి) అనుబంధ సంస్థగా ఉన్న చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (సిపిసిఎల్) రిటైల్ ఇంధన మార్కెట్లోకి ప్రవేశించడానికి పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు లభించాయి. దీంతో సిపిసిఎల్ ప్రత్యేకంగా తన సొంత బ్రాండెడ్ అవుట్‌లెట్ల ద్వారా పెట్రోల్, డీజిల్‌ను విక్రయించనుంది. ప్రస్తుతం సిపిసిఎల్ చెన్నైలోకి మనాలిలో సంవ త్సరానికి 10.5 మిలియన్ టన్నుల సామర్థ్యంతో క్రూడాయిల్ రిఫైనరీని నిర్వహిస్తోంది. ఇప్పటివరకు కంపెనీ మొత్తం ఉత్పత్తులను రిటైల్ అమ్మకాలను నిర్వహించే ఐఒసికి సరఫరా చేసింది. సొంత రిటైల్ అవుట్‌లెట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఐఒసి, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, రిలయన్స్, షెల్, నయారా ఎనర్జీ వంటి ప్రధాన ఇంధన రిటైలర్లతో సిపిసిఎల్ పోటీ పడనుంది. కంపెనీ ఉత్ప




త్తుల పంపిణీ కోసం గతంలో ఐఒసిపై ఆధారపడిన సిపిసిఎల్ రిటైల్ రంగంలోకి ప్రవేశించడం దాని సొంతఇంధన ధరలు, అమ్మకాల వ్యూహాలను నియంత్రించడం ద్వారా లాభాలు ఆర్జించనుంది. భవిష్యత్తులో ప్రీమియం ఇంధన ఆఫర్లు, ప్రత్యామ్నాయ ఇంధన పరిష్కారాలను విస్తరించడానికి ఈ చర్యలు వీలు కల్పిస్తున్నాయి. అయితే సిపిసిఎల్ తన రిటైల్ అవుట్ లెట్ల సంఖ్యను, వాటి లొకేషన్లను ఇంకా ఖరారు చేయాల్సి ఉంది. కంపెనీ తన మార్కెట్ ఉనికికి విస్తరించడానికి ప్రధాన పట్టణ కేంద్రాలు, రహదారుల సమీపంలో వ్యూహాత్మకంగా అవుట్ లెట్లను ఏర్పాటు చేస్తుందని పరిశ్రమ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ఐపిఒకు 'ఓయో' రెడీ

**ముంబై, మే 28:** హాస్పిటాలిటీ కంపెనీ ఓయో మళ్లీ స్టాక్ మార్కెట్‌లోకి ప్రవేశించడానికి సిద్ధమవుతోంది. ఈకంపెనీ మార్చి 2026 త్రైమాసికంలో ఐపిఒను ప్రారంభించాలని చూస్తోంది. గుర్గావ్‌కు చెందిన ఈ స్టార్టప్ కంపెనీ ఇప్పటికే రెండుసార్లు ఐపిఒ తీసుకురావడానికి ప్రయత్నించింది. కానీ మార్కెట్ పరిస్థితులు బాగాలేకపోవడంతో కంపెనీ లాభాలు ఆర్జించడంపై దృష్టి సారించింది. అందువల్ల ఐపిఒ ఆలస్యం అయింది. ఆ కంపెనీ మొదట 2021 లో ఐపీఓ తీసుకురావాలని ప్లాన్ చేసింది. మూలాల ప్రకారం ఈసారి ఐపిఒ ద్వారా కంపెనీ 67 బిలియన్లు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సెప్టెంబర్ నాటికి మార్కెట్ నియంత్రణసంస్థ సెబీకి ఐపిఒ పత్రాలను దాఖలు చేయాలని ఓయో ఆలోచనచేస్తుంది. మొదటి ఐపిఒ ప్రయత్నం నుండి ఓయో గణనీయంగా మారిందని వర్గాలు తెలిపాయి. కంపెనీ లాభాలతో పాటుగా వృద్ధిపై దృష్టి సారిస్తోంది. కంపెనీ మెరుగైన ఆర్థికపనితీరు, కంపెనీ పద్ధతులు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచినట్లుగా తెలుస్తోంది. అందుకే కంపెనీ మళ్ళీ స్టాక్ మార్కెట్లోకి రావడానికి ప్రయత్నిస్తోంది. అయితే ఈ వార్తలపై ఓయో ఇంకా అధికారికంగా వ్యాఖ్యానించలేదు. ఓయో వచ్చే నెలలో కంపెనీ బోర్డు, దాని అతిపెద్ద వాటాదారు సాఫ్ట్‌బ్యాంక్ ప్రతినిధులతో ఐపిఒ ప్రక్రియపై కీలక చర్చలు జరపనుందని సమాచారం. జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంక్ ఈ కంపెనీలో 40శాతం కంటే ఎక్కువ వాటాను కలిగి ఉంది. ఓయో మాతృ సంస్థ ఒరావెల్ స్టేజ్ త్వరలో మర్చంట్ బ్యాంకర్లతో చర్చలు ప్రారంభించనుంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఓయో అధికారులు గత నెల రోజులుగా బ్యాంకర్లతో అనధికారిక చర్చలు జరుపుతున్నా రు. ఇప్పుడు ఆ ప్రతిపాదనను అధికారికంగా వినడానికి కంపెనీ కూడా సిద్ధంగా ఉందని వార్తలు వస్తున్నాయి. ఓయో విలువ 10 బిలియన్ డాలర్ల వరకు ఉంటుందని కొన్ని బ్యాంకులు అంచనా వేసినట్లు అనధికార వర్గాలు తెలిపాయి. అయితే, ఓయో కంపెనీ విలువ 67 బిలియన్ల మధ్య ఉంటుందని విశ్వసిస్తోంది. ఆ కంపెనీ భారతీయ, అంతర్జాతీయ పెట్టుబడి బ్యాంకులతో చర్చలు జరుపు తోంది.ఆగస్టు, సెప్టెంబర్ మధ్య కంపెనీ డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్‌ను దాఖలు చేస్తుందని భావిస్తున్నారు. ఈ కంపెనీ మార్చి-ఏప్రిల్ 2026 నాటికి స్టాక్‌మార్కెట్లో




లిస్ట్‌కావాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఓయో ఇంకా 2025 ఆర్థిక గణాంకాలను విడుదల చేయ లేదు. కానీ ఈ కాలంలో కంపెనీకి రూ.620 కోట్ల నికర లాభం ఉంటుందని అంచనా. ఆ కంపెనీ తన ప్రపంచ కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకుంది. ఇప్పుడు కంపెనీ భారతదేశం, అమెరికా, యూరప్, ఆగ్నేయాసియా వంటి కీలక మార్కెట్లపై దృష్టిసారిస్తోంది.

## ఎఐతో తగ్గిన ఫ్రెషర్ల నియామకాలు

**ముంబై, మే 28:** కృత్రిమ మేధ (ఎఐ) సాంకేతికత ప్రతి రంగంలోనూ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోంది. దీని రాకతో ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం పడుతోంది. మరీ ముఖ్యంగా టెక్ కంపెనీల్లో ఏఐ సాంకేతికత విని యోగం విస్తృతంగా పెరగడంతో ఫ్రెషర్ నియామకాలు తగ్గాయి. గత కొన్నిసంవత్సరాల్లో టాప్ టెక్ కంపెనీల్లో ఈ ట్రెండ్ కనిపిస్తోం దని తాజాగా ఓ నివేదికలో వెల్లడైంది.వెంచర్ కేపిటల్ సంస్థ సిగ్నల్ ఫైర్ డేటా ప్రకారం, టాప్ టెక్‌కంపెనీల్లో ఎంట్రీలెవల్ నియామ కాలు 15శాతం ఉండగా, ఇప్పుడు 7శాతానికి పడిపోయింది. గతం తో పోలిస్తే ఏకంగా 50శాతం క్షీణించింది. ఇది తాత్కాలికంకాదని.. టెక్ కంపెనీలు పనితీరును ఏఐ ఎలా మారుస్తుందో తెలియజెప్పేం దుకు స్పష్టమైన సంకేతమని నిపు ణులు భావిస్తున్నారు. కృత్రిమమేధ సామర్థ్యం పెరగ డంతో, ఫ్రెషర్లకు జూనియర్ స్థాయి ఉద్యోగాలు కనుమరుగవుతున్నాయని అభిప్రాయ పడుతున్నారు. ఏఐ కారణం గా



ఇప్పటికే పలు సంస్థలు సిబ్బందిని తొలగిస్తున్నాయి. తాజాగా ఐబీఎం ఎనిమిది వేల మందిని తొలగించింది. ముఖ్యంగా హెచ్‌ఆర్ విభాగంలో ఈ కోతలు జరిగినట్లు తెలుస్తోంది. ఆ విభాగం పనుల్ని నిర్వహించేందుకు కంపెనీలు ఏఐని ఉపయోగించడమే ఇందుక్కారణమని పలు నివేదికలు తెలుపుతున్నాయి. కొత్త టెక్ ఉద్యో గాల్లో ఈ స్కిల్స్ ఉన్న వారికే కంపెనీల ప్రాధాన్యత ఇస్తున్నాయని ది వాల్ స్ట్రీట్ జర్నల్ సర్వే తెలిపింది. దాదాపు 87 శాతం మంది రిక్రూటర్లు కృత్రిమ మేధలో అనుభవం ఉన్న అభ్యర్థుల కోసం ఎదురుచూస్తున్నారని తెలుస్తోంది. ప్రతి నాలుగు ఉద్యోగాల్లో ఒకటి ఈ నైపుణ్యంపై ఆధారపడుతోందని పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps